# గ్రామీణ సామాజిక శాస్త్రం మరియు అభివృద్ధి

## బి. ఎ. ద్వితీయ సంవత్సరం

## సెమిష్టర్ –4


**రచయితలు**

**ప్రొ. ఎన్. రాములు,** M.A., Ph.D.
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ
కాకతీయ యూనివర్శిటీ, వరంగల్

**ప్రొ. కె. రాధాకృష్ణమూర్తి,** M.A., Ph.D.
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ
ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం

**డా॥ ఎన్. అశోక్ కుమార్, M.A., Ph.D.**
ఉస్మానియా యూనివర్శిటి,హైదరాబాద్

**డా॥ జి. వి. రమణ, M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ, అనంతపురం

**డా॥ ఎస్.పి. జైన్, M.A., Ph.D.**
డైరెక్టర్, సెంటర్ ఫర్ పంచాయితీరాజ్
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్

**శ్రీమతి మనీషా ముఖర్జీ, M.A., Ph.D.**
అసోసియేట్ ప్రొఫెసర్
సెంటర్ ఫర్ ఏరియా స్టడీస్
ఉస్మానియా యూనివర్శిటి, హైదరాబాద్

**రచయిత మరియు సంపాదకులు**

**ప్రొ॥ సి.హెచ్. ఉమామోహన్,** M.A., Ph.D.
చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటి, అనంతపురం

**అనువాదకులు**

**ప్రొ॥ ఎం. సూర్యనారాయణ, M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి
శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి, తిరుపతి.

**డా॥ ఎస్. భాస్కర్, M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి
శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి, తిరుపతి.

**ప్రొ. ఎన్. రాములు, M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి
నిర్మల్ పి.జి. కాలేజి, కాకతీయ యూనివర్శిటీ, వరంగల్

**డా॥ వి. రెడ్డప్ప నాయుడు M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి
శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి, తిరుపతి

**సంపాదకులు**

**ప్రొఫెసర్ డి. వెంకటేశ్వర్లు, M.A., Ph.D.**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజి,
శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి, తిరుపతి.

**సమన్వయకర్త**

**డా ॥వి.వెంకటేశ్వర్లు, యం.ఎ., యం.పి.యస్.,యం.ఫిల్, పిహెచ్.డి,**
డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ,
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ.

**సంచాలకులు**

**డా. నాగరాజు బట్టు**
*ఎం.బి.ఎ., ఎం.హెచ్.ఆర్.ఎం.,ఎం.ఎస్. సి.(సైకాలజి), ఎల్.ఎల్.ఎం., ఎం.ఎ.(సోషియాలజి), ఎం.ఇ. డి., ఎం.ఫిల్., పిహెచ్.డి.*
దూర విద్యాకేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510, గుంటూరు.
**Ph : 0863 - 2346208, 2346222, 2346259 ( Study Material)**
**Website : www.anucde.info**
**e-mail :** anucdedirector@gmail.com

# బి. ఎ. ద్వితీయ సంవత్సరం సెమిష్టర్ – 4

## గ్రామీణ సామాజిక శాస్త్రం మరియు అభివృద్ధి

**తొలి ప్రచురణ : 2023**

**కాపీల సంఖ్య :**

**© ఆచార్య నాగార్జున యూనివర్శిటి**

ఈ పాఠ్య పుస్తకం ఆచార్య నాగార్జున యూనివర్శిటిలోని దూర విద్యాకేంద్రం నందు ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యనభ్యసించున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగాను మరియు పరిమిత పంపిణికై ఉద్దేశించి ముద్రించబడినది.

**ప్రచురణ కర్త :**
**డా. నాగరాజు బట్టు,**
**సంచాలకులు,**
**దూర విద్యాకేంద్రం,**
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.**

**ప్రచురించినది :**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు,పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే 'A' గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికిసంతోషిస్తున్నాను.ప్రస్తుతం గుంటూరు , ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలలకు డిప్లమో, డిగ్రీ , పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003 –2004 లో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్లి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక గల గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బీ.కాం., బి. ఎస్ సి. , పీజీ స్థాయిలో ఎం.కామ్., ఎం.ఎస్ సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బీ.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికెట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవన యాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగ అవకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు, అకాడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం.**

**PROGRAMME: THREE-YEAR B.A.**
(With History, Political Science and Sociology Disciplines)

**Course Code:**

**Domain Subject: Sociology**
Semester-wise Syllabus under CBCS
I/II Year B. A. – Semester – V

## 408SOC21 - Course V : Rural Sociology and Development)

**Learning Out Comes:**

- To provide sociological understanding of rural and urban society in India
- To acquaint students with basic concepts in rural and urban studies
- To analyze rural and urban problems in India
- To impart skills to reconstruct rural institutions, evaluate rural development.
- To understanding the linkages between urban and rural reality

## Syllabus:

**Unit-1 :Rural Sociology :** Origin and Scope **,** Nature , Importance of Rural Sociology in the global context and the Indian context.

**Unit-2 : Rural social Structure**: Village Community, Agrarian Economy, Caste System, Mobility and Migration. Rural-Urban Contrast and Continuum

**Unit-3: Rural Social problems**: Poverty, Unemployment, Food Insecurity, Landlessness, Indebtedness, Health care and Sanitation

**Unit-4: History and Evolution**: Community Development Programme, Land Reforms, Green Revolution, Co-operative Movement.

**Unit-5: Rural Development Programmes**: MGNREGA, SGSY, Indira Awas Yojana, Livelihood Mission, National Rural Health Mission

**References :**


Desai A.R. 1997 : Rural Sociology in India – Bombay Popular Prakasan.

Dhanagare D.N. 1988 : Peasant movements in India, New Delhi, Oxford.

Gupta D.N. 2001 : Rural Development System. New Delhi Books India International.

Dube, S.C. 1988 : India’s changing Village: Human Factor in Community Development Himalayan Publishing House, Bombay.

Maheshwari, S.R. 1985 : Rural Development In India, Sage Publication, New Delhi.

Jain, Gopal Lal, 1985. : Rural development. Mangaldeep Publication, Jaipur.

**Suggested Co-Curricular Activities**

- Students may be asked to identify the primary institutions both in rural and urban areas
- Assign students to write a note on the social structure of their respective areas – thus taking teaching out of the classroom and in to the field, and creating opportunities for students to familiarize with their own surroundings
- Viva voce interviews
- Quiz Programmes
- For effective teaching and meaningful learning, illustrations may be drawn from relevant empirical studies.
- Use of audio-visual media should be necessary and important component of instruction.
- Examinations (Scheduled and surprise tests)

**MODEL QUESTION PAPER** **(408SOC21)**

# B. A. Degree Examination

**Second Year – Fourth Semester**

**Part – II : Sociology**

**Paper – V : RURAL SOCIOLOGY AND DEVELOPMENT**

**Time : Three hours** **Maximum Marks : 70**

## Section – A

**Answer any FIVE of the following. (5 x 4 = 20 Marks)**

1) Origin of Rural Sociology.
   గ్రామీణ సామజిక శాస్త్రం యొక్క మూలం.

2) Mobility and Migration.
   చలన శీలత మరియు వలస.

3) Agrarian Economy.
   వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ.

4) National Rural Health Mission.
   జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్.

5) Land lessness.
   భూమి లేని తనం.

6) Food insecurity.
   ఆహార అభద్రత.

7) Co-operative movement.
   సహకార ఉద్యమం.

8) Land Reforms.
   భూసంస్కరణలు.

9) Livelihood mission.
   జీవనోపాధి మిషన్.

10) SGSY.

ఎస్. జి. ఎస్. వై.

**Section – B** **(5 x 10 = 50 Marks)**

**Answer any FIVE of the following.**

11) Write an essay on scope and nature of Rural Sociology.

గ్రామీణ సమాజ శాస్త్రం యొక్క పరిధి మరియు స్వభావముల పై ఒక వ్యాసం వ్రాయుము.

12) Explain the importance of Rural Sociology.

గ్రామీణ సమాజ శాస్త్రం యొక్క ప్రాధాన్యతను వివరింపుము.

13) Discuss the Rural – Urban contrast and continuous.

గ్రామీణ పట్టణ విరుధంను మరియు నిరంతరాయంను చర్చించుము.

14) Explain the village community and caste system.

గ్రామీణ సంఘం మరియు కుల వ్యవస్థను వివరించండి.

15) Explain Rural social problems.

గ్రామీణ సామజిక సమస్యలను వివరింపుము.

16) Write an essay on Health care and Sanitation.

ఆరోగ్య సంరక్షణ మరియు పారిశుధ్యం పై ఒక వ్యాసం వ్రాయుము.

17) Discuss the merits and demerits of Green Revolution.

హరిత విప్లవం యొక్క లాభాలు మరియు నష్టాలు వివరించండి.

18) Describe community development programmes,

సమాజ అభివృద్ధి కార్యక్రమాలను వివరించుము.

19) What is Rural development. Explain.

గ్రామీణాభివృద్ధి అంటే ఏమిటీ? వివరించుము.

20) What is MGNREGA ? Explain.

MGNREGA అనగానేమి? వివరింపుము.

----------------

# విషయసూచిక


| పాఠం సంఖ్య | పాఠం పేరు | పేజి సంఖ్య నుండి | వరకు |
|---|---|---|---|
| 1 | గ్రామీణ సమాజశాస్త్ర ఆవిర్భావం, స్వభావం, పరిధి | 1.1 | - 1.9 |
| 2 | గ్రామీణ, నగర సముదాయాల నిర్వచనాలు, లక్షణాలు | 2.1 | - 2.10 |
| 3 | భారతదేశ గ్రామాల జనాభా సంబంధ స్వరూపాలు, ఆవరణ సంబంధ రకాలు | 3.1 | - 3.10 |
| 4 | కులము – ప్రాబల్యకులము – రాజ్యతంత్రము | 4.1 | - 4.11 |
| 5 | గ్రామీణ – పట్టణ వలస పద్ధతులు | 5.1 | - 5.8 |
| 6 | గ్రామీణ పట్టణ వలసలకు కారణాలు మరియు పరిణామాలు | 6.1 | - 6.13 |
| 7 | పేదరికము | 7.1 | - 7.8 |
| 8 | నిరుద్యోగము | 8.1 | - 8.7 |
| 9 | ఆరోగ్య సంరక్షణ | 9.1 | - 9.10 |
| 10 | నగర సమూదాయాభివృద్ధి | 10.1 | - 10.9 |
| 11 | భూయాజమాన్యం, భూసంస్కరణలు | 11. 1 | - 11.12 |
| 12 | యాజమాన్య సంబంధాలు | 12. 1 | - 12.8 |
| 13 | హరిత విప్లవము | 13. 1 | - 13.8 |
| 14 | గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు – పంచవర్ష ప్రణాళికలు | 14. 1 | - 14.11 |
| 15 | గ్రామీణాభివృద్ధి పథకాలు | 15. 1 | - 15.11 |
| 16 | గ్రామీణాభివృద్ధి వ్యూహాలు | 16. 1 | - 16.11 |

# పాఠం – 1
# గ్రామీణ సమాజశాస్త్ర ఆవిర్భావం, స్వభావం, పరిధి

**ఉద్దేశాలు :**

ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యాలు దూరవిద్య అభ్యాసకునికి క్రింది అంశాలపై అవగాహనకు :

- గ్రామీణ, నగర సమాజశాస్త్రాల భావనలను అర్థం చేసుకోవడం.
- గ్రామీణ, నగర సమాజశస్త్రాల స్వభావాన్ని, పరిధిని తెలుసుకోవడం .
- గ్రామీణ, నగర సమాజశాస్త్రాల ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

1.1 గ్రామీణ, నగం సమాజశాస్త్రాల అర్థం, నిర్వచనము

1.2 గ్రామీణ సమాజశాస్త్ర నిర్వచనం

1.3 నగర సమాజశాస్త్రం – నిర్వచనం

1.4 గ్రామీణ, నగర సమాజశాస్త్రాల స్వభావము, పరిధి

 1.4.1 గ్రామీణ సమాజశాస్త్రం స్వభావము, పరిధి

 1.4.2 నగర సమాజ శాస్త్రము స్వభావము, పరిధి

1.5 గ్రామీణ – నగర సమాజ శాస్త్రాల ప్రాముఖ్యత

1.6 ముగింపు

1.7 సారాంశం

1.8 ముఖ్య పదకోశం

1.9 నమూనా ప్రశ్నలు

1.10 ఉపయుక్త గ్రంథాలు

## 1.1 గ్రామీణ, నగం సమాజశాస్త్రాల అర్థం, నిర్వచనము :
### (Meaning and Definition of Rural and Urban Sociology) :

గ్రామీణ, నగర సమాజశాస్త్రాలను వేరుగా చూడటం సామాన్యం. వాటిని వేరుగా గాని, కలిపిగాని అర్థం చేసుకోవచ్చు. వాటి భావనలను వేరుగా చూడడటం సౌకర్యంగా ఉంటుంది. ఆ ధృక్పథంతో ఇక్కడ వివరణ ఇవ్వడం జరిగింది.

సమాజశాస్త్రంలో గ్రామీణ సమాజశాస్త్రం ఒక ప్రత్యేక విభాగము. భూప్రపంచంలో ఎక్కువ మంది చిన్న నివాస ప్రాంతాలలో అంటే గ్రామాలలో నివసించటం కద్దు. ఆవాసాలనే గ్రామీణ ప్రాంతాలు అంటాము.

గ్రామాలలో లేదా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు నగర ప్రాంతాలకు భిన్నమైన జీవనాన్నీ, వృత్తిని అవలంబిస్తూ ఉంటారు. గ్రామీణ సమాజశాస్త్రం భూమి రైతు (Agrarian Peasant) దాని సంబంధిత అంశాలను అధ్యయనం చేస్తే, నగర సమాజశాస్త్రం వ్యవసాయేతర, పారిశ్రామిక అంశాలను అధ్యయనం చేస్తుంది. అందువల్ల గ్రామీణ సమాజశాస్త్రం, గ్రామీణ సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత లక్షణాలను, పరిస్థితులను, వాటిలో వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తుంది.. నగర సమాజశాస్త్రం నగర ప్రాంతాలలోని వ్యవసాయేతర, పారిశ్రామిక ప్రాంతాల లక్షణాలను, పరిస్థితులను అధ్యయనం చేస్తుంది. కాని గ్రామీణ, నగర సమాజశాస్త్రాలను వేరు చేయడం కష్టమని మనము గమనించాలి. అంతేకాక గ్రామీణ సమాజ శాస్త్రాన్ని నిర్వచించడం కూడ కష్టమైన పని. ఎందుకంటే నిర్వచనం అధ్యయనాంశంపై ఆధారపడి ఉంటుంది. గ్రామీణ నగర సమాజశాస్త్రాల భావనల నిర్వచనాలను చాలామంది సమాజ శాస్త్రజ్ఞులు ఈ క్రింది విధంగా గుర్తించినారు.

## 1.2 గ్రామీణ సమాజశాస్త్ర నిర్వచనం (Definition of Rural Sociology) :

సమాజ శాస్త్రం ఇంతకుముందు వివరించిన గ్రామీణ సమాజ అర్థాన్ని, ప్రాముఖ్యతలను విభిన్న నిర్వచనాల ద్వారా ఇంకా విపులంగా తెలుసుకోవచ్చు. అవి :

1. "గ్రామీణ సమాజ శాస్త్రం అంటే గ్రామీణ సామాజిక సంబంధాలనుండి గ్రహించిన సామాజిక నిజాలను, సూత్రాలను అవగాహన చేసుకోవడమే" (టి.యల్. స్మిత్ T.L. Smith).
2. గ్రామీణ సమాజశాస్త్రం అంటే గ్రామీణ సమాజపు జనాభాను, సామాజిక వ్యవస్థాపనను, వివిధ ప్రక్రియలను అధ్యయనం చేయడమే (యఫ్ స్టూవర్ట్ ఛాపిన్ F. Stuart Chapin).
3. ఎ. ఆర్. దేశాయ్ ప్రకారం 'గ్రామీణ సమాజశాస్త్రం అంటే గ్రామీణ సమాజపు శాస్త్రీయ అధ్యయనమే, అంతేకాకుండా అది గ్రామీణ సమాజపు అభివృద్ధి సూత్రాలను పరిశోధించడానికి ప్రయత్నంచేస్తుంది
4. 'గ్రామీణ సమాజశాస్త్రం అనగా గ్రామీణ పరిస్థితులలో, పరిసరాలలో సామాజిక జీవనాన్ని అవగాహన చేసుకోవడమే' (డి. సాండర్సన్ D. Sanderson).

ఎ. ఆర్ దేశాయ్ ప్రకారం గ్రామీణ సమాజశాస్త్రం ముఖ్యంగా శాస్త్రీయమైన, క్రమబద్ధమైన, సమగ్రమైన గ్రామీణ సామాజిక వ్యవస్థాపన, దాని నిర్మితి, ప్రకార్యాలు, అభివృద్ధి ధోరణులను అధ్యయనం చేయటమే. గ్రామీణ సమాజ శాస్త్రం గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబింప చేస్తుంది. అంటే అది వివిధ గ్రామీణ జీవన విధానాలను, గ్రామీణ సమస్యలు, సంస్కృతిని, కులం, ఆర్థిక జీవనాన్ని, రాజకీయ జీవనాన్ని, విపులంగా తెలియపరుస్తుంది.

## 1.3 నగర సమాజశాస్త్రం – నిర్వచనం (Definition of Urban Sociology) :

ఇదివరలో తెలిపినట్లు గ్రామీణ, నగర దృగ్గోచరాన్ని వేర్వేరు చేసి అధ్యయనం చేయడం అంత సులభం కాదు. వివరణ దృష్ట్యా, అనుకూలం ధృష్ట్యా కొన్ని లక్షణాలను దృష్టిలో ఉంచుకొని వాటిని వేరు చేయటం జరిగింది. స్థూలంగా చెప్పవలెనంటే, నగర సమాజశాస్త్రం లో నగరం, నగరప్రాంతాలు ఏ విధంగా మానవాళి అనుభూతి రూపకల్పనలను, ప్రవర్తనలను, సామాజిక సంబంధాలను ప్రభావితం చేస్తాయో అని విచారణ చేస్తుంది. అందువల్ల నగర సమాజశాస్త్రం అనగా నగర జీవన విధానపు సామాజిక అధ్యయనమే. ఎగ్నాన్ ఇ. బెర్గెల్ (Egnon E. Bergel) ప్రకారం నగర సమాజశాస్త్రం అనగా నగరజీవనంతో ప్రభావితమైన సామాజిక చర్యలు, సామాజిక సంబంధాలు, సామాజిక సంస్థలు, వివిధ నాగరికత రకాల అవగాహనయే. (2) ఎరిక్ సన్ (Ericson) ప్రకారం 'నగర సమాజశాస్త్రం సంక్లిష్ట పరిస్థితిలో ఏర్పడ్డ పరస్పర సంబంధాలతో కూడిన నగర జీవన విధానపు శాస్త్రము. ఇది అన్ని సామాజిక అంశాలకు (Soclal universe) సంబంధించినది.' (3) జేమ్స్ ఎ. క్విన్ (James A. Quinn) నిర్వచనం:" నగర సమాజశాస్త్రం నగరం, నగర సముదాయం (City. City Community) లకు సంబంధించిన ఒక సమాజశాస్త్ర విభాగము. ఇందులో నగరీకరణ (urbanisation), నగరీయత| (urbanism) ముఖ్య అంశాలు",

## 1.4 గ్రామీణ, నగర సమాజశాస్త్రాల స్వభావము, పరిధి :

## (Nature and Scope of Rural and Urban Sociology) :

### 1.4.1 గ్రామీణ సమాజశాస్త్రం స్వభావము, పరిధి :

ఒక అభిప్రాయం ప్రకారం, గ్రామీణ సమాజ శాస్త్రపు పరిధి గ్రామీణ సమాజ జీవన విధాన ప్రక్రియ వరకే పరిమితం కావాలా లేదా అన్నది, లేదా గ్రామీణ నగర జీవన విధానాన్ని, వాటి మధ్య పరస్పర సంబంధాలను, పరస్పరతలను కూడా పరిగనలోనికి తీసుకోవాలా అనేది మీమాంస. అది నగరజీవన విధానపు ప్రభావాన్ని కూడ అధ్యయనం చేయాలా, అంతేకాకుండా గ్రామీణ సమాజంపై శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, దాన్ని పరిపాలించే సూత్రాలను, దాన్ని మెరుగు పరచడానికి సూచనలను కూడ తెలియచేయవచ్చా అనేది మరొక అభిప్రాయం. ఇంకొక మాటలో చెప్పవలెనంటే గ్రామీణ సమాజపు పరిధి సరియైన, సమగ్ర గ్రామీణ జీవన విధానాన్ని వివిధ కోణాలలో చూడవలెను అన్నమాట.. గ్రామీణ సమాజశాస్త్రజ్ఞులలో దాని పరిధిపై భిన్నాభిప్రాయాలు ఉన్న చాలామంది మాత్రం గ్రామీణ సమాజశాస్త్ర పరిధి గ్రామీణ సమాజాన్ని, శాస్త్రీయంగాను, క్రమబద్ధంగాను, సమగ్రంగాను, నిర్మితులను, ప్రకార్యాలను అధ్యయనం చేయుట, అంతేకాకుండా వాటికి సంబంధించిన నిగూఢ పాలనా సుత్రాలను వెలికి తీయడం అని తెలిపినారు. లౌరి నెల్సన్ (Lowry Nelson) అభిప్రాయం ప్రకారం గ్రామీణ సమాజశాస్త్రపు పరిధి వ్యవసాయం, దాని సంబంధిత వృత్తులపై ఆధారపడి నివసించే ప్రజలు, వారి మధ్య గ్రామీణ సమూహాలు, ఆ సమూహాల మధ్య ప్రవర్తన, వాటి కలయిక వల్ల ఏర్పడ్డ జీవన విధానపు అధ్యయనమే'. అంటే గ్రామీణ సమాజశాస్త్రపు పరిధి గ్రామీణ పరిసరాలలో మానవ సంబంధాలను వివరంగాను, లోతుగాను, సమగ్రంగాను అధ్యయనం చేయడమే.

క్రింది స్థూల అంశాలు గ్రామీణ సమాజశాస్త్ర పరిధిలోనికి వస్తాయి.

గ్రామీణ వాతావరణంలో గ్రామీణ వ్యవస్థాపనను దాని ప్రాముఖ్యత ధృష్ట్యా నిర్లక్షం చేయలేము. గ్రామీణ జీవన

సమగ్ర అవగాహనకు వివాహ, కుటుంబ సంస్థలను విపులంగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. అందువల్ల గ్రామీణ సమాజశాస్త్ర పరిధిలో గ్రామీణ సంస్థల అధ్యయనం ముఖ్యం. అంతేకాకుండా వాటిలో వస్తున్న మార్పులను కూడా పరిగణలోనికి తీసుకోవాలి.

గ్రామీణ ప్రజలు, సముదాయాలు అనేక మత విశ్వాసాలను కలిగి ఉంటారు. గ్రామీణులకు మతంపై నిగూఢ భావవృత్తి (Sentiment) ఉంటుంది. గ్రామీణులు సాంప్రదాయానికి విలువనిస్తారు. దాన్ని రక్షించుకోవడానికి ఎంతకైనా త్యాగంచేస్తారు. గ్రామాలలో ఉండే సాధర్మ (homogeneous) జీవనాన్ని, అర్థంచేసుకోవడానికి సమాజశాస్త్రజ్ఞులు కృషి చేయాలి. దీని వల్ల గ్రామీణ సమాజపు పరిధి యింకా విస్తృతమవుతుంది.

ఆరోగ్యము, కుటుంబము, కుటుంబ సంక్షేమము, విద్య, పౌష్టికాహారము, వ్యవసాయాభివృద్ధి, వాటిలో లేదా వాటిద్వారా గ్రామీణ జీవన విధానంలో వస్తున్న మార్పులు, వాటి అధ్యయనం గ్రామీణ సమాజశాస్త్రపు పరిధికి పరిపక్వత తెస్తాయి. రాజ్యాంగ రక్షణలు, గ్రామీణులకు వాటిపై అభిప్రాయం, కుల గ్రామీణ పంచాయితీలలో వారి భాగస్వామ్యం, ఇతర ఆధునిక సంస్థలు, వాటి అధ్యయనం కూడ గ్రామీణ సమాజశాస్త్రపు పరిధికి అభివృద్ధిని తీసుకొని వస్తాయి. గ్రామీణ భారతదేశంలోని అన్ని. ప్రాంతాలలోను అనేక సమస్యలు కూడ చోటుచేసుకొంటున్నాయి. గ్రామీణ సమాజశాస్త్రపు లక్ష్యం గ్రామీణ ప్రజల అభివృద్ధి సాధన. అందుకు అనేక సలహాలను కూడా గ్రామీణ సమాజశాస్త్రం సూచిస్తుంది. గ్రామాభివృద్ధికి సూక్ష్మ స్థాయి అధ్యయనలు, ప్రణాళికలు ఎంతో ముఖ్యం. దీని ద్వారా మారుతున్న సమాజానికి అనుగుణంగా గ్రామీణ సమాజశాస్త్రపు పరిధి మారవలసి ఉంది. అందువల్ల గ్రామీణ సమాజశాస్త్రపు పరిధి అనంత మైనది, అతి విశాలమైనది, సమగ్రమైనది.

### 1.4.2 నగర సమాజ శాస్త్రము స్వభావము, పరిధి :

నగర సమాజశాస్త్రపు పరిధివి చర్చించడానికి ముందు మాటగా చెప్పవలసిన విషయం ఏమిటంటే దానికి సంబంధించి. రెండు రకాల భావనలు ప్రచారంలో ఉన్నాయి. మొదటి.: భావనలో నగర జనసాంఖ్యక (Demographic); ఆవరణ నిర్మిత (ecological structure). సామాజిక వ్యవస్థాపన, వ్యాధిగ్రస్త నగర సమాజ జీవనం, నగర సామాజిక మనో విజ్ఞానం ముఖ్యం. రెండవ భావన సముదాయాల అధ్యయనానికి (community studies) కి ప్రాధాన్యత ఇస్తుంది. దీనిలో భాగంగా నగర పరిధిలోని వ్యక్తిగత సముదాయాల వరవర్గ వర్ణన (Individual community) దానిలో నివసించేవారి జీవన విధానంల అధ్యయనం ముఖ్యం. ఈ రెండు ధృక్పథాలు సాంస్కృతిక (Culturalist, నిర్మితి వాదుల విధానాలుగా గుర్తించవచ్చు. సాంస్కృతిక వాదులు ప్రజలు నగరజీవితాన్ని ఎట్లా భావిస్తారో, ఎట్లా స్పందిస్తారో, నగరం జీవనాన్ని ఎట్లా నియంత్రణ చేస్తుందో అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తారు. వీరు సంస్కృతి, వ్యవస్థాపనపర, మనో విజ్ఞానపర జీవనాన్ని తెలుసుకొనడానికి కృషిచేస్తారు. "నగరీయత ఏ విధంగా ఒక జీవన విధాన మో అన్నవ్యాసం వ్రాసిన లూయిస్ వర్త్ (Louls Wirth) యిటువంటి సాంస్కృతికవాదే.

నిర్మితివాదులు నగరాలలో రాజకీయ, ఆర్థికశక్తుల మధ్యవున్న అంతర్ సంబంధం, పట్టణ స్థల పరిధిలోని అభివృద్ధి, క్షీణత, మారుతున్న పరిస్థితులను పరిగణలోనికి తీసుకుంటారు. వీరు నగరాలలో రాజకీయ, ఆర్థిక అంశాల మధ్య సంబంధాలు ఉన్నట్టుగా ప్రజలు ఉనికిని తెలిపే సామాజిక అధికారాలు వున్నట్టుగా పరిగణిస్తారు.

పార్కు (Park), బర్జెస్ (Burgess). మెకంజీ (Mckenzi) ఈ భావనకు చెందిన వర్గంవారు. అందువల్ల నగర సమాజశాస్త్రపు పరిధి ఈ రెండు దృక్పథాల మిళితమే. నగర సమాజ శాస్త్రపు పరిధి చాలా విశాలమైనది. అది ఇంచుమించు నగర జీవనాన్ని అన్ని కోణాలలోను అధ్యయనం చేస్తుంది.

నగర సమాజశాస్త్రపు పాఠ్యాంశము నగరాలు, ముఖ్యంగా అవధులు దాటి పెరుగుతున్న నగరాలు. దీని పరిధిలోనికి నగర సమస్యలు కూడ వస్తాయి. అవి ముఖ్యంగా ప్రణాళికకు, అభివృద్ధికి (Planning and development) ట్రాఫిక్కు, జోన్ల వారి వర్గీకరణకు నీటిసరఫరాకు, మురికి నిర్మూలన పనులకు, పారిశుధ్యానికి, నివాసానికి సంబంధించినవి. అంతేకాకుండా దీని పరిధిలోనికి సామాజిక అవ్యవస్థాపన (Soclal disorganisation). నగర సామ్రాజిక దుష్కర్మలు (Social evils): అందులో ముఖ్యంగా నేరము (Crime), బాలనేరాలు (Delinquencies), భిక్షాటన (Beggary), వ్యభిచారము (Prostitution) కూడా వస్తాయి. అందువల్ల నగర సమాజశాస్త్ర పరిధి వివిధ కోణాలతో కూడి ఉంటుంది.. నగర జీవనము గతిశీలతతో (dynamism) ఉంటుంది. దీని ద్వారా ఉత్పన్నమయ్యే సమస్యలు అనేకం ఉంటాయి. వీటి అధ్యయనం నగర సముదాయాన్ని విశ్లేషణపరంగా అధ్యయనం చేయటమే కాక ఈ సంక్లిష్ట జీవనానికి పరిష్కారాలు కూడా చూపాలి. అంటే నగర సమాజశాస్త్రానికి పరిచయ పరిధి (introduction scope). విశ్లేషణ పరిధి (analytical scope). సంస్కరణాత్మక పరిధి (Reformation scops) ఉంటాయి. పరిచయ పరిధిలోనికి నగర ఆవాసము (Urban ecology), నగర స్వరూపము (Urban morphology), విశ్లేషణ పరిధిలోనికి అధ్యయనాంశం పట్టణం లేదా నగరం, నగర సముదాయము, నగరీకరణ, నగర సంస్కరణాత్మక పరిధిలోనికి నగర సమస్యలు, నగరీయత పరిష్కారాలు వస్తాయి.

క్లుప్తంగా చెప్పాలంటే నగర సమాజశాస్త్ర పరిధిలోనికి పట్టణాలు, నగరాల అభివృద్ధి, సామాన్యసూత్రాలు, నగర సామాజిక అవ్యవస్థాపన, సమస్యలు, నగర పరిసరాలు, మానవ మూర్తిమత్వ వికాసం, కుటుంబనిర్మాణం, ఇతర సంస్థలు, వీటి అన్నింటిలోనూ వస్తున్న మార్పులు వస్తాయి.

## 1.5 గ్రామీణ – నగర సమాజ శాస్త్రాల ప్రాముఖ్యత :

### (Importance of Rural and Urban Sociology) :

భారతదేశ స్వతంత్రానంతరం గ్రామీణ సామాజిక జీవనం, గ్రామీణ సమస్యల పై క్రమబద్ధమైన, శాస్త్రీయమైన దృక్పథాన్ని కల్పించటమే గ్రామీణ సమాజశాస్త్రపు ఉద్దేశం. గ్రామీణ సమాజపు ఉత్పాదకత, సామర్థ్యం, దాని సంస్థాపన, భావప్రాతిపదిక ఉన్నత నిర్మితిలలో ప్రయోజనకరమైన మార్పులు తీసుకురావడానికి భారతదేశం ప్రయత్నిస్తోంది. అంటే గ్రామీణ ఆర్థిక ఉత్పాదకతలోను, పంపిణీలోను, వర్గసంబంధాలు నమునాలలోను, వివిధ రకాల సంస్థలలోను, సమితిలలోను, వాటి అంతర్గత విలువ మరియు సాంస్కృతిక వ్యవస్థలలోను మార్పులను తీసుకొని రావటం, సామాజిక పరివర్తన కార్యకలాపాల వల్ల ప్రస్తుతం గ్రామీణ భారత సమాజం అనేక ఒత్తిడిలకు ప్రభవితమవుతోంది. పైన తెలిపిన అంశాఖ గ్రామీణ సమాజశాస్త్రజ్ఞులు అధ్యయనం చేస్తారు కాబట్టి, సమాజశాస్త్రాలలో గ్రామీణ సమాజశాస్త్రం ప్రాముఖ్యత సంతరించుకుంది.

చాల గ్రామీణ అధ్యయనాలలో సరియైన శాస్త్రీయ విశ్లేషణ, క్రమబద్ధీకరణలో పం కానవస్తుంది. ఈ

అధ్యయనాలలో అకట్టుకొనే, సరియైన వివరణ లోపం కానవస్తుంది. , కొన్ని సందర్భాలలో మాత్రమే గ్రామీణ సమాజ నిజరూపాన్ని వివరించగలుగుతున్నాయి. గ్రామీణ సమాజశాస్త్రం ఎప్పుడు ప్రాముఖ్యత సంతరించుకొంటుందంటే అది సరియైన శాస్రీయ, క్రమబద్ధమైన, అర్థవంతమైన వివరణను గ్రామీణ సమాజానికి ఇవ్వగలిగినప్పుడే, గ్రామీణ సమాజశాస్త్రము ముఖ్యంగా గ్రామీణ జీవన విధానాన్ని అధ్యయనం చేస్తుంది. ప్రజలు గ్రామాలలో నివసించినంతకాలము, గ్రామాలు ప్రముఖ. పాత్ర పోషిస్తున్నంతకాలము, గ్రామీణ సమాజ శాస్త్రము ప్రముఖమైన పాత్ర పోషిస్తుంది. ఎ. ఆర్. దేశాయ్ అభిప్రాయం ప్రకారం శాస్త్రీయ, క్రమబద్ధమైన గ్రామీణ సమాజ అధ్యయనం, దానికి సంబంధించిన ఆర్థిక పునాదులను, ప్రకార్యాలను, గ్రామీణ వ్యవస్థలో అసంఘటిత ప్రక్రియల నేపధ్యంలో గ్రామీణ వ్యవస్థ క్రుంగిపోవటం అనే పోకడలను అవగాహన చేసుకోవడం ఎంతో అవసరము. అసంఘటిత పోకడలు గ్రామీణ సమాజపు పునాదులను కలిపివేయక ముందే గ్రామీణ సమాజ శాస్త్రం వాటిని అధ్యయనం చేయాలి. దీనితో గ్రామీణ సమాజశాస్త్రము, విలువ, ప్రాముఖ్యత, అర్థాన్ని సంతరించు కొంటుంది.

భారత గ్రామీణ సమాజానికి వ్యవసాయం ముఖ్యమైనది. నిరక్షరాస్యత, అప్పులభారము, పేదరికము, పురాతన భావాలు, మూఢ విశ్వాసాలు, కులవ్యవస్థ గ్రామీణ భారతదేశంలో ఇంకా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమస్యలు చాలా కాలం నుండి లోతుగా పాతుకుపోయినాయి. గ్రామీణ సమాజ శాస్త్రం వీటిని అధ్యయనంచేసి, సమీక్షించి (Evaluation), వాటికి తగిన సలహాలను యిస్తే గ్రామీణ సమాజశాస్త్రానికి తగిన గుర్తింపు వచ్చి, అర్థవంతమైన సమాజశాస్త్ర విభాగమనే పేరు కూడ దక్కించుకొంటుంది.

భారతదేశ గ్రామాలు సంప్రదాయమైనవి, నిలకడైనవి. ఈ మధ్య కాలంలో వాణిజ్య పంటలు వేయడంతోను, వస్తు సరఫరాలలోను బహుళజాతి పెట్టుబడి (Multinational capital) వ్యవస్థ మొదలైనవి పైనుండి ప్రభావితం చేయటంతో అవి గతిశీలతను సంతరించుకొంటున్నాయి. తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాలు, అలవాట్లు, వారసత్వంలలో మార్పులు వస్తున్నాయి. ఇటువంటి ప్రవృత్తులను అధ్యయనం చేయటం వల్ల గ్రామీణ సమాజశాస్త్రం మంచి ప్రాముఖ్యత సంతరించుకొంటుంది.

నగర సమాజశాస్త్రం సమాజశాస్త్రంలో ఒక విభాగంగా పారిశ్రామికీకరణ మరియు నగరీకరణ ప్రక్రియల ప్రాబల్యం వల్ల ప్రాముఖ్యం సంతరించుకుంది. నగర సమాజశాస్త్రం ఒక క్రమబద్ధమైన అధ్యయనంగా 20వ శతాబ్దిలో అభివృద్ధి చెందినది. 1910వ సంవత్సరంలో సమాజశాస్త్రవేత్త రినె మెరియర్ (Rene Maerler) నగరంపై మొదటి ఏకవిషయత రచన (Monograph), 1915వ సంవత్సరంలో రోబర్ట్ ఇ. పార్క్ (Robert E. Park) నగరం పై రాసిన వ్యాసం నగర సమాజశాస్త్రానికి మలుపును తీసుకొనివచ్చి నగర ప్రాంతాల ప్రాముఖ్యతను చాటిచెప్పింది. 1925వ సంవత్సరంలో నగరంపై ఒక పుస్తకాన్ని ప్రచురించడమైనది. తరువాత స్కాట్ బెడ్ఫోర్డ్ (Scot Bedford) 1927లో రచించిన 'రీడింగ్స్ ఇన్ సోషియాలజి' (Readings in sociology), నెట్స్ ఆండర్ సన్, ఇ.సి. లిండె మన్ (Nets Anderson and E.C. Lindman. 1928) వ్రాసిన అర్బన్ సోషియాలజీ (Urban Sociology). ఆర్థర్ యమ్. షెలిసింగర్ (Arthur M. Schelesinger, 1933) వ్రాసిన 'దీరైజ్ ఆఫ్ ది సిటి' (The Rise of the City) అనే గ్రంథాలు నగర సమాజశాస్త్రానికి ప్రాముఖ్యత తెచ్చాయి. ఇవన్నీ చికాగో వర్గానికి చెందిన అధ్యయనాలు. కాలక్రమేణా అనేక ప్రాంతాలలో నగరాలు పెరగడంతో నగర అధ్యయనాలు కూడా పెరిగాయి. నగర సమాజశాస్త్రం

అభివృద్ధి చెందింది. అది క్రమమైన అభివృద్ధి పొందుతూ బహుళాంశ స్వభావాన్ని పొంది ప్రాముఖ్యం సంపాదించుకొంది. అభివృద్ధి చెందిన దేశాలలోని నగర జీవనం అభివృద్ధి పొందుతున్న, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల నగర వాసులకు మార్గదర్శక మవుతున్నాయి. తద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఉద్యమాలు చోటు చేసుకొంటున్నాయి. వేగంగా పారిశ్రామికీకరణం, సాంకేతిక అభివృద్ధి చెందుతుండడంతో, గ్రామాలలోని ప్రజలు పట్టణాలకు, నగరాలకు వలసరావడంతో నగరీకరణ వేగతరమవుతోంది. ఈ ప్రక్రియలతో ప్రవృత్తుల పోకడలు, కట్టుబాట్లు, ప్రమాణాలలో మౌళిక మార్పులు చోటు చేసుకొంటున్నాయి. వీటన్నింటి అవగాహనకు నగర సమాజశాస్త్రం ప్రాముఖ్యత సంతరించుకొంటోంది. నగర సమాజ శాస్త్రవేత్తలు ఇప్పుడు సామాజిక రోగ నిర్ధారణ శాస్త్ర (social pathology) పాత్రను, ఇంజనీరు, సంస్కర్త పాత్రలను పోషించవలసి వస్తోంది. ఇవన్నీ నగర సమాజశాస్త్రానికి అభివృద్ధి సూచికలు.

## 1.6 ముగింపు :

గ్రామీణ సమాజం గ్రామీణ జీవనానికి అద్దంపడుతుంది. అది విస్తృతమైన, వివరణమైన గ్రామీణ జీవన పరిజ్ఞానానికి, గ్రామీణ సమస్యలకు, సంస్కృతికి, మతానికి, ఆర్థిక జీవితానికి, రాజకీయ జీవితానికి సంబంధించిన వివరణ ఇస్తుంది. నగర సమాజ శాస్త్రం నగర ప్రాంతాలు, జీవన విధానాన్ని, ప్రవర్తనను, సామాజిక సంబంధాలను అధ్యయనం చేస్తుంది.

గ్రామీణ సమాజశాస్త్రపు అధ్యయనం, పరిధి గ్రామీణ వాతావరణంలో వున్న ప్రజల జీవత వర్ణన, విశ్లేషణకు సంబంధించినవి. నగరాల సామాన్య సూత్రాలు, పట్టణాలు, నగరాల అభివృద్ధి, సామాజిక అవ్యవస్థాపన, నగర జీవన సమస్యలు, నగర పరిసరాలు, అభివృద్ధి నగర సమాజశాస్త్రానికి సంబంధించిన అంశాలు.

ప్రజలు గ్రామాలలోనూ, ఫట్టణాలలోను, నగరాలలోము, మహానగరాలలోను నివసిస్తున్నంతకాలం గ్రామీణ, నగర సమాజశాస్త్రాలు గ్రామీణ, నగర దృగ్గోచరాలను అవగాహన చేసుకోవడంలో, సమస్యలను సరిపోల్చి దారి చూపటంలో ప్రముఖపాత్రవహిస్తాయి.

## 1.7 సారాంశం :

భారతదేశంలోని గ్రామలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామీణ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మొదలైన గ్రామీణ పద్ధతులు గ్రామీణ జీవనానికి అద్దంపడతాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక మత విశ్వాసాలను కలిగి ఉంటారు. అంతే కాకుండా వీరు వారి యొక్క సాంప్రదాయాలకు విలువనిస్తారు మరియు వాటిని సాధించుకోవడంలో ఎంత పోరాటానికైనా సిద్ధ పడతారు. వీటన్నింటి అధ్యయనం చేయడమే గ్రామీణ సమాజశాస్త్ర ముఖ్య ఉద్దేశ్యం. తద్వారా గ్రామీణ ప్రాంతాల యొక్క ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, పౌష్ఠికాహారం, వ్యవసాయ వృద్ధి వీటి ద్వారా గ్రామీణ జీవన విధానంలో వస్తున్న మార్పులను తెలుసుకొనవచ్చును. గ్రామీణ సమాజశాస్త్రం యొక్క లక్ష్యం గ్రామీణ ప్రజల అభివృద్ధి సాధన, దీనికి సంబందించిన అనేక సలహాలు, సూచనలు గ్రామీణ సమాజశాస్త్రం అందిస్తుంది. గ్రామీణ అభివృద్ధికి సూక్ష్మ స్థాయి అధ్యయనాలు, మరియు ప్రణాళికలు ఎంతో ముఖ్యమైనది.

గ్రామీణ సమాజానికి పూర్తి భిన్నమైన కోణాలను కలిగి ఉంటుంది. నగర సమాజం పారిశ్రామికీకరణ మరియు నగరీకరణ ప్రక్రియ ప్రభావం వలన ప్రాధాన్యతను సంతరించుకున్నది. ముఖ్యంగా నగరాలలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికత వలన గ్రామాలలోని ప్రజలు పట్టణాలకు వలస రావడం వలన నగరీకరణ వేగంగా పెరుగుతుంది. తద్వారా వారి యొక్క వృత్తులు, కట్టుబాట్లు ప్రమాణలలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నంటిని అవగాహన చేసుకోవడానికి నగర సామాజిక శాస్త్రం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది.

## 1.8 ముఖ్య పదకోశం :

**సమాజం :**

మనిషి యొక్క శాంతియుత సంబంధాల స్థితినే సమాజం అంటారు.

**గ్రామం :**

అనేక నివాస ప్రాంతాలను లేదా పల్లెలను కలిపి ఒక గ్రామముగా పరిగణించవచ్చు. ఇది పట్టణం లేదా నగరం కంటే చిన్నదిగా ఉంటుంది.

**నగరం :**

విస్తారమైన ప్రజలు నివశించే ప్రదేశం లేదా అధిక జనసాంద్రత ప్రదేశాలు నగరముగా పిలువబడుతుంది. గ్రామం కంటె నగరం పెద్దదిగా ఉంటుంది.

**పారిశ్రామికీకరణ :**

దేశంలో లభ్యమవుతున్న ముడి సరుకులను ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించి ఉత్పాదక, వినియోగ వస్తువులుగా తయారు చేసే ప్రక్రియే పారిశ్రామికీకరణ.

**సంస్కృతి :**

మానవ సమాజ జీవన విధానంలో ప్రముఖమైన విషయాలను అనగా జీవనం, ఆచారాలు, వ్యవహారాలు, మతం, సంబంధాలు, పాలన వంటి వీటిని సంస్కృతిగా భావిస్తారు.

## 1.9 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) గ్రామీణ నగర సమాజశాస్త్రపు స్వభావాన్ని, పరిధిని చర్చించుము.

2) గ్రామీణ, నగర సమాజశాస్త్రం ప్రాముఖ్యతను వివరించుము.

## 1.10 ఉపయుక్త గ్రంథాలు :

1) A.R. Desal : Rural Sociology in India

2) J.B. Chitamber : Introductory Rural Sociology

3) S.L. Doshi & P.C. Jaln : Rural Sociology

4) M.S.A. Rao : Urban Sociology In India

5) Egnon Ę. Bergel : Urban Sociology

# పాఠం – 2
# గ్రామీణ, నగర సముదాయాల నిర్వచనాలు, లక్షణాలు

**ఉద్దేశాలు :**

ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యాలు ఏమిటంటే గ్రామీణ, నగర సముదాయాలను నిర్వచించి, వాటి లక్షణాలను, వైవిధ్యాలను వివరించి, గ్రామీణ – నగర సాతత్యతను తెలియచేయడమే.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

2.1 పరిచయం

2.2 గ్రామీణ సముదాయము

2.3 నగర సముదాయము

2.4 గ్రామీణ – నగర సముదాయాల మధ్య తేడాలు

2.5 గ్రామీణ – నగర సాతత్యత (Rural - Urban Continuum)

2.6 సారాంశం

2.7 ముఖ్య పదకోశం

2.8 స్వీయ అంచనా ప్రశ్నలు

2.9 ఉపయుక్త గ్రంథాలు

## 2.1 పరిచయం :

సముదాయం అనే పదాన్ని సాధారణంగా ఒక నివాస ప్రాంతాన్ని ఉద్దేశించి వాడతాము. అవి ఒక గ్రామము, నగరము, తెగ, లేదా దేశము కావచ్చు. సముదాయం అంటే నిర్దేశిత ప్రదేశంలో కలసి నివసించే జన సమూహం. వారి మధ్య ఒక విధమైన ఐక్యభావన ఉంటుంది. మెకైవర్, పేజ్ (Maclver and Page) అభిప్రాయం ప్రకారం "ఎక్కడైతే ఒక సమాజంలోని ప్రజలు కలసి నివశిస్తూ, ఉమ్మడి జీవన విధానాన్ని పంచుకొని ఉంటారో ఆ సమాజాన్ని సముదాయం అనవచ్చు.. సముదాయపు ప్రమాణం సామాజిక ఐక్యతతో కూడిన, సామాజిక జీవన విధానంగల ప్రాంతము. మూలాలు స్థానికత, ఒకే సముదాయానికి చెందినవారమనే భావన.

సముదాయానికి సాధారణంగా రెండు రకాలుగా విభజింపవచ్చును. గ్రామీణ, నగర. వాటిని విభజించే కొలబద్ద జనాభా. జనాభానే కాకుండా జనాభా సాంద్రత (density), సామాజిక వైవిధ్యత (social diversity), వృత్తి కూడ కొలబద్దలుగా ఉపయోగింవచ్చు. ఈ పాఠంలో వీటి స్వరూపాలను విభేదాలను వివరించడం జరిగింది.

## 2.2 గ్రామీణ సముదాయము :

డ్వైట్ సాండర్సన్ (Dwight Sanderson) అభిప్రాయం ప్రకారం 'గ్రామీణ సముదాయం విస్తృత పొలం నివాసాల్లో (on dispersed farmsteads) నివసిస్తూ ఒక నివాసప్రాంతం - (Hamlet) లేదా గ్రామంలో కేంద్రీకృత ఉమ్మడి క్రియాశీలత (Centre of their common activities) ఉండేదే'. ఇది ఒక స్థానిక ప్రదేశంలో ప్రజల మధ్య సామాజిక సమితి పరస్పరతతో ఉండే సమితి (Association). వీరి మధ్య సంబంధాలు ప్రాధమిక (Primary) మైనవి, సన్నిహితమైనవి.

మెకైవర్, పేజ్ (Maclver and Page) గ్రామీణ సముదాయంలో కుటుంబం పృథక్కరణ (isolation) చెంది ఉండి, ప్రాథమిక, సన్నిహిత సంబంధాల ప్రాముఖ్యత ఉండి, గ్రామీణ వృత్తి, అనేక గ్రామీణ పనులు వాటితో ముడిపడి ఉండి; నిరాడంబరత జీవన విధానంతో ఉ తెలిపినారు. సముదాయానికి చెందినవారమనే భావన (community sentiment) వీరి ప్రత్యేక గుణము. ఈ భావన ప్రత్యేకించి, ఆధారపడే భావన, వారి పాత్రలకు సంబంధించిన భావన, మనం అనే భావన (we feeling) లు వీరి ప్రత్యేకత. మనం అనే భావన కలసి పనిచేయటంలో నిగూఢంగా దీనిద్వారా వ్యక్తులు ఇతరులతో కలసి గుర్తించుకుంటారు. ఈ భావన ఉమ్మడి అభిరుచులతో ప్రతిబింబిస్తుంది. వ్యక్తి అభిరుచి సమూహపు అభిరుచులతో మిళితమవుతుంది. వ్యక్తి తన పాత్రను వ్యక్తపరచటంలో సముదాయాని కంటే తక్కువ అనే భావన కనబరుస్తాడు. అతని జీవన విధానంలో సముదాయంపై ఆధారపడి ఉండటాన్ని గుర్తిస్తాడు. ఈ ఆధారపడటం భౌతికంగా, మానసికంగా కానవస్తుంది. ఈ భావనలు, ప్రవర్తనలు సముదాయంలో అనేక చోట్ల బహిర్గతమవుతుంది. సముదాయ భావన వారి జానపదరీతులలోను. స్థానిక జీవనంలోను కనబడుతుంది.

గ్రామీణ సముదాయపు సామాన్య స్వభావాలను మూడు సామాజిక చరాల (social. varlables) ద్వారా విశ్లేషించవచ్చు. అవి – జనాభా, జనాభా సాంద్రత, వైవిధ్యత. మూడు చరాలు గ్రామీణ సముదాయాల లక్షణాలను, స్వభావాన్ని ప్రభావితం చేస్తాయి. గ్రామీణ సముదాయాలు జనాభా రీత్యా చిన్నవి. జన సాంద్రత కూడ తక్కువ. గ్రామ జనాభా లేదా "గ్రామీణ సముదాయపు జనాభా సాధారణంగా కొన్ని వందల వరకు ఉంటుంది. ఉదాహరణగా చెప్పాలంటే భారత దేశలో అనేక గ్రామాల్లో జనాభా 200 మంది కంటే తక్కువే. ఎక్కువ భూభాగంలో తక్కువ జనాభా నివసిస్తుంటే అక్కడ జనసాంద్రత తక్కువ ఉంటుంది. ఈ అంశాలు అన్ని సముదాయాల్లో సంబంధాలను, సామాజిక పరస్పరతను, శ్రమవిభజనను, నివసించే తీరును, సామాజిక వైవిధ్యతను, సామాజిక నియంత్రణను ప్రభావితం చేస్తాయి. వీటి గురించి దిగువ తెలుసుకొందాము.

తక్కువ జనాభాగల గ్రామీణ సముదాయాల్లో ఎక్కువ ముఖాముఖి సామాజిక పరస్పరత, సన్నిహిత సంబంధాలు, పరస్పర ఆధారత కనిపిస్తుంది. దీనివల్ల ఒకరికొకరు అనే భావన, మనం అనే భావన ప్రాధమిక సమూహ సంబధాలకు (Primary group relation) దారితీస్తాయి. ఇవి వ్యవసాయ పర మనుగడ ద్వారా ' ఇంకా ధృడమవుతాయి. వారు ఉమ్మడి జీవన విధానం, నిరాడంబరజీవనం, ఒకే సాంస్కృతిక నమూనాలను, మానసిక లక్షణాలను కలిగి ఉంటారు. ఇవి అన్ని గ్రామీణ సముదాయానికి సాధర్మమైన స్వభావాన్ని కలుగచేస్తాయి.

తక్కువ జనాభా, వ్యవసాయంపై ఆధారపడటం, సాపేక్ష పృథక్కరణ వల్ల గ్రామిణ సముదాయంలో సభ్యులు కుటుంబంపై ఎక్కుగా ఆధారపడతారు. అంతేకాకుండా బంధుసమూహంపై ఆధారపడటం వారి సామాజిక నిర్మితి, బంధు సమూహాల మీద ఆధారపడటం, సాంప్రదాయపరంగా ఉండటం కాన వస్తుంది. వ్యవసాయం పై ఎక్కువగా ఆధారపడటం, చిన్న జనాభాగల గ్రామీణ సముదాయాల వల్ల, వృత్తి నిర్మితిలో అంతవైవిధ్యత ఉండదు. వృత్తిరీత్యా కొంతవైవిధ్యత ఉన్న, వృత్తులలో, వృత్తి ప్రకార్యాలలో ప్రత్యేకీకరణ కానరాదు. అందువల్ల సముదాయాలలో శ్రమ విభజన సామాన్యంగా ఉంటుంది. కుటుంబ, బందువర్గం పైన ఎక్కువ ఆధారపడటం కానవస్తుంది. అందువల్ల వ్యక్తి అభిరుచి కంటే సమాజ అభిరుచి మిన్న అని భావిస్తారు. వ్యక్తి సామాజిక నియంత్రణకు లోబడి మనుగడ సాగిస్తాడు. కట్టుబాట్లు, జానపద రీతులు అంటే గౌరవము ఎక్కువ. అంటే ఈ సమాజంలో యాంత్రిక సాదృశ్యత (Mechanical solidarity) ఎక్కువ.

సామాజిక విభేధీకరణ (Social differentiation) ఆరోపించిన విలువలు (Ascribed values), ఆరోపించిన ప్రేరకాల (Social factors) ల వల్ల అంటే లింగభేదము, వయస్సు, కులముల వల్ల కలుగుతుంది. పిన్నవయస్కులకు, ఆడవారికి అంత విలువ ఉండదు. సామాజిక స్తరీకరణ (Social stratification), శ్రేణి బద్ద (hierarchy) తపై ఆధారపడి ఉంటుంది. భారతదేశ గ్రామీణ సముదాయము శ్రేణిబద్ధమైన కులస్తరీకరణ (hierarchical caste stratification). పై నెలకొని ఉంటుంది. ఇది శుభ్రత, అశుభ్రత (Purity and Pollution) అనే భావనతో ముడిపడి ఉంది. స్తరీకరణలో కఠినత్వము ఉంటుంది. సామాజిక నిర్మతి స్తరాల మధ్య ఎక్కువగాను, కఠినంగాను ఉంటుంది. కొన్ని స్తరాలవారు కొన్ని ప్రాంతాలలో వేరు వేరుగా నివసించడం కానవస్తుంది.

గ్రామీణ సముదాయంలోని సభ్యులు బయటి సముదాయాలవారితో పరిమితమైన సామాజిక పరస్పరతను కలిగి ఉంటారు. వారి మధ్య మానవ సంబంధాలు వ్యక్తిగతమైనవి, అవివాదమైనవి, ఘర్షణ పూరితమైనవి ఎక్కువకాలం ఉండేవి అయి ఉంటాయి. వారి మధ్య ఉండేవి భోవోద్రేకత కలిగిన మానవ సంబంధాలు. గ్రామీణులు సామాజిక పరివర్తనకు సుముఖులు కారు, వార్డు ఆధునిక భావప్రసారానికి చేరువలో ఉండరు. ఎందువల్ల నంటే వారు పృథక్కరణ చెంది ఉండటం, తకువ సంబంధాలు కలిగి ఉండటం వల్ల గ్రామీణ సముదాయము సంప్రదాయాలు, విలువల ప్రభావంలో ఉంటాయి. అందువల్ల గ్రామీణ సముదాయంలో సామాజిక పరివర్తన పరిమితంగా, తక్కువగా జరుగుతుంది. గ్రామీణ సముదాయాలలో సాంస్కృతిక ప్రకటణలు (Cultural expression) సామాన్యంగా ఉంటాయి. ఉదాహరణకు జానపద పాటలు, జానపద నృత్యము. పరిమితమైన వృత్తి.. అనర్థత (Occupational diversification). ప్రత్యేకీకరణ ఉండటంవల్ల, గ్రామీణ ప్రాంతాలలో వృత్తి వైవర్థత, వృత్తి గతిశీలత (occupational mobilty) తగుమాత్రం గానే ఉంటుంది. కానీ, భౌగోళిక గతిశీలత (geographical mobility) 'అంటే వలస క్రమంగా గ్రామాలమధ్య, ప్రాంతాల మధ్య, గ్రామీణ – నగర ప్రాంతాల మధ్య ఉంటుంది.

## 2.3 నగర సముదాయము (Urban Community) :

జనాభా సంఖ్య, జనసాంద్రత, పరిసరాలు, సాంకేతిక, సామాజిక వ్యవస్థాపన దృష్ట్యా నగర సముదాయాలు గ్రామీణ సముదాయాల కంటే భిన్నము. జేమ్స్ ఎ. క్విన్ (James A. Qulnn) ప్రకారం 'నగరం ప్రత్యేకీకరణ కేంద్రం, వ్యవసాయేతర వృత్తులుకల జనాభాల సమీకరణ'. హోవార్డ్ వూల్సన్ (Howard Woolston) నగరాన్ని 'ఒక నిర్ణీత

భౌగోళిక ప్రాంతం, దానిలో ఎక్కువ స్థిర జనాభాతో, వారికి ఉమ్మడి అవశ్యకతలు, సంస్థలు ఉండి, చట్టబద్ధమైన స్థానిక ప్రభుత్వ పరిధిలో ఉంటుంది" అని నిర్వచించినాడు. భారతదేశంలో జనాభా సంబంధ (demographic), ఆర్థిక లక్షణాలు నగరాన్ని గాని, పట్టణాన్నిగాని నిర్వచించడానికి ముఖ్యం. భారత జనాభా సేకరణ (Census) విభాగం నగర ప్రాంతాలను దిగువ విధంగా నిర్వచించినారు :

(ఎ) మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ప్రాంతం, నోటిఫైయిడ్ ప్రాంతం, కంటోన్ మెంట్ బోర్డ్ లలో ఏదైనా

(బి) ఏదైనా ఈ క్రింది ప్రమాణాలకు అనుగుణమైన ప్రాంతం :

1. కనీసం 5000 జనాభా
2. జనసాంద్రత ఒక చదరపు మైలుకు 1000 జనాభా
3. కనీసం 75 శాతం మగవారు వ్యవసాయేతర వృత్తులవారై ఉండటం.

భారతదేశంలో నగర ప్రాంతాలు ఒక లక్ష కన్నా తక్కువ ఉంటే వాటిని పట్టణాలని, లక్ష కంటే ఎక్కువ ఉంటే వాటిని నగరాలని వ్యవహరిస్తారు.

జనాభా సంఖ్య/ జనాభా సాంద్రత, వైవిధ్యత, నగర సముదాయాన్ని గుర్తించడానికి ఉపకరిస్తాయి. ఇవి గ్రామీణ సముదాయాల కంటే ఎంత తక్కువగా ఉంటే, అంత నగర సముదాయపు లక్షణాలు కలిగి వుంటాయి. నగర సముదాయాలు ఎక్కువ జనాభాతో, ఎక్కువ జనసాంద్రత కలిగి ఉంటాయి. ఆధునిక కాలంలో ఒక కోటి కంటే ఎక్కువ జనాభాగల నగరాలు ఉన్నాయి. హైదరాబాదులో జనసాంద్రత ఒక చదరపు మైలుకు 17,486 (1991 జనాభా లెక్కల ప్రకారం) గా వున్నది.

నగర సముదాయపు లక్షణాలను ఏ విధంగా వివిధ రచయితలు వివరించారో దిగువన తెలుసుకొందాం :

లూయిస్ వర్త్ (Louls Wirth) జనాభా సంఖ్య, నగర జనాభా వైవిధ్యతనుబట్టి నగర సముదాయపు లక్షణాలను గుర్తించవచ్చని తెలిపినాడు. అతని అభిప్రాయం ప్రకారం నగర సముదాయపు లక్షణాలు : గౌణ సమూహ సంబంధాలు (secondary group relations). సెగ్మెంటెడ్ (segmented role relationships) పాత్ర సంబంధాలు. అధునాతన సెగ్మెంటెడ్ (superficiality segmented) సామాజిక జీవనము, హేతుబద, ప్రణాళికా బద్ధ ప్రవర్తన, క్షీణించుచున్న కుటుంబ, బంధుత్వ సంబంధాలు కలిగి ఉండటం. అంతేకాకుండా నగర సముదాయాలు నగరీయత (Urbanism) ను సంతరించుకుంటాయని, అది జనాభా సంఖ్య, సాంద్రత, వైవిధ్యతలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

సొరొకిన్ / జిమ్మర్మన్ అభిప్రాయం ఎక్కువస్థాయిలో సంబంధాలు (contacts), తక్కువస్థాయిలో సన్నిహిత సంబంధాలు, ఎక్కువగా అవ్యక్తిగత, పై పై సంబంధాలు కలిగి ఉంటాయి. జార్జ్ సిమ్మెల్ (Georg Simmel) నగర సముదాయాల మానసిక లక్షణాలను పేర్కొన్నాడు. అతని అభిప్రాయం ప్రకారం నగర సముదాయపు సామాజిక నిర్మితి 'అభిరుచి నమూహాలు (Interest groups) సామాజిక వలయాల (social circles) లలో సంబంధాలపై ఆధారపడి

వుంటుంది. నగర సముదాయాలలో సంక్లిష్టత, వైవిధ్యత ఎక్కువ. వ్యక్తుల సామాజిక సంపర్కాలలో లోతు లేకపోవడం, అవి వ్యక్తుల అభిరుచుల మధ్య ఎక్కువ ఉండటం కానవస్తుంది. అంతేకాకుండా నగర వ్యక్తి స్వేచ్ఛగా ప్రవర్తించటం, తక్కువ నియంత్రణతో, వ్యక్తిగత భావనలతో, నియతతో, తక్కువ సానుభూతితో, ఆచార వ్యవహారాలపట్ల తక్కువగా బద్ధుడై ఉంటాడు.

మెకైవర్ / పేజ్ (Maclver and Page) నగర సముదాయాలు వృత్తి ప్రత్యేకీకరణను పోటీ తత్వాన్ని కల్గివుంటాయన్నారు. ఈ పోటీ తత్వం మార్కెట్ పరిధి. అధిక సామాజిక గతి శీలత, అవకాశం, వ్యక్తి గత భావనలపై ఆధారపడతాయని తెలిపారు. వ్యక్తి అతని అభిరుచిని బట్టి సామాజిక సంబంధాలు ఏర్పరచుకొంటాడు. సముదాయ భావన తక్కువ. నగర సముదాయాలలో ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతాలుగా అంటే పారిశ్రామిక, మార్కెట్, నివాస ప్రాంతాలను గుర్తించవచ్చు. నగరీకుల సాంస్కృతిక ప్రవృత్తులు ఆధునికంగాను, ప్రత్యేకంగాను ఉంటాయి.

గ్రామీణ, నగర సముదాయాల మధ్య తేడాలు సాపేక్షమైనవి. తులనాత్మకత కష్టం. ఎందువల్ల నంటే వాటి మధ్య తేడాలు జనాభా సంఖ్య, సాంద్రత, వైవిధ్యతలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి గ్రామీణ, నగర సమాజాలలో క్రమంగా వస్తున్న మార్పుల దృష్ట్యా కూడా వాటి మధ్య తేడాలను గుర్తించటం కష్టం. అందులోను ఇటీవలి ప్రపంచీకరణం (Globalisation). ప్రసారమాధ్యమాల్లో సాంకేతిక అభివృద్ధి (Technological advancement), మార్కెట్ ఏకీకరణ. వైవిధ్యమైన పరిసరాలు, గ్రామీణ, నగర తేడాలను గుర్తించటం మరింతగా క్లిష్టంచేస్తున్నాయి.

ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకొని, గ్రామీణ నగర సముదాయాల మధ్య కొన్ని లక్షణాల ఆధారంగా తులనాత్మకతను వివరించవచ్చు.

## 2.4 గ్రామీణ – నగర సముదాయాల మధ్య తేడాలు :

**(Differences between Rural – Urban Communities)** :

సొరొకిన్, జిమ్మర్మన్, మెకైవర్ మరియు పేజ్, లూయిస్ వర్త్, జార్జ్ సిమ్మెల్ ల రచనలను ఆధారం చేసుకొని, గ్రామీణ – నగర సముదాయాల మధ్య తేడాలను పట్టికలో పొందు పరచడమైనది.

గ్రామీణ – నగర సముదాయాల తులనాత్మకత

| చరము / లక్షణము | గ్రామీణ సముదాయము | నగర సముదాయము |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. సముదాయ సంఖ్య | గ్రామీణ సముదాయాలు చిన్న సముదాయాలు. భారతదేశంలోని అనేక గ్రామాలలో జనాభా 1,000 కంటే తక్కువ. | నగర సముదాయాల సంఖ్య పెద్దవి. నగరాలకు, వాటి సంఖ్యకు ధనాత్మక సహసంబంధం (Positive correlated) ఉంటుంది. ఎక్కువ పట్టణాలలో జనాభా 5,000 కంటే ఎక్కువ. |

| | | |
|---|---|---|
| 2. జనాభా సాంద్రత | గ్రామీణ సముదాయాలల, జనసాంద్రత నగర సముదాయాల కంటే తక్కువ (భౌగోళిక వ్యాప్తిని బట్టి). | ఇది గ్రామీణ సముదాయాల కంటే ఎక్కువ. జనసాంద్రతకు, నగరీకులకు ధనాత్మక సంబంధిత ఉంటుంది. జనసాంద్రత 1 చదరపు కిలో – మీటరుకు 400గా నగరప్రాంతాన్ని గుర్తించినారు. హైదరాబాదు నగరంలోజనసాంధ్రత (1991) ప్రకారం ఒక చ.కి.మీ. కు 17,486. |
| 3. జనాభా వైవిధ్యత | గ్రామీణ సముదాయాల సంస్కృతి, నివాసరీత్రి,మానసికతల పరంగా సాధర్మత ఎక్కువ. | జాతి, నరవర్గం, ప్రాంతీయత, భాష, వృత్తి ప్రత్యేకీకరణ ద్వారా వైధర్మత ఎక్కువ. నగరీకులకు, వైధర్మతకు ధనాత్మక సహ సంబంధం ఉంటుంది. |
| 4. పరిసరము | మానవ సామాజిక (Anthropo- social) పరిసరాలు కంటే ప్రకృతి ఆధిక్యం ఎక్కువ. ప్రకృతితో నేరుగా సంబంధం. | ప్రకృతితో పృథక్కరణ. మానవ కల్పిత పరిసరాల ప్రభావము ఎక్కువ. |
| 5. వృత్తి | వ్యవసాయదారులు వారి కుటుంబాల వరకు వ్యవసాయపర క్రియాశీలతలు వృత్తి వైవిధ్యతలు తక్కువ. వృత్తులు ప్రకృతితో ముడిపడి ఉంటాయి. వృత్తి ప్రత్యేకీకరణ తక్కువ. పోటీ తక్కువ. | ఎక్కువ వృత్తి ప్రత్యేకీకరణ. పోటీ ప్రాధాన్యం, వ్యవసాయేతర వృత్తుల ప్రాధాన్యత. సంక్లిష్ట, వైవిధ్య వృత్తులు (ముఖ్యంగా ఉత్పాదకత, వ్యాపారము, వాణిజ్యం, భావప్రసారాలు, సేవలు, మేనేజీరియల్, యాంత్రిక రంగాలలో) |
| 6. శ్రమ విభజన– ప్రత్యేకీకరణ ఐకృత | సామాన్యమైన శ్రమ విభజన తక్కువ. ప్రత్యేకీకరణ. యాంత్రిక సంఘీ భావం(Mechanical solidarity) తక్కువగా పరస్పర ఆధారం | సంక్లిష్ట శ్రమ విభజన, ఎక్కువ ప్రత్యేకీకరణ. జైవిక సంఘీభావం (Orgnic solidarity) ఎక్కువ పరస్పర ఆధారం. |
| 7. సామాజిక నిర్మితి వ్యవస్థాపన | ప్రాథమిక అవసరాలను తీర్చుకోవటంలో ప్రధాన సంస్థల పాత్ర ఎక్కువ, సామాజిక నిర్మితి బంధుత్వ సమూహాలపై ఆధారపడి ఉంటుంది. కుటుంబ వ్యవస్థ ఆధిక్యత, స్వయంప్రతిపత్తి కల్గివుంటుంది. | సామాజిక అవసరాలను తీర్చుకోవడానికి ఎక్కువ ప్రత్యేక సంస్థలు, సమితులు, ఏజన్సీలు వుంటాయి. సామాజిక నిర్మితి, అభిరుచి సమూహాలతో ఏర్పడతాయి. ప్రధాన సంస్థల ప్రాముఖ్యత తగ్గుదల. |
| 8. సామాజిక సంబంధాలు, సముదాయ భావన | ప్రాథమిక సమూహాలతో ముఖాముఖి సన్నిహిత సంబంధాలు కలిగి ఉంటుంది. బలంగా మనం అనే భావన, | తక్కువ సన్నిహిత, ముఖాముఖి సంబంధాలు, మనం అనే భావన లోపిస్తుంది. విడివిడిగా పాత్ర |

| | | |
|---|---|---|
| | పాత్రసంబంధాలు, పరస్పర సామాజిక సంబంధాలు. | సంబంధాలు కృత్రిమమైన సంబంధాలు. |
| 9. సామాజిక విభేదీకరణ స్తరీకరణ | సామాజిక విభేదీకరణ ఆరోపించిన. విలువలపై, సామాజిక స్తరీకరణ శ్రేణోబద్ధత పై ఆధారపడి వుంటాయి. భారతదేశంలో కులవ్యవస్థ పై ఆధారపడి వుంటుంది. సామాజిక దూరం వుంటుంది. స్తరాలవారిగా వివిధ పర్యావరణ ప్రాంతాలలో నివాసముంటారు. | సామాజిక విభేదీకరణ స్థానం సాధించడం ద్వారా ఏర్పడుతుంది. సామాజిక స్తరీకణ కులము, వర్గములద్వారా ఏర్పడుతుంది. ప్రాంతాల మధ్య తేడాలు మార్కెట్ ప్రాంతం, నివాస ప్రాంతం, పారిశ్రామిక ప్రాంతాలపై ఆధారపడతాయి. ఎక్కువ సంపర్కాలు, ఎక్కువ. |
| 10. వ్యవస్థ పరస్పరత | తక్కువ సంపర్కాలు. తక్కువ ప్రాంతాలలో పరస్పర సంబంధాలు స్థిరమైన ప్రాథమిక సంపర్కాలకు ప్రాధాన్యత. నిరాడంబరత, అనియత సంబంధాలు. | ప్రాంతాలలో పరస్పరత, గౌణ సంపర్కాల ప్రాధాన్యత, నియత సంబంధాలు, సంబంధాలలో సంక్లిష్టత వ్యక్తి ప్రయోజనాలకు ప్రాధాన్యత, హేతుబద్ధ ప్రవర్తన, కృత్రిమ ప్రవర్తన. |
| 11. సామాజిక గతిశీలత | ప్రాంతీయ, వృత్తిపర గతిశీలత తక్కువ. ఎక్కువ నగరీయత, గతిశీలత. గతిశీలతలో ఆరోపించిన విలువలకు ప్రాధాన్యత. | ఎక్కువ నగరీయత, గతిశీలత, వీటి రెండింటికి ధనాత్మక సంబంధం. సామాజిక గతిశీలత సాధించిన విలువలపై ఆధారపడి ఉండటం, సామాజిక గతిశీలతకు ఎక్కువ అవకాశాలు. |
| 12. సామాజిక నియంత్రణ | అనియత సామాజిక నియంత్రణ తక్కువ ఆర్భాటంతో ఎక్కువ ఫలితాలు. సమాజ నియంత్రణ సామూహిక బాధ్యత. సమూహము సముదాయపు విలువలకు, కట్టుబాట్లకు ప్రాధాన్యత ఇవ్వడం. తక్కువగా విచలిత (deviaton) ప్రవర్తన. | సామాజిక నియంత్రణ నియత ఏజన్సీల ద్వారా అంటే న్యాయ– స్థానాలు, పోలీసు, కట్టుబాట్ల విషయంలో ఎక్కువ విచలన. సమూహం, కుటుంబ సామాజిక నియంత్రణలో తక్కువ పాత్ర. సామాజిక నియంత్రణలో అనియత. |
| 13. సామాజిక విలువలు | సముదాయ కార్య కలాపాలలో కుటుంబం, వివాహం, మతపరమైన ఆచారాలలోను సాంప్రదాయక విలువలకు గౌరవం. | బహిరంగ జీవనంలో ఎక్కువగా ఆధునిక లౌకిక విలువలు ఓర్పు, కుటుంబ స్థాయిలో · సాంప్రదాయక విలువలకు ప్రాధాన్యత. |
| 14. నాయకత్వం | ముతాతగాదాలు, ఆధిపత్య కులాల నాయకత్వం. | ప్రజాస్వామ్య, లౌకిక నాయకత్వం. |
| 15. సాంస్కృతిక | జానపద రీతులకు అనుగుణంగా | సంక్లిష్ట, అధునాతన, నవ్య సాంస్కృతిక |

| | | |
|---|---|---|
| వ్యక్తీకరణ | సామాన్య, సాంస్కృతిక వ్యక్తీకరణ. | వ్యక్తీకరణ. |
| 16. సామాజిక పరివర్తన. | సామాజిక పరివర్తనకు ఆసక్తి తక్కువ. సాంప్రదాయ విలువలపై ఓర్పు, గౌరవము. | సామాజిక పరివర్తనకు సుముఖత. క్రొత్త పోకడలకు సుముఖత. |

## 2.5 గ్రామీణ – నగర సాతత్యత (Rural – Urban Continuum) :

రాబర్ట్ రెడ్ ఫీల్డ్ గ్రంథం 'ది ఫోక్ కల్చర్ ఆఫ్ యుకటాన్' (The Folk Culture of Yucatan) లో సైద్ధాంతిక పరంగా 'జానపద – గ్రామీణ నగర సాతత్యత'(Folk – rural urban continuum) ను ప్రతిపాదించారు. జానపద– గ్రామీణ – నగర సాతత్యతను పరిణామ మార్పుల దృష్ట్యా చిన్న సముదాయాలు (little community) విస్తృతమైన నగర లౌకిక సమాజంగా (Larger urban secular society) మార్పుచెందుతాయో తెలిపాడు. అతడు మూడు ప్రధాన శ్రేణులు (three major categories) మార్పు ప్రక్రియను విశదీకరించడానికి తోడ్పడతాయని తెలిపాడు.

ఎ. సామాజిక అవ్యవస్థాపన (Social disorganization) ఎక్కువ అవటం.

బి. లౌకీకరణం (Secularization) ఎక్కువ అవడం.

సి. వ్యక్తీకరణ (Individualization) ఎక్కువ అవటం.

రెడ్ ఫీల్డ్ ప్రతిపాదన "జానపద గ్రామీణ నగర సాతత్యత' ముఖ్యమైనది. ఎందుకంటే అది గ్రామం, నగరం సమానంతర వ్యవస్థలు (Parallel systems) అనే భావనకు విభిన్నమైంది. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్న నగరీకరణ ప్రక్రియ, చిన్న ప్రాంతాలలో ఆధునికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందిన పరిశ్రమలను నెలకొల్పడం వల్ల, నగర లక్షణాల వ్యాప్తి వల్ల, గ్రామాలకు నగరాలకు మధ్య వ్యత్యాసాలు తగ్గుతున్నాయి. సాంస్కృతిక, చారిత్రక లక్షణాలను ప్రక్కకు పెడితే, జనాభా సంఖ్య, జనసాంద్రత ప్రాధాన్యంగా ఈ ప్రతిపాదన ఎక్కువ ఉపయోగకారిగా ఉంటుంది.

## 2.6 సారాంశం :

ఒక పొందిక (Coherence)తో సామాజిక జీవనం చేస్తున్నవే సముదాయాలు. సముదాయానికి మూలం – స్థానికత, సముదాయ భావన, సముదాయాలను గ్రామీణ నగర సముదాయాలుగా వర్గీకరించవచ్చు. ఈ సముదాయ లక్షణాలు జనాభా సంఖ్య, జనసాంద్రత, సామాజిక వైవిధ్యత, పరిసరాల వల్ల ప్రభావితమవుతాయి. గ్రామం, నగరం సమాంతర వ్యవస్థలున్న భావనకు వ్యతిరేకంగా రాబర్టెడ్ ఫీల్డ్ జానపద గ్రామీణ నగర సాతత్యత అనే భావన ప్రతిపాదించినారు. పరిణామ మార్పుల వల్ల చిన్న సముదాయాలు/ ఏవిధంగా విస్తృత, లౌకిక నగర సమాజాలుగా మార్పు చెందుతాయో ఈ ప్రతిపాధన తెలుసుకోవచ్చు.

## 2.7 ముఖ్య పదకోశం :

**సముదాయము (Community) :**

ఒక నిర్ణీత ప్రాంతంలో కలసి నివసించే జన సమూహము.

**సాధర్మత (Homogeneity) :**

సమాజంలోని జీవన విధానంలో సారుప్యత ఉండటం.

**వైధర్మత (Heterogeneity) :**

సమాజంలోని జీవన విధానంలో వైవిధ్యత ఉండటం.

**గ్రామీణ (Rural) :**

చిన్న నివాస ప్రాంతాలైన గ్రామాలకు సంబంధించినది.

**నగర (Urban) :**

పెద్ద నివాస ప్రాంతాలైన పట్టణాలకు, నగరాలకు సంబంధించినది.

**సముదాయభావన (Community sentiment) :**

ఒక నిర్ణీత స్థానిక ప్రాంతంలో (సముదాయం) నివశిస్తూ, వారి మధ్య మనము అనే భావన ఉండటం.

**శ్రమ విభజన (Division of labour) :**

లింగభేదము, వయస్సు, కొన్ని ఇతర ప్రమాణాల దృష్ట్యా సమాజ గుర్తింపుతో ఏర్పడ్డ పని విభజన.

**వ్యక్తిత్వం (Individualism) :**

వ్యక్తి తనకు లభించేటట్లు వ్యవహరించడం.

**ప్రత్యేకీకరణం (Specialization) :**

వృత్తి నైపుణ్యత ద్వారా అలవరచుకొన్నది.

**సామాజిక గతిశీలత (Social mobillity) :**

సమాజంలో ఉన్నత, నిమ్న స్థాయికి ఎదగడంగాని, తగ్గడంగాని జరిగే ప్రక్రియ.

## 2.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. గ్రామీణ – నగర సముదాయాల మధ్య తేడాలను వివరించండి.
2. నగర ప్రాంతాలను నిర్వచించి, నగర సముదాయపు లక్షణాలను వివరించుము.
3. గ్రామీణ – నగర పాతత్యత పై క్లుప్తమైన వివరణ ఇమ్ము.

## 2.9 ఉపయుక్త గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1) | A.R Desai | : | Rural Sociology in India. |
| 2) | Andre Betelle | : | Agrarian Social structure. |
| 3) | J.B. Chitamber | : | Introductory Rural Sociology |
| 4) | Daniel Thorner | : | Agrarian Prospects in India. |
| 5) | S.L. Doshi & P.C. Jain | : | Rural Sociology |
| 6) | M.S.A Rao | : | Urban Sociology in India. |
| 7) | Egnon E. Bergal | : | Urban Sociology |
| 8) | Roy Turner | : | India's Urban Future. |
| 9) | P.C. Joshi | : | Land Reforms in India : Trends and Prospects. |
| 10) | Thakur R.N | : | Slums and Social System |
| 11) | Venkata Rayappa K.N | : | Slums – A Study in Urban Problems. |

# పాఠం – 3
# భారతదేశ గ్రామాల జనాభా సంబంధ స్వరూపాలు, ఆవరణ సంబంధ రకాలు

**ఉద్దేశాలు :**

ఈ పాఠ్యాంశ ఉద్దేశాలు ఏమంటే భారతదేశ గ్రామీణులకు సంబంధించిన జనాభా సంబంధ స్వరూపాలను, వివిధ రకాల గ్రామాలను వివరించడమే.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

3.1 పరిచయం

3.2 భారతదేశ గ్రామాల జనాభా సంబంధ స్వరూపాలు

3.3 జనాభా సంఖ్య (Size of Population)

3.4 జనాభావిస్తరణ (Distribution of Population)

3.5 గ్రామీణ జనాభా నిర్మితి (Structure of Rural Population)

3.5.1 వయః విభజన (Age Composition)

3.5.2 వృత్తి నిర్మితి (Occupational Structure)

3.6 జనాభా లక్షణాలు (Population characteristics)

3.7 ఆవరణ సంబంధిత గ్రామాల రకాలు (Ecological forms of villages)

3.8 ముగింపు

3.9 సారాంశం

3.10 ముఖ్య పదకోశం

3.11 స్వీయ అంచనా ప్రశ్నలు

3.12 ఉపయుక్త గ్రంథాలు

## 3.1 పరిచయం :

భారతదేశము విశాలమైనది. జనాభా కూడా ఎక్కువే. అంతేకాకుండా జనాభా దేశ వ్యాప్తంగా పంపిణీ (Staggering) అయ్యింది. అందులో ఎక్కువ జనాభా చిన్న చిన్న నివాస ప్రాంతాలలో అంటే గ్రామాలలో

నివశిస్తూ, వ్యవసాయం, దాని సంబంధిత వృత్తులలో జీవిస్తున్నారు. ప్రాంతీయ వ్యత్యాసాలు, పెరుగుదల, విస్తరణ, జనాభా లక్షణాలు చాల అపూర్వ (unique) మైనవి. అందువల్ల వీటికి సంబంధించిన జనాభా సంబంధ స్వరూపాలు, వివిధ రకాల నివాసప్రాంతాల పరిజ్ఞానం, భారతదేశ గ్రామీణ వాస్తవాలను, గ్రామీణ సమాజాన్ని అవగాహన చేసుకోవడం అవసరము. ఈ పరిజ్ఞానాన్ని దిగువ పేజీలలో వివరించడమైనది.

## 3.2 భారతదేశ గ్రామాల జనాభా సంబంధ స్వరూపాలు :

**(Demographic features of villages in India) :**

జనాభా సంబంధిత స్వరూపాలు కాలక్రమేణా జనాభా సంఖ్య, విస్తరణ, నిర్మితి, దాని లక్షణాలు గుర్తించవచ్చు. జనాభా సంఖ్య గురించిన వివరాలు జనాభా లెక్కల విభాగము (Census) నుండి పొందవచ్చు. జాతీయ– ప్రతిచయన సర్వే (National Sample Survey– NSS) లలో కూడ కొన్ని జనాభా సంబంధ –నిషయాలు సేకరించవచ్చు. దిగువ పేజీలలో భారతదేశ గ్రామీణ జనాభా యొక్క జనాభా సంబంధ అంశాలను వివరించడమైనది.

## 3.3 జనాభా సంఖ్య (Size of Population) :

20వ శతాబ్దపు ఆరంభం నాటికి విభజనకాని భారతదేశం బ్రిటీష్ పాలనలో ఉండేది. ! భారతదేశం 20వ శతాబ్ధం మధ్య కాలానికి స్వాతంత్ర్యం పొందింది. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి జనాభా లెక్కల సేకరణ 1957వ సంవత్సరంలో జరిగింది. భారతదేశం స్వాతంత్ర్యం పొందటంతో, పెద్దసంఖ్యలో భారతదేశంలోనికి, బయటకు వలస (Migratic ) జరిగింది.

1951వ జనాభా లెక్కల ప్రకారం భారతదేశపు మొత్తం జనాభా 36, 10,88,090. దీనిలో 82.5 శాతం గ్రామీణ జనాభా. గ్రామీణ జనాభా శాతం క్రమేణా తగ్గుతూ వస్తోంది. 1991వ సంవత్సరం నాటికి 72.5 శాతానికి తగ్గింది.

సాపేక్ష సంఖ్య ప్రకారం, గ్రామీణ జనాభా 1951వ సంవత్సరంలో 299 మిలియన్లు ఉండగా, ఇది 1991వ సంవత్సరానికల్లా 6.7 మిలియన్లకు పెరిగింది. దీన్ని బట్టి భారతదేశం ప్రముఖంగా గ్రామీణం (Rural) అని చెప్పవచ్చు.

## 3.4 జనాభావిస్తరణ (Distribution of Population) :

గ్రామీణ భారత జనాభా వివిధ గ్రామాల్లో నివసిస్తూ ఉన్నారు. వీరు ఉండే గ్రామీణ జనాభా శాతం వివిధ రాష్ట్రాలలో వివిధ విధాలుగా ఉంటుంది.

భారత గ్రామీణ జనాభా 5,80,779 నివాస ప్రాంతాలలో లేదా గ్రామాలలో నివసిస్తున్నారు. వీటిలో అధికంగా 67.17 శాతం 1,000 మంది కంటే తక్కువ ఉన్న గ్రామాలలో ఉన్నారు. వీటిని చిన్నగ్రామాలుగా వ్యవహరిస్తారు. గ్రామీణ జనాభాలలో 26.22 శాతం మంది ప్రజలు ఇటువంటి చిన్న గ్రామాలలో ఉన్నారు. ఈ మధ్య కాలంలో చిన్న గ్రామాల సంఖ్య తగ్గుముఖం పట్టి, మధ్య తరహా, పెద్ద తరహా గ్రామాలు ఎక్కువ అవుతున్నాయి. 55.54 శాతం

భారతదేశ గ్రామీణ జనాభా మధ్య తరహా (1000 నుండి 5000 వరకు) గ్రామాలలో నివసిస్తూ ఉన్నారు. ఇటువంటి గ్రామాలు మొత్తం గ్రామాల సంఖ్యలో సుమారు 30 శాతం ఉంటాయి.

ఇంకొక గ్రామీణ నివాసాల స్వరూపం ఏమిటంటే ప్రాంతీయ వివరణలు, వ్యత్యాసాలు చూపడం. 1981వ జనాభా లెక్కల ప్రకారం నివాసాలున్న గ్రామాలలో సగటు జనాభా 911. కేరళలో సగటు గ్రామ జనాభా 17,000. ఒరిస్సాలో ఈ సగటు జనాభా 500. చిన్నగ్రామాలు ఎక్కువగా ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్ లలో ఉన్నాయి. ఒరిస్సా, మధ్యప్రదేశ్లో 58 శాతం జనాభా చిన్న గ్రామాలలో (1,000 కంటే తక్కువ జనాభా) ఉన్నారు.

కొండ ప్రాంత రాష్ట్రాలలో (మిజోరామ్ తప్ప) 80 శాతం గ్రామీణ జనాభా ఉన్నది. గ్రామీణ జనాభా బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సాలలో 80శాతం కంటే ఎక్కువ. మిగతా రాష్ట్రాలలో అది తక్కువ.

పైన చెప్పిన స్వభావాలు జనాభా సంఖ్య, గ్రామీణ నివాసాల సంఖ్య. జనాభా విస్తరణ భారతదేశంలో అధిక జనాభా గ్రామాలలో నివసిస్తున్నానని తెలుపుతున్నాయి.

## 3.5 గ్రామీణ జనాభా నిర్మితి (Structure of Rural Population) :

గ్రామీణ జనాభా నిర్మితిని లింగభేధ విభజన (Sex composition), ప్రధాన పనివాళ్ళు, వృత్తి భాగస్వామ్యముల ఆధారంగా వివరించవచ్చు. లింగభేధ విభజన లింగభేధ నిష్పత్తి (Sex Ratio) తో తెలుసుకోవచ్చు. భారతదేశంలో లింగభేధ నిష్పత్తి 1000 మగవారికి ఎంతమంది ఆడవారు అనే ప్రమాణం పై ఉంటుంది. భారత గ్రామీణ జనాభాలో పురుష ఆధిక్యత కనిపిస్తుంది. ఇదే ప్రవృత్తి భారతదేశ మొత్తం జనాభాలోను కానవస్తుంది. 1991వ జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ భారతదేశ జనాభాలో 1000 మంది పురుషులకు 959 – స్త్రీలు ఉన్నారు. 1951 నుండి ఈ నిష్పత్తిలో తగ్గుదల కానవస్తోంది. ఆరోగ్య సౌకర్యాలు మెరుగు పడుతున్నప్పటికీ, ఆడవారి శాతం తగ్గుముఖం పట్టడం వారి పట్ల నిర్లక్షత, దోపిడీలకు అద్దం పడుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలోని తక్కువ లింగబేధ నిష్పత్తి దేశపు సగటు నిష్పత్తి తక్కువ. కాని కేరళలో అనుకూల లింగభేధ నిష్పత్తి (1981వ లెక్కల ప్రకారం 1000 కంటే మంది పురుషులకు 1034 స్త్రీలు) వున్నది.

### 3.5.1 వయః విభజన (Age Composition) :

గ్రామీణ జనాభా విభజన 0–14 సంవత్సరాలు, 15–59 సంవత్సరాలు, 60 సంవత్సరాల పైన అని

మూడు వయః సమూహాలుగా గుర్తించడం జరిగింది. దీనిలో గ్రామీణ జనాభాలో మొదటి వయః సమూహం 37.6 శాతం పిల్లలు. ఉత్పాదక స్థాయివారు, వయోజనులు 15–59 సంవత్సరాల వయః సమాజంలో ఉంటారు. వారిని గ్రామీణ జనాభాలో 55.4 శాతంగా గుర్తించినారు. అంటే గ్రామీణ భారతదేశ జనాభాలో ఎక్కువ మంది ఉత్పాదక స్థాయి వారు ఉన్నారని తెలుస్తున్నది.

### 3.5.2 వృత్తి నిర్మితి (Occupational Structure) :

గ్రామీణ భారతదేశంలో వృత్తి నిర్మితి చూస్తే ఎక్కువగా వ్యవసాయ పరంగా ఉంటుంది. వ్యవసాయ పర స్వభావం ప్రధాన పనివాళ్ళు, విస్తరణ ద్వారా తెలుస్తుంది. ప్రధాన పని వాళ్ళు అంటే సంవత్సరంలో 183 రోజులు పనిలో ఉండే వాళ్ళు అని అర్థము. 1991వ జనాభా లెక్కల ప్రకారం 297 మిలియన్ల పనివాళ్ళు ఉన్నారని తెలుస్తోంది. వారిని మొత్తం పవి వాళ్ళలో 44.9 శాతంగా గుర్తించవచ్చు. జనాభాలో 1993-94 సంవత్సరంలో 44.9 శాతం కూలీలు .

గ్రామీణ భారతదేశంలో 297 మిలియన్ల ప్రధాన పనివాళ్ళలో వ్యవసాయదారులు 48.39 శాతం, 31.64 శాతం వ్యవసాయ కూలీలు మొత్తం 80.03 శాతం ప్రధాన పనివాళ్ళు వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలుగాను ఉన్నారు. 5.72 శాతం ప్రధాన పనివాళ్ళు నిర్మాణ తయారీ (Manufacturing and Processing) రంగాలలోను, గృహోపకర పరిశ్రమలలోను ఉన్నారు.

## 3.6 జనాభా లక్షణాలు (Population characteristics) :

గ్రామీణ జనాభాలోని జననరేటు, మరణరేటు (Birth and death rates) లు జాతీయ రేట్ (National rates)ల కంటే ఎక్కువ. ఉదాహరణకు 1993 లో జననరేట్ 30.4, మరణ రేట్ 10.6 శాతం, శిశుమరణాల రేట్ (Infant mortality rate) 82. జనన, మరణ రేట్లు 1000 మందిలో జననాలు, మరణాలను బట్టి గుర్తిస్తారు. శిశు మరణాలరేట్ అంటే 1000 మంది శిశువుల్లో మరణాల సంఖ్యను సూచిస్తుంది. ఇటీవలి కాలంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ఈ రేట్లు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఉదాహరణకు 1996వ సంవత్సరంలో ముడి జనన, మరణ రేట్లు, శిశుమరణ రేట్లు 29.3, 9.7, 1.78 కు తగ్గాయి. ఈ ధోరణులవల్ల సగటు జీవితకాలం (Expectation of life) పెరుగుతోంది. ఉదాహరణకు అది 1981 - 91లో 58.6 సం॥రాలు ఉండగా క్రమేణా 63 సం॥రాలకు పెరిగింది. స్త్రీలలో ఆయుష్కాలం 65.27 సం॥రాలు (1996-2001 నాటికి), పురుషులలో 62.3 సం॥రాలుగా ఉంది.

పై గణాంకాలను బట్టి గ్రామీణ స్త్రీల స్థితి బాగుపడిందని కాదు. ఇప్పటికీ గ్రామీణ స్త్రీలలో ప్రజనన సూచికలు (Fertility indicators) కొంత ఆందోళనకరంగానే ఉన్నాయి. ప్రజనన సూచికలు అంటే సాధారణ ప్రజననరేట్ (General fertility rate), స్థూల పునరుత్పాదక రేట్ (Gross reproduction rate), ఆదువారి ప్రభావిత వివాహ మధ్యమ వయస్సు (Mean age of effective marriage for females) జాతీయ సూచికల కంటే ఎక్కువ సూచిస్తాయి. ఈ విషయాలన్ని పట్టిక రూపంలో పొందు పరచడమైనది.

| ప్రజనన సూచికలు | సంవత్సరము | ప్రమాణాలు | గ్రామీణ | నగర | భారతదేశం మొత్తం |
|---|---|---|---|---|---|
| సామాన్య ప్రజనన రేటు | 1991 | ఒక సంవత్సరంలో 1000 మంది స్త్రీలలోజీవపుట్టుకలు | 127.2 | 93.3 | 119.2 |
| మొత్తం ప్రజనన రేట్ | 1991 | స్త్రీలలో సగటు సంతతి | 3.9 | 2.7 | 3.6 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్థూల పునరుత్పాదన రేటు | 1991 | స్త్రీలలో సగటు ఆడపుట్టుకలు | 1.9 | 1.3 | 1.7 |
| ఆడవారి ప్రభావిత వివాహ మధ్యమ వయస్సు | 1993 | సంవత్సరాలు | 19.3 | 20.2 | 19.5 |

జనన మరణ రేట్లు

| సూచికలు | సంవత్సరము | ప్రమాణాలు | గ్రామీణ | నగర | భారతదేశం మొత్తం |
|---|---|---|---|---|---|
| ముడిజన | 1996 | సంవత్సరంలో | 29.3 | 21.4 | 27.4 |
| ప్రజనన రేటు | | 1000 మంది జనాభాలో పుట్టుకలు | | | |
| ముడి మరణ రేట్ | 1996 | సంవత్సరంలో 1000 జనాభాలో మరణాలు | 9.7 | 6.5 | 8.9 |
| శిశు మర్త్యత్వ రేటు | 1996 | 1000 మందికి జీవపుట్టుకలు | 78 | 46 | 72 |

తక్కువ అక్షరాస్యత రేట్ (Poor literacy rates), అధిక దారిద్ర్యం, ఎక్కువ కుటుంబ సంఖ్య గ్రామీణ జనాభా లక్షణాలుగా వున్నాయి. భారతదేశ గ్రామీణ జనాభాలో (0 సం॥ రాల నుండి 7 సం॥ రాల వయస్సు వారిని మినహాయిస్తే) అక్షరాస్యత రేట్ 44.69 (1991). ఇది భారతదేశ మొత్తం సంఖ్యలతో (52.21) పోలిస్తే తక్కువ. ఈ పరిస్థితి గ్రామీణ స్త్రీలలో చాలా విచారంగా ఉంది. జాతీయ స్థాయిలో కూడ ఇదే పరిస్థితి ఉంది. దారిద్ర్య స్థితి (Poverty)::: అంటే దారిద్రరేఖ కంటే దిగువ ఉన్నవారు గ్రామీత ప్రాంతాలలో ఎక్కువ. 1993-94లో ఇది గ్రామీణ స్థాయిలో 37.3 శాతం, నగర స్థాయిలో 32.4 శాతం, భారతదేశం మొత్తానికి 36 శాతం ఉంది. 2001-02 సంవత్సరానికి ప్లానింగ్ కమీషన్ (Planning commission) వారు ఊహించిన మదింపు (Estimated) లెక్కల ప్రకారం ఇది తగ్గుతుందని అంచనా. 2001-2002 నాటికి మదించిన లెక్కలు క్రింద ఇవ్వబడినాయి :

దారిద్ర్య రేటుకుదిగువ ఉండే జనాభా

| గ్రామీణ | నగర | భారతదేశపు మొత్తానికి |
|---|---|---|
| 18.6 | 16.5 | 18.00 |

## 3.7 ఆవరణ సంబంధిత గ్రామాల రకాలు (Ecological forms of villages) :

ఇంతకు ముందు పేజీలలో ఎక్కువ మంది భారతీయులు చిన్న నివాసప్రాంతాలలో అంటే గ్రామాలలో నివసిస్తున్నారని తెలుసుకొన్నాము. భారతదేశ గ్రామాలు జనాభా 'సంఖ్యలోనే కాకుండా, నిర్మితి రూపం లోను, భౌతిక రూపంలోను, ప్రజల వృత్తి, కులంలోను భౌతిక రూపంలోను, విచరణ (variation) చూపుతున్నాయి. ఈ విచరణల దృష్ట్యా సమాజశాస్త్రజ్ఞులు గ్రామాలను దిగువ తెలిపిన లక్షణాలతో వర్గీకరించినారు.

1. జనాభా సంఖ్య
2. నిర్మితి రూపం
3. భౌతిక రూపం
4. సామాజిక – లక్షణాలు

భారతదేశంలో జనాభా సంఖ్యను బట్టి గ్రామాలను జనాభా సేకరణ విభాగము వారు ఈ విధంగా వర్గీకరణ చేసినారు.

1. 200 మంది కంటే తక్కువ ఉన్న గ్రామాలు
2. 200 నుండి 500 వరకు జనాభా ఉన్న గ్రామాలు
3. 500 నుండి 1000 వరకు జనాభా ఉన్న గ్రామాలు
4. 1000 నుండి 5000 వరకు జనాభా ఉన్న గ్రామాలు
5. 5000 నుండి 10000 వరకు జనాభా ఉన్న గ్రామాలు
6. 10000 మంది పై బడి జనాభా ఉన్న గ్రామాలు.

గ్రామాల వర్గీకరణ నిర్మితి రూపాల ప్రాతిపదికగా సమాజశాస్త్రజ్ఞులు – యస్.సి దూబె (Dube S.C). ఐరావతి కార్వే (ravathi Karve). యస్.సి. దూబె నిర్మితి పరంగా గ్రామాలను 3 రకాలుగా గుర్తించినారు. (1) ఏక నివాస ప్రాంత గ్రామాలు (Single settlement villages). (2) కేంద్ర నివాస ప్రాంతంగల గ్రామాలు (Nucleated villages), (3) విపేక్షిత గ్రామాలు (Dispersed villages). ఏక నివాస ప్రాంతంగల గ్రామాలలో, సముదాయము. ఒకే ఒక నివాస ప్రాంతంలో అందరూ నివసించడం జరుగుతుంది. కేంద్ర నివాస ప్రాంతంగల గ్రామాలలో, ఒక కేంద్రీకృత నివాస ప్రాంతానికి చుట్టూ అనేక శివారు (Satellite) నివాస ప్రాంతాలు ఉంటాయి. విపేక్షిత గ్రామాలలో అనేక విపేక్షిత ఇళ్ళు, పొలాలు కలసి ఉన్న నివాస ప్రాంతాలు ఒక దానికొకటి సంబంధ బాంధవ్యాలతో ఉంటాయి.

ఐరావతీ కార్వె కూడ యస్.సి. దూబె వలె మూడు రకాల గ్రామాలను గుర్తించినారు. కాని దూబెకు భిన్నంగా ఆమె (1) కేంద్రనివాస ప్రాంతంగల గ్రామాలు (2) విపేక్షిత గ్రామాలు (3) సరళరేఖలో ఉన్న గ్రామాలు (Linear villages) వుంటాయని అన్నారు. కేంద్రీకృత గ్రామాలలో, ఒక కేంద్రీకృత నివాస ప్రాంతం ఉండి దానికి చుట్టూ వ్యవసాయ భూములు ఉంటాయి. నివాస ప్రాంతం ప్రస్ఫుటంగా ఉంటుంది. కాని దాని సరిహద్దులు అంతనిర్ధిష్టత లేకుండా ఉంటాయి. ప్రక్క ప్రక్క గ్రామాల పొలాలు ఒకదానిలో మరొకటి కలసి ఉంటాయి. కొన్నిచోట్ల సరిహద్దులు కాలవ, వీరు, కొండ, రోడ్డు మొదలైన వాటితో నిర్ధిష్టతతో ఉంటాయి.

ఒక గ్రామంలో భావప్రసారము (Communication), ఇతర గ్రామాలతో భావప్రసారము కేంద్రీకృత

నివాస గ్రామాలలో ప్రస్ఫుటంగా కనబడుతుంది. ఒకే నివాస ప్రాంతంలోని రోడ్డు ప్రత్యేక మాటలతో ప్రకటితమవుతుంది ఒక నివాస ప్రాంతంలోని వివిధ రకాల రోడ్లకు వివిధ రకాలైన పేర్లుంటాయి. కుటుంబం, కులం మొదలైన సామాజిక నిర్మితి విషయ పరంగా ఈ పేర్లు ఉంటాయి. ఒక పెద్దనివాస ప్రాంతమైన గ్రామంలో, విభిన్న నివాస ప్రాంతాలను గుర్తించడానికి ఇవి దోహదపడతాయి. ఇటువంటి గ్రామాలలో రెండు రకాల రోడ్లు ఉంటాయి. ఒకటి గ్రామాన్ని ఇతర గ్రామాలతో కలిపే రోడ్లు. ఇది విభిన్న గ్రామాలకు భావప్రసారం కావడానికి తోడ్పడుతుంది. రెండవది అంతర్గత రోడ్డులు (Internal Roads) లేదా సందులు. ఇవి వివిధ నివాసాలను కలుపుతాయి. కేంద్రనివాస ప్రాంతం గల గ్రామాలు భారత దేశంలో ఎక్కువగా కానవస్తాయి.

విపేక్షిత గ్రామాలలో ఒక గుంపు (Cluster) గా రెండు, మూడు ఇళ్ళతో వారి వారి పొలాల మధ్య నిర్మించబడతాయి. ఈ ఇళ్ళవారు దగ్గర బంధువులై ఉంటారు. ఒక గుంపు : ఇళ్ళకు, మరొక ఇళ్ళ గుంపుకు దూరం వారివారి పొలాల ఆక్రమణ బట్టి ఉంటుంది. ఈరకం గ్రామాలలో నివాస ప్రాంతానికి, వ్యవసాయ భూములకు మధ్య తేడాలుండవు. ఇటువంటి గ్రామాలలో ఒక్కొక్కప్పుడు ఒక గ్రామానికి చెందిన గుంపు నివాసాల కంటే వేరొక గ్రామానికి చెందిన గుంపు నివాసాలకు చేరువలో ఉండవచ్చు. ఇటువంటి గ్రామాలలో అంతర్గత రోడ్లు ఉండవు. ఒక గుంపు నివాసానికి, ఇంకొక దానికి మధ్య కాలిబాటలే ఎక్కువగా ఉంటాయి. . ఇటువంటి గ్రామాలు కొండప్రాంతాలైన హిమాలయన్ జోన్, (Himalayan Zone) లోను, సత్పురా ప్రాంతంలోను, కొన్ని తీరప్రాంతాలలోను కానవస్తాయి.

సరళరేఖలో ఉన్న గ్రామాలు పశ్చిమ తీరంలోని కొంకన్ ప్రాంతంలో ఎక్కువ. ఇందులో రోడ్డుకు ఇరువైపులా ఇళ్ళు ఉంటాయి. ఫల వృక్షాలు, కొబ్బరితోటల మధ్య ఇళ్ళు రోడ్డుకు ఇరువైపులా ఉంటాయి. సహజమైన కాలువలు, ఏర్లు, గ్రామాలను వేరుపరుస్తాయి. ఇటువంటివి లేనప్పుడు వివిధ నివాస ప్రాంతాలను గుర్తించడం కొత్త వాళ్ళకు తెలియదు. ఇటువంటి గ్రామాలలో తోట సేద్యము, వ్యవసాయము ఉంటాయి. కొకావా, పోక, కొబ్బరి, తాటి, అరటి, పనస మొదలైన చెట్లు ఇళ్ళ పెరళ్ళలో, ఇళ్ళను ఆనుకొని ఉన్న తోటలలో ఉంటాయి. ఇటువంటి గ్రామాలలో కూడ నివాస ప్రాంతానికి, వ్యవసాయ ప్రాంతానికి తేడా తక్కువ.

ఒక గ్రామంలోని ముఖ్యమైన రోడ్డు ఇతర గ్రామాలను కలుపుకొంటూపోతుంది. పశ్చిమాన కేప్ కొమొరిన్ నుండి తిరువనంతపురం వరకు ఇటువంటి రోడ్లుకానవస్తాయి. నంది, త్యాగి (Nandi and Tyagi) భారత దేశంలోని గ్రామాలను వాటి భౌతిక రూపాలను బట్టి వర్గీకరించినారు. వాటి రూపాన్నిబట్టి, వాటిని (1) రూపంలేని గుంపుల (Shapeless clusters) గ్రామము, (2) సమాంతర గుంపుల (Linear clusters) గ్రామాలు, (3) చతురశ్ర లేదా దీర్ఘచతురస్ర (Square or Rectangular clusters) గ్రామాలు, పృథక్కరణతో ఉన్న ఇళ్ళు, పొలాలతో కలిసిన గ్రామాలు (Villages formed of Isolated homesteads). రూపం లేని గుంపు గ్రామాలలో విధులు గ్రామంలో భాగంగా రోడ్లు ఉండవు. ఇవి ఎక్కువగా విపేక్షిత గ్రామాలు. ఈ గ్రామాలలో వివిధ గుంపులుగా ఇళ్ళు నిర్మింపబడి ఉంటాయి. వీటిలో రోడ్లు క్రమ పద్ధతిలో వుండవు.

సమాంతర గుంపుల గ్రామాలలో, ఇళ్ళు ఒక క్రమంలో పెరడుతో ఉండి, ఇళ్ళకు రోడ్లు ఇరువైపులా ఉంటాయి. చతురశ్ర లేదా దీర్ఘచతురస్రాకార గ్రామాలలో, రోడ్లు సమాంతరంగా గాని, లంబకోణంలోగాని (Right angles) ఉండి ఇండ్లు గుంపుగా ఉంటాయి. పృథక్కరణతో ఉన్న ఇళ్ళు, పొలం కలసిన గ్రామాలలో, ఒక్కొక్క ఇళ్ళు, పొలం

కలిసిన ఇళ్ళను ఒక గుంపుగా భావించడం జరుగుతుంది. ఇవి పన్నులు, అద్దెలు వసూలు చేయడానికి గుర్తుగా. ఉపకరిస్తాయి.

గ్రామీణ నివాస ప్రాంతాలను వాటి సామాజిక లక్షణాలను బట్టి కూడ వర్గీకరించవచ్చు. సాధారణంగా చెప్పాలంటే భారతదేశ గ్రామము నివాసాల గుంపు. ప్రధాన నివాస కేంద్రము ఒక నివాసాల గుంపు. ఇవి ఎక్కువగా ప్రధాన నివాస ప్రాంతం దగ్గరలో ఉంటాయి. ప్రధాన నివాసప్రాంతంలో, గ్రామ పెద్ద, గ్రామంలోని ఉన్నత కులాలు, కళాకారులు, చేతిపని వారు ఒక్కొక్క క్రమంలో ఉంటారు. ఆశ్రిత నివాసాలలో ఒక పెద్ద భూస్వామి కుటుంబం, వారిపై ఆధారపడ్డ పొలం సేవకులు అయినా ఉండవచ్చు లేదా ఒకే కులంవారు గాని ఉండవచ్చు. దీనికి అనుగుణంగా గ్రామాలను కుల ప్రాతిప్రదికపై ఏక కుల గ్రామాలని (Uni caste villages), బహు కుల గ్రామాలని (Multicaste villages) విభజించవచ్చు గ్రామాలలో ఉండే కులాలు ఆయా గ్రామాల సంఖ్యను బట్టి గాని, భూయాజమాన్యం (Land ownership) పైన గానీ ఆధారపడి ఉంటుంది.

గ్రామంలో భూమి ఒక కుటుంబ పరిధిలోగాని, కొద్దిమంది పరిధిలోగాని ఉంటే, ఆ గ్రామంలో కౌలుదార్లు (Tenants), ఒకటి, రెండు చేతపని వారి కుటుంబాల, సేవకులవారితో కలసి ఉంటాయి. అట్లాకాకుండా భూమి అనేక కుటుంబాల వారి యాజమాన్యంలో ఉంటే, ఆ గ్రామం తప్పకుండా బహుకుల గ్రామం అవుతుంది. ఇందులో స్వంత సేద్యగాళ్ళు (Owner cultivations), కౌలుదార్లు, పంట వాటాదార్లు (Share croppers). పొలం పనివారు ఉంటారు. గ్రామాలలో పరోక్ష భూకామందులు (Absentee land lords), జమీందారులు ఉంటే, అలాంటి గ్రామాలలో పొలం పనివాళ్ళు, పంటవాటాదార్లు, కౌలుదార్లు వారి కుటుంబాలతో ఉంటారు. భూసంస్కరణలు వచ్చిన తరువాత ఇటువంటి గ్రామాలు అరుదు అవుతున్నాయి. ఇప్పుడు ఎక్కువగా గ్రామాలు స్వత వ్యవసాయదార్లు, పంటవాటాదార్లు, కౌలుదార్లు, భూమిలేని పొలంకూలీలు, చేతపనివాళ్ళు, సేవకులు వారి కుటుంబాలతో ఉంటున్నాయి.

సమతల ప్రాంతాలలో (Plains) స్థిర గ్రామాలు ఉంటాయి. ఒక గ్రామ జనాభా పెరుగుదలతో, కొంతమంది పాక్షిక దిమ్మరితనం (Semi nomadic) అలవరచుకొన్నా, పటిష్టంగా ఉన్న గ్రామాన్ని అనేక నివాస ప్రాంతాలుగా విభజించవచ్చు. కాలక్రమేణా మార్పులతో గతశీలత కలిగి, దాని కేంద్రకం మారుతూ ఉండవచ్చు. గ్రామంలో సాధారణంగా అనేక కులంవారు ఉంటారు. అందులో కొన్ని కులాల వారు శ్రేణీబద్ధతకు అనుగుణంగా వివిధ నివాసప్రాంతాలలో నివసిస్తూ ఉండవచ్చు.

## 3.8 ముగింపు :

భారతదేశంలో 70 శాతం కంటే ఎక్కువ–గ్రామీణులు. గ్రామీణులు 5 లక్షల 80 వేల గ్రామీణ – నివాస ప్రాంతాలు అంటే గ్రామాలలో నివసిస్తున్నారు. ఇవి ఎక్కువగా చిన్నవిగా 1,000 జనాభా కంటే తక్కువగా ఉన్నాయి. దీనిలో ప్రాంతీయ అసమానతలను గమనించవచ్చు.

ఈ మధ్య కాలంలో శాతాలలో చూస్తే గ్రామీణ జనాభా తగ్గుతోంది. సాపేక్ష లెక్కల బట్టి పెరుగుతోంది గ్రామీణ జనాభాలో అననుకూల (Unfavourable) లింగభేధ నిష్పత్తి, ఎక్కువ జననరేట్, మరణ, ప్రజజన రేట్ అనే

లక్షణాలలో ఉంది. భారతగ్రామాల నిర్మితి స్వరూపాలను బట్టి – కేంద్ర నివాస ప్రాంత గ్రామాలు, విపేక్షిత గ్రామాలు, సరళ రేఖలో ఉన్న గ్రామాలుగా గుర్తించవచ్చు. భౌతిక రూపాన్ని బట్టి రూపంలేని గుంపులు గ్రామాలు, సమాంతర గుంపుల గ్రామాలు, చతురస్ర లేదా దీర్ఘచతురస్ర గ్రామాలు, పృథక్కరణత ఉన్న ఇళ్ళు, పొలాలు కలసిన గ్రామాలుగాను వర్గీకరించవచ్చు. సామాజిక లక్షణాలు అంటే పొలం, భూయాజమాన్యం బట్టి కూడ గ్రామాలను వర్గీకరించవచ్చు.

## 3.9 సారాంశం :

భారత దేశం అనేక గ్రామములు సముదాయముతో కూడిన విశాలమైన దేశము. జనాభా కూడా ఎక్కువగా ఉండటం వలన ప్రజలు గ్రామాలలోని చిన్న చిన్న నివాసాలు ఏర్పాటు చేసుకొని, వివిధ వృత్తులతో జీవిస్తున్నారు. 20 వ శతాబ్దం నాటికి విభజన కాని దేశంగా భారతదేశం బ్రిటిష్ పాలనలో ఉండేది. భారతదేశం 20 వ శతాబ్దపు మధ్య కాలానికి స్వాతంత్ర్యం పొందిన తర్వాత మొట్ట మొదటగా 1951వ సం॥లో జనాధ లెక్కల సేకరణ జరిగింది. ఆ తర్వాత ఎక్కువ మొత్తంలో భారతదేశంలోనికి, బయటకు వలసలు బాగా జరిగినవి. మొట్ట మొదటి జనాభా లెక్కల సేకరణతో 82.5 శాతంగా ఉన్న భారతదేశ గ్రామీణ జనాభా క్రమేణ 1991 నాటికి 72.5 శాతానికి తగ్గినది. సాపేక్ష సంఖ్య ప్రకారం పెరుగుతూంది.

గ్రామీణ జనాభా ముఖ్యంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామ జనాభాలోని జనన, మరణాల రేటు జాతీయ రేటు కంటే ఎక్కువ. కారణం తక్కువ అక్షరాస్యత రేటు, అధిక దారిద్ర్యం, ఎక్కువ కుటుంబ సంఖ్య. భారతదేశ గ్రామాల యొక్క నిర్మాణ స్వరూపమును బట్టి కేంద్ర నివాస ప్రాంత గ్రామాలు, విపేక్షిత గ్రామాలు సరళరేఖలో ఉన్న గ్రామాలుగా గుర్తించవచ్చు. వాటి యొక్క భౌతిక రూపాన్ని బట్టి రూపం లేని గుంపులు గ్రామాలు, సమాంతర గుంపుల గ్రామాలు, చతురస్ర లేదా దీర్ఘ చతరస్ర గ్రామాలు, పృథక్కరణ ఉన్న ఇళ్ళు, పొలాలు కలిసిన గ్రామాలుగా వర్గీకరించవచ్చు. పొలం, యాజమాన్యం వంటి సామాజిక లక్షణల ఆధారంగా కూడా గ్రామాలను వర్గీకరించవచ్చు.

## 3.10 ముఖ్య పదకోశం :

| | | |
|---|---|---|
| సరలరేఖీయ (Linear) | : | ఒక గ్రామంలోని ఇళ్ళు సరళ రేఖలో నిర్మించబడటం. |
| కేంద్రనివాస ప్రాంతం (Nucleated) | : | ఒక గ్రామంలో ఇళ్ళు కేంద్రీకృతంగా నిర్మించడం. |
| విపేక్షిత ( Dispersed) | : | ఒక గుంపుగా రెండు, మూడు ఇళ్ళతో వారి వారి పొలాల మధ్య నిర్మించడం. |
| మర్త్వత్వత ( Mortality) | : | శిశుమరణాలను సూచించేది. |
| ప్రజనన (Fertility) | : | శిశు మరణాలను సూచించేది. |
| నివాస ప్రాంతము (Habitation) | : | మానవ నివాసాలు ఉండే ప్రాంతము. |

## 3.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారతదేశ గ్రామీణ జనాభా ముఖ్య స్వభావాలను క్లుప్తంగా విపులీకరించండి.

2. భారత గ్రామాల వివిధ రకాలను, రూపాలను గురించి చర్చించుము.

## 3.12 ఉపయుక్త గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1) | A.R Desai | : | Rural Sociology in India. |
| 2) | Andre Betelle | : | Agrarian Social structure. |
| 3) | J.B. Chitamber | : | Introductory Rural Sociology |
| 4) | Daniel Thorner | : | Agrarian Prospects in India. |
| 5) | S.L. Doshi & P.C. Jain | : | Rural Sociology |
| 6) | M.S.A Rao | : | Urban Sociology in India. |
| 7) | Egnon E. Bergal | : | Urban Sociology |
| 8) | Roy Turner | : | India's Urban Future. |
| 9) | P.C. Joshi | : | Land Reforms in India : Trends and Prospects. |
| 10) | Thakur R.N | : | Slums and Social System |
| 11) | Venkata Rayappa K.N | : | Slums – A Study in Urban Problems. |

# పాఠం – 4

# కులము – ప్రాబల్యకులము – రాజ్యతంత్రము

**ఉద్దేశాలు :**

ఈ పాఠ్యాంశ ఉద్దేశాలు ఏమంటే ప్రాబల్యకాలం అనే భావనను వివరించి, దానికి రాజ్యతంత్రానికి, కులానికి, రాజ్యతంత్రానికి గల సంబంధాలను తెలియచేయడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

4.1 పరిచయం

4.2 ప్రాబల్య కులం అనే భావన (The concept of dominant caste)

4.3 ప్రాబల్య సూచికలు (Attributes of Dominance)

4.4 ప్రాబల్య సందర్భం (The context of Dominance)

4.5 ప్రాబల్య స్వభావము (Nature of Dominance)

4.6 ప్రాబల్య కుల పాత్ర (Role of Dominant Caste)

4.7 ప్రాబల్య కులం, రాజ్యతంత్రము (Dominant Caste and Polity)

4.8 కులము – రాజ్యతంత్రము (Caste and Polity)

4.9 ముగింపు

4.10 సారాంశం

4.11 ముఖ్య పదకోశం

4.12 స్వీయ అంచనా ప్రశ్నలు

4.13 ఉపయుక్త గ్రంథాలు

## 4.1 పరిచయం :

భారతదేశ సామాజిక నిర్మితిలో, ముఖ్యంగా గ్రామీణ భారత దేశంలో కులము అంటే ఒక విధమైన స్తరీకరణ వ్యవస్థ. అన్నిస్థాయిలలోనూ మూలంగా ఉంటుంది. సామాజిక నిర్మితి అంటే ఒక సమూహంలోను, సమూహాల మధ్య సామాజిక సంబంధాల నిరంతర నమునాలు (persistent patterns). ఈ నిరంతర నమూనాలు సమాజపు కట్టుబాట్ల వ్యవస్థకులోబడి ఉంటాయి.

కుల నిర్మితి అంటే ఒక నమూనా సామాజిక ప్రవర్తన. వీటికి సమూహంలోని వ్యక్తులు, కట్టుబాట్లు, విలువలు, అనుజ్ఞలు ఎట్ల నడచుకోవలెనో దారి చూపిస్తాయి. సమూహాలు, వ్యక్తులు అంతరంగాను, సరస్పరంగాను ప్రత్యేకమైన అంతస్తులు కలిగి ఉంటారు.

కులము అనే గ్రామీణ నిజాన్ని (Rural reality) మనం వివిధ నమూనాల కుల వరస క్రమం, ఆచారాలు, ప్రవర్తనలోను, వివాహ నియమాలలోను, కులప్రాబల్యంలోను భారతదేశ వివిధ ప్రాంతాలలోను గమనించవచ్చు.

కుల వ్యవస్థ కేంద్రము నాయకత్వము, కుల పంచాయితి. ఈ అధికార నిర్మితులు కొన్నికులాలలో నియతగా (formalised), కొన్నికులాలతో అనియతగాను (Informal)ఉంటాయి.

ప్రాంతీయ కుల నిర్మితులు, తద్వారా ఏర్పడే అధికార నిర్మితలు వైవిధ్యతను తెలుపుతాయి. అందువల్ల ప్రాంతీయ ప్రాబల్యానికి ఏది ముఖ్యమో తెలుసుకోవాలి. ఆధునిక భారతదేశంలో ఇవి ప్రయోజనం గల సమూహాలుగాను, సమితులుగాను (interest groups and associations) ఏర్పడి ప్రాతినిధ్య పార్లమెంటరీ రాజకీయంలో(Representative parliamentary politics) ప్రాచుర్యాన్ని సంతరించుకొన్నాయి.

## 4.2 ప్రాబల్య కులం అనే భావన (The concept of dominant caste) :

'ప్రాబల్యకులం' అనే భావనను మొదటగా ఆచార్య యమ్. ఎన్. శ్రీనివాస్ తన రచన 'ఒక మైసూర్ గ్రామం – రామ ్పూర్' లోని సామాజిక వ్యవస్థ విశ్లేషణలో ప్రవేశ పెట్టినాడు. ఈ భావనను 'రామ్పూర్లో ప్రాబల్య కులము' (The Dominant Caste in Ramapura) అనే పేపర్ లో విపులీకరించినాడు. గ్రామీణ భారతదేశ సామాజిక, రాజకీయ జీవనం అవగాహనకు ప్రాబల్యకులం అనే భావన చాలా ప్రముఖమైనదని తెలిపినాడు. ఈ ప్రాబల్య కులం ప్రభావం అన్నింటిలోను కానవస్తుంది. ఈ భావన అనువంశికత (descent) ను, బంధుత్వాన్ని, జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుంది. శ్రీనివాస్ ఈ ప్రాబల్య కులం గ్రామీణ ప్రజల జీవన విధానానికి, అక్కడక్కడ బ్రాహ్మణులకు కూడ ఒక నమూనాగా ఉంటుందని భావించినాడు.

శ్రీనివాస్ తెలిపినట్లుగా ఒక కులాన్ని సంఖ్యాపరంగా ఇతర కులాల మీద అధిక్షంగా ఉండి, ఆర్థికంగాను, రాజకీయ అధికారపరం గాను ప్రాబల్యత కల్గివుంటే అప్పుడు ప్రాబల్యకులం'గా గుర్తింపవచ్చు. అటువంటి కులం స్థానిక శ్రేణిబద్ధతలో (Local hierarchy) మరింత దిగువ స్థాయిలో లేకుంటే ప్రాబల్యకులంగా రూపు దిద్దుకొంటుంది.

పై అధ్యయనాల తరువాత ఆధునిక విద్య, ఆధునిక వృత్తి కూడ ప్రాబల్యానికి దోహదం చేస్తాయని శ్రీనివాస్ తెలిపాడు. భౌతిక బలము (Physical force), బహిష్కరణ (Boycott) అనే రెండు అనుజ్ఞలు ప్రాబల్యాన్ని నిలదొక్కుకోవడానికి ఉపయోగిస్తాయి. ఒక కులం ఎక్కువ మంది ధారుద్యం గల మనుష్యులను వారి ఆధిక్యాన్ని, కీర్తిని చాటుకోవడానికి ఉపయోగించటం కూడ ప్రాబల్య లక్షణము.

## 4.3 ప్రాబల్య సూచికలు (Attributes of Dominance) :

పైన వివరించిన దాన్ని బట్టి 7 రకాల ప్రాబల్యాలను గుర్తించవచ్చు :

1. సంఖ్యా బల ఆధిక్యత (Numerical Superiority)
2. ఆర్థిక అంతస్తు (Economic Status)
3. రాజకీయ అధికారము (Political Power)
4. మత అంతస్తు (Religious status)
5. సాంప్రదాయ బద్ధతకాని విద్య (ఆధునిక విద్య) (Non-traditional Education, Modern Education)
6. ఆధునిక వృత్తి (Modern Occupation).
7. భౌతిక బలం (Physical Force)

శ్రీనివాస్ ప్రతిపాదించిన ఈ సూచికలను 3 వర్గాలుగా వివరించవచ్చు. (1) ఆరోపిత (Ascriptive), (2) సాధించిన (Achievement oriented), (3) జనాభా సంబంధితమైనవి (Demographic). మత అంతస్తు, భూయజమాన్యం ద్వారా లభిస్తున్న ఆర్థిక అంతస్తు ఆరోపిత వర్గంలో చేర్చవచ్చు. ఆధునిక విద్య, ఆధునిక వృత్తి సాధించిన వర్గానికి, సంఖ్యాబలం, ఆధిక్యత, కీర్తి, భౌతిక బలం మొదలైనవి జనాభా సంబంధిత వర్గానికి చెందినట్లుగా భావించవచ్చు. ఈ లక్షణాలు ఒక కులంలో ఉంటే దాన్ని ప్రాబల్యకాలంగా గుర్తించవచ్చు. ఎక్కడ ప్రాబల్యం ఉందో, అక్కడ సమాజానికి, సమూహానికి మధ్య సంబంధాలు కూడ పరిగణలోనికి తీసుకోవాలి.

## 4.4 ప్రాబల్య సందర్భం (The context of Dominance) :

ఒక గ్రామంలో నిర్ణయాలు తీసుకొనే (decision – making) సమయంలో కులం యొక్క ప్రాబల్యం బహిర్గత మవుతుంది. తగాదాలు పరిష్కారం చేసే సందర్భంలో ఒక గ్రామంలో ప్రాబల్య కులం పాత్ర, దానిపై ఇతర కులాల ఆధారం కనబడుతుంది అని శ్రీనివాస్ తెలిపాడు.

సమస్యలను పరిష్కరించి, తీర్పును అమలు చేయడంలో ప్రాబల్య కులం ఎట్లా సఫలీకృతమవుతోందో తెలుసుకోవడం ముఖ్యం. ప్రాబల్య కులం యొక్క ప్రాబల్యం లౌకిక వ్యవహారాలలో ఎక్కువ కానవస్తుంది. ఈ లౌకిక అంశాలు వివిధ కోణాలలో అంటే ఆర్థిక, వృత్తిపర, రాజకీయ, విద్య, ఇతర విషయాలలో చూడవచ్చు. శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రాబల్యం గ్రామంలోని నియత అనియతరంగాలలో, రాజకీయ అధికారము ఉపయోగించడంలో కానవస్తుందని తెలిపాడు. దాని పరిపాలనలోను, తగవుల పరిష్కారంలోను ఇంకా ఇతర పరిస్థితిలోనైన చూడవచ్చు.

సాంప్రదాయ గ్రామీణ వాతావరణములో ఎక్కడైతే గ్రామస్థులు సమస్యల పరిష్కారానికి సాంప్రదాయ బద్ధమైన పరిష్కార మార్గాలను ఎంచుకొంటారో అక్కడ ప్రాబల్య కులం ఉనికి స్పష్టమవుతుంది. గ్రామం రాజకీయంగా స్వయంప్రతిపత్తి కలిగి వున్నప్పుడు ప్రాబల్యకులం పని సులభమవుతుంది. ఒక మాటలో చెప్పాలంటే, ప్రాబల్యకులం సన్నిహిత సమాజ వ్యవస్థలో (Closed social system) ఉపకరిస్తుంది.

ముఠాలు, వలసలు, ఇతర కులాలకు భూవిక్రయం మొదలైనవి ప్రాబల్యతను బలహీన పరుస్తాయి. చాలా సందర్భాలలో రాష్ట్రస్థాయి వ్యవస్థలు, గ్రామానికి చేరువకావడానికి తగిన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రబల కులాల అధికారం గ్రామాలలో కొనసాగుతోంది.

ప్రాబల్యం అనేది గ్రామీణ భారతంలో ఒక స్థానికతమీదే ఆధారపడదు. ఒక కుల సమూహానికి ఒక గ్రామంలో సంఖ్యాబలం లేకపోయినా, ఆ ప్రాంతంలో ప్రాబల్యంగా ఉండి, వారితో సామాజికి సంబంధాలు గూడా (Net work) కలిగి ఉంటే కూడా ప్రాబల్యత సంతరించు కొంటుంది. ఎందుకంటే ఈ సామాజిక విస్తృతం గురించి అక్కడి వారికి బాగా అర్ధమవుతుంది.

ఈ సందర్భంలో ప్రాంతీయ అసమానతలను కూడ మనం గుర్తుంచుకోవాలి. కుల వ్యవస్థ భారతదేశం మొత్తానికి సంబంధించినది. కాని దీనిలో ప్రాంతీయ దోరణులు అవగాహన చేసుకోవాలి. కులం ముఖ్యంగా ఒక ప్రాంతీయ వ్యవస్థగా ఉంటుంది. సగటు భారతీయునికి, కులాల స్థాయి, భాషాపరమైన విషయాలు,
వర్ణవ్యవస్థతో అవగాహన ఉంటుంది.

## 4.5 ప్రాబల్య స్వభావము (Nature of Dominance) :

ప్రబల కులపు నాయకులు, ప్రముఖనాయకులు (chieftains) ను పోలిఉంటారు. వారిలాగా వీరు సామాన్య ప్రజలను భయభ్రాంతులను చేయడం, వారి దగ్గరనుండి మర్యాద పొందటం జరుగుతుంది. ప్రతి నాయకుడు ఒక ముఠాకు ప్రాతినిధ్యం వహిస్తాడు. ముఠాలో బంధువర్గం వారు, ఒకే కులంలోని వారు, కార్యార్థులు, ఇతర కులాలు వారు సభ్యులుగా ఉంటారు. వీరికి, ఇతర ముఠాలవారికి మధ్య సఖ్యత లేకుండా, ఒకరిపై ఒకరు ప్రాబల్యం కొరకు ప్రాకులాడుతూ ఉంటారు. వారి సభ్యులమధ్య ఐక్యత ప్రాబల్యానికి బలం తీసుకొస్తుంది. ప్రాబల్య కులంలోని వారంతా, ఇతర ఇతరకులాల వారికంటే అధిక ప్రాబల్యం కలిగి ఉంటారు. గ్రామాలలోని ప్రాబల్యకులం లోనివారు నిర్ణయాధికారాన్ని కలిగి ఉంటారు.

ప్రాబల్యానికి భూయాజమాన్యం ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఒక గ్రామంలో భూమి ఎక్కువగా వీరి అధీనంలో ఉంటుంది. ఈ భూయజమాన్యులు అధికారాన్ని కలిగి ఉంటారు. బీద ప్రజలకు వీరు పోషకులుగా ఉంటూరు. కౌలుదార్లు, కార్మికులు, కర్మకారులు, సేవాకులాలవారు, వీరిని ప్రముఖులుగా భావించి వారికి వీరికి మధ్య పోషకాలు, కార్యాది సంబంధాలతో ఉంటారు. ఈ సంబంధాలు సాధారణంగా నిలకడగాను, వంశపారం పర్యంగాను ఉండి, భారతదేశ గ్రామీణానికి ఒక విధమైన ఆత్మీయతతో ఉంటాయి. భూయాజమాన్యం ద్వారా గౌరవము, అధికారము, ప్రాబల్యం వస్తుంది.

భూయాజమాన్య కులం వారికి ఉన్న అధికారం, గౌరవం, ఇతర కులాలతోను, మతపరంగా ఉన్నతమైన వారితోనూ వున్న సంబంధాలను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు పంజాబులోని భూయజమాన్య కులం వారైన జాట్లు బ్రాహ్మణులను సేవకులుగా చూస్తారు. బిడిల్ మన్ సేనాపూర్, రామాపూర్ గ్రామాలలో బ్రాహ్మణులు అధికారికంగాగాని, ఆర్థికంగాగాని జాట్ల కన్న, ఠాకూర్ల కన్నా క్రిందిస్థాయి లోనే ఉంటారు. అంటే మతపరమైన

ఆధిక్యతకు, అధికారపరమైన ఆధిక్యతకు వేర్వేరు మనుగడలు ఉన్నాయి. పైన తెలిపిన గ్రామాలలోని ప్రజలు బ్రాహ్మణులకు మతపరమైన ఆధిపత్యాన్ని ఆపాదించి గౌరవిస్తారు.

## 4.6 ప్రాబల్యకుల పాత్ర (Role of Dominant Caste) :

గ్రామంలో బహుళ సంస్కృతిని, విలువలను కాపాడటానికి ప్రాబల్యకుల పెద్దలు ప్రముఖ పాత్ర వహిస్తారు. ఒక కులం వారు వారి వృత్తి కాకుండా, వేరొక కులపు వృత్తిని చేపట్టకుండా కాపాడుతారు. తక్కువ కులాల వారు వారి మత ఆచారాలలోను, వ్యవహారాలోను చిన్న చిన్న మార్పులు చేసుకోవడానికి అడ్డురారు. కాని మిగతా కులాలకు వీరు కుల వృత్తిపరమైన, సాంప్రదాయ బద్ధమైన పనులను నిరాకరించకుండా కాపాడుతూ, ఏదైనా వ్యతిరేకత చూపితే శిక్ష విధిస్తూఉంటారు.

ప్రాబల్యకులం ఇతర కులాలతో వారి పరిధిలో నిర్మితిలో దూరాన్ని పాటిస్తూ ఉంటారు. వీరు స్థానిక నియమాలను పాటిస్తూ, పరిరక్షిస్తూ ఉంటారు. ఉన్నత సంస్కృతి వారు పాటించే సాంప్రదాయాలను (ఉదా. యజ్ఞోపవీత యజ్ఞోపవీత ధారణ మొదలైనవి) నిమ్నకులాలవారు పాటించకుండా చూస్తారు. ఉన్నత సంస్కృతి వారిలో బ్రాహ్మణ కులం వారికి ఆ సంస్కృతి . గురించి అవగాహన ఉంటుంది. బ్రాహ్మణులు పై కులాలవారికే ఎక్కువగా సేవలు చేసేటట్లు చూస్తారు. పూజారికి ప్రాధాన్యత, గౌరవము ఉంటుంది.

ప్రాబల్య కులం యొక్క ప్రభావం అన్ని సామాజిక రంగాలకు విస్తరించి ఉంటుంది. ఆనువంశికతకు, బంధువర్గ చేర్పుకు (affiliation). ఇందుకు దృష్టాంతంగా యం. యన్. శ్రీనివాస్ రెండు తమిళ వ్యాపార కులాలు టారకన్, మన్నాడియార్ లు గురించి తెలిపినారు. వీరు కేరళలోని నాయర్ల ప్రభావంతో పితృవంశాను క్రమంనుండి, మాతృవంశాను క్రమానికి మారినారు.

ప్రాబల్యకులాల వారు బహు సంస్కృతి పరిరక్షణకే పరిమితమవ్వరు. వీరు నిమ్నకులాల వారిని ప్రాబల్య కులంవారి ముఖ్యమైన జీవన శైలిని అలవరచు కోవడానికి ప్రోత్సాహమిస్తారు. ఈ విధంగా ప్రాబల్య కులంవారు ఆ ప్రాంతంలో ఒక నమూనాగా నిలుస్తారు. ఒక్కొక్క సారి బ్రాహ్మణులను కూడా నమూనాగా తీసుకోవడం జరుగుతుంది.

సంస్కృతి బదలాయింపులో వివిధ సంస్కృతీకరణ నమూనాలు, ఆయా ప్రాంత ప్రాబల్య కులాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక ప్రాంతంలో ప్రాబల్య కులం రాజపుట్ కాని బనియా కాని అయితే, అది క్షత్రియ, లేదా వైశ్య సాంస్కృతిక బదలాయింపు నమూనాలుగా గుర్తించవచ్చు. ప్రతి ప్రాబల్యకులం, బ్రాహ్మణులను, క్షత్రియులను, వైశ్యులను ఆ ప్రాంతీయతను బట్టి చూడటం జరుగుతుంది.

ప్రాబల్య కులాల జీవన శైలిలో మార్పువస్తే, సంస్కృతీకరణ ప్రక్రియలో ఆ ప్రాంత సంస్కృతిలో కూడ. క్రమమైన మార్పు వస్తుంది. దీనికి ఉదాహరణగా శ్రీనివాస్ మైసూర్ లోని లింగాయత్లను ఉదాహరణగా తెలిపినారు.. అతని అభిప్రాయం ప్రకారం మైసూర్. రాష్ట్రంలో లింగాయత్ లు సాంస్కృతిక, సామాజిక మార్పులకు మూలంగా వున్నారు. వీరు –సంస్కృత భాషను కాకుండా, కన్నడ భాషను ఉపయోగిస్తున్నందు వల్లనూ, సంపన్నులైన మఠాది పతుల ద్వారానూ యితరులను ప్రభావితం చేయగలుగుతున్నారు.

ప్రాబల్యకులం ఒక ప్రాంతంలో సంస్కృతీకరణకు దోహదకారి కావచ్చు, కొన్ని సందర్భాలలో దాన్ని నిరోధించడానికి తోడ్పడుతుంది. ప్రాంతీయ సాంస్కృతిక వ్యత్యాసాల అధ్యయనానికి ప్రాంతీయ ప్రాబల్యకులాన్ని అవగాహన చేసుకోవడం ముఖ్యం. గౌరవము, అధికారము ఎట్లా ప్రభావితం చేస్తాయో సామాజిక శాస్త్రజ్ఞులకు దీనిద్వారా తెలుసుకోవడానికి వీలుబడుతుంది.

## 4.7 ప్రాబల్య కులం, రాజ్యతంత్రము (Dominant Caste and Polity) :

ప్రాబల్యకులానికి సంబంధించిన సిద్ధాంతపర స్వీకరణలు ఏమంటే :

ఎ. అధికారం ముఖ్యంగా ఆరోపితమైనది.

బి. అధికారం ఒక కులంలోగాని, మరొక కులంలోగాని కేంద్రీకృతం అవుతుంది.

సి. ప్రాబల్య కులం ఒక ఐక్య సమూహము.

డి. ఒక గ్రామంలోని అధికార నిర్మితి తర్వాతి కాలంలో నిలకడగా ఉంటుంది.

పైన తెలిపిన స్వీకరణలు గ్రామీణ భారతంలోని రాజ్యతంత్రం, ప్రాబల్య కులాల ద్వారా నియంత్రించబడి, అది వారికి స్వంతమై, ఇతర కులాలకు వీలుకాని విధంగా అంటుంది. గ్రామీణ రాజ్య తంత్ర గతిశీలత ప్రాబల్య కులాల అవగాహన ద్వారానే సాధ్యమవుతుంది. ఇది నిజం కాని పై పైనే కనబడుతుంది. భారతదేశ స్వాతంత్ర్యానంతరం, మారుతున్న పరిస్థితులలో గ్రామీణ భారతదేశ సామాజిక నిజాలు ప్రాబల్య కుల ప్రాబల్యత తగ్గుదలను ముఖ్యంగా రాజ్యతంత్ర దృష్ట్యా గమనించవచ్చు. ఈ దిగువన గ్రామీణ భారతదేశంలో ప్రాబల్య కులానికి రాజ్యతంత్రానికి గల సంబంధాన్ని, తదితర విషయాలను వివరించటం జరిగింది.

ప్రాబల్య కులం అనే భావనలో అధికారము ఆరోపితమైనది అనే నిగూఢభావం కానవస్తుంది. ఇందులో వ్యక్తి సాధించిన వాటికి మూర్తిమత్వతకు గుర్తింపులేదు. కాని మనం ఒక్కటి తెలుసుకోవాలి. అదేమిటంటే ప్రాబల్య కులానికి చెందని వ్యక్తి కూడా నాయకత్వాన్ని సాధించవచ్చు. లేదా అతనిలోనే ఆ ప్రతిభ ఉండవచ్చు. అంతేకాదు అధికారం ఉత్పాదక ప్రకార్యత కలిగి ఉంటుంది. అధికారాన్ని సముదాయక కార్యకలాపాలలో వినియోగించుకో గలుగుతారో వారికి అధికారం దక్కుతుంది. కొంతమంది ఈ విధంగా గ్రామాలలో కొన్ని కొన్ని సందర్భాలలో కానవస్తారు. ఒక ఆదర్శమైన నాయకుడు గ్రామీణ భారతదేశంలో నైతిక ప్రమాణాలు కలిగి ఉంటాడు. తద్వారా అతనికి అంతస్తు దక్కుతుంది. ఈ విధంగా ఆదర్శనాయకత్వం ద్వారా అంతస్తు పొందడం, ప్రాబల్యత ఆరోపితమైనది అనడానికి విరుద్ధమవుతుంది. ప్రాబల్య కులం భావనలో అధికారము ఒకరిలోనే కేంద్రీకృతమయి ఉంటుంది. వాస్తవానికి భారతదేశకుల వ్యవస్థలో సెగ్మెంటరీ లక్షణం ఉంటుంది. బహుకులాలు ఉండే ఒక ప్రాంతంలో, లేదా గ్రామంలో బహుళ అధికార నిర్మితి (Multiple power structure) కానవస్తుంది. అంటే అధికారము విస్తరింపబడి ఉంటుంది. సామాజిక వైధర్మత, సెగ్మెంటెడ్ వ్యవస్థ, అధికార విస్తరణకు దోహదం చేస్తాయి. వాస్తవానికి భారతదేశ గ్రామంలో వివిధ పొరలు, వివిధ నాయకత్వాలు ఉన్నాయి.

ప్రబల కులం అంటే ఐక్యసమూహ కులం అని వ్యవహరించవచ్చు. తెలిసినట్లుగా, భారతదేశ గ్రామాలలో ముఠాలున్నాయి. సంఖ్య బలం, ఆర్థికబలం ఉన్న కులాలే వివిధ ముఠాలుగా ఏర్పడి అధికారం కోసం ఘర్షణ పడుతుంటారు.

ప్రాబల్య కులం అనే భావనలో ఇంకొక స్వీకరణ ఏమంటే అధికార నిర్మితి నిలకడగా ఉంటుందన్న విషయం. శ్రీనివాస్ గ్రామంలో నిలకడ స్వభావానికి ప్రాబల్య, కులం పాత్రను వివరించినాడు. కాని ఈ వాదనకు అంత బలం లేదు. ఎందువల్లనంటే ఇది ఆయా పరిస్థితులలో నిర్ణయాలు తీసుకోవడంలో, వ్యక్తి – వ్యక్తి సంబంధాలు, సంధర్భాలు ప్రభావితం చేస్తూ ఉంటాయి కనుక.

భారతదేశ స్వతంత్రానికి పూర్వము ప్రాబల్య కులానికి ఆర్థిక బలం ముఖ్యమైన కుల వ్యవస్థ, ఆర్థిక సంబంధాలు జజామానీ వ్యవస్థ పై ఆధారపడి ఉన్నాయి. జజామానీ వ్యవస్థకు మూలం ప్రాబల్య కులం. ఇతర కులాలవారు వారిపై ఆర్థికంగా ఆధారపడి ఉండడంతో ఇది రాజ్యతంత్రాన్ని ప్రభావితం చేస్తుంది. కాని భారతదేశ స్వాతంత్ర్యానంతరం ఈ విషయంలో చాలా మార్పులు చోటు చేసుకొంటున్నాయి. జజ్మానీ సంబంధాలు క్షీణించడం, భూసంస్కరణలు, పారిశ్రామికీకరణ, నగరీకరణ అనే పోకడలు తద్వారా వృత్తి బదలీకరణ పోషకుల, ప్రాబల్య కులంవారి ప్రాముఖ్యతను బలహీన పరుస్తున్నాయి. తద్వారా గ్రామీణ భారతదేశంలో వీరి పాత్రలో క్షీణత ఏర్పడుతోంది.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం, గ్రామీణ భారతదేశంలో కొత్త రాజ్యతంత్రం ప్రారంభించబడింది. ఇది ప్రజాస్వామ్యం, బహుళ పార్టీ పార్లమెంటరీ రాజకీయ ప్రక్రియ ఆధారిత మార్పు. అందరికీ విద్య, కొన్ని కులాల, వర్ణాల వారికి రాజ్యాంగ రక్షణలు ఈ ప్రక్రియలో భాగాలే. సంఖ్యాబలానికి సంప్రదాయబద్ధమైన భూయాజమాన్య ఆర్థిక ఆధిక్యతపై పటుత్వం ఏర్పడుతోంది. తద్వారా మారుతున్న సామాజిక నిజాలు, అనుభవాలు, కొత్త కలయికలు, చేర్పులు వల్ల ఇంతవరకు ప్రాబల్యం లేని కులాలు, ప్రాబల్య మున్న కులాలతో పోటీకి వస్తున్నాయి. ఇవి క్రమంగా గ్రామీణ భారతదేశంలో పట్టు బిగిస్తున్నాయి.

గ్రామీణ భారతదేశంలో తద్వారా సంప్రదాయ ప్రాబల్యతలో మార్పులు చేసుకోవడం గమనించవలసిన విషయము. కొత్త విధమైన లౌకిక, ప్రజాస్వామ్య అంశాలు పటిష్ట పడుతున్నాయి. ఇటువంటి ప్రక్రియ భారతదేశంలో గ్రామాల సమీకరణకు, తద్వారా జాతీయ రాజకీయ ప్రక్రియకు అను సంధానంగా వ్యవహరించడం కనబడుతోంది.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలోని గ్రామాలు పృథఃకరణలో, రాజకీయ స్వయంప్రతిపత్తితో వ్యవహరిస్తూ ఉండేవి. ఇటువంటి సామాజిక స్వభావంలో భారతదేశ స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా మార్పులు వస్తున్నాయి. ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ జాతీయ స్థాయిలోను, ప్రజాస్వామ్యాల వికేంద్రీకరణ, జిల్లా స్థాయిలలోను, పంచాయితీల, జిల్లా పరిషత్ల ద్వారాను గ్రామాలు విస్తుత రాజకీయ వ్యవస్థతో సంబంధిత మయినాయి. అందువల్ల భారతదేశ గ్రామాలు ఎంతమాత్రము పృధఃకరణ చెందక, రాజకీయ స్వయంప్రతిపత్తిని కోల్పోయి కనబడుతున్నాయి. కొత్త కలయికలతో, కూటములతో అధికార సమూహాలు ఏర్పడుతున్నాయి. తద్వారా

విస్తృత వ్యవస్థతో సంబంధిత మవుతున్నాయి, బయటి ప్రపంచంతో సంబంధాలు. పెంచుకొంటున్నాయి. అందువల్ల ప్రాబల్య కుల పెద్దల పాత్ర తగ్గింది.

వివిధ గ్రామీణ వికాస పథకాల ద్వారా గ్రామాలలో అధికార నిర్మితిలో మార్పులు వస్తున్నాయి. ఈ పథకాలు గ్రామాలలో వివిధ నాయకత్వాలకు, అధికార హోదాలకు దారిచూపుతున్నాయి. వీటిలో కొన్ని లౌకికమైనవి, ప్రత్యేకమైనవి. వీటికి కొన్ని అర్హతలు కలిగి ఉండవలసి ఉంటుంది. అందుకని ఇవి సాధించిన అంతస్తువైపుకు దారితీస్తున్నాయి. సాంప్రదాయ ప్రాబల్య కులం వారికి ఇవి అన్ని అందుబాటులో ఉండక వారి పటుత్వం గ్రామీణ భారతదేశంలో తగ్గుముఖం పడుతోంది.

## 4.8 కులము – రాజ్యతంత్రము (Caste and Polity) :

భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం సహజమైన ఆదర్శాలు, విలువలు ఆధారంగా అభివృద్ధి చెందలేదు. జాతీయ నాయకులు ఇది భారతదేశానికి బాగుంటుందని అమలులోనికి తెచ్చారు. ఈ రాజకీయ క్రమము విశ్వజనీనమైనది. ఇది కులాల కోరికలకు విరుద్ధ భావన. కాని వాస్తవానికి కులంతో పాటు అనేక అంశాలను సర్దుబాటు చేసుకొంది. క్రమేణా కులం ప్రజాస్వామ్య పార్లమెంటరీ రాజకీయ ప్రక్రియలో చోటు చేసుకొంది.

అందరికీ ఉచిత విద్య, అందరు యువకులకు ఓటు హక్కు, కులాలకు, వర్గాలకు రాజ్యాంగ రక్షణలు, భూసంస్కరణలు, ఆధునిక ప్రయాణ సాధనాలు, భావప్రసారాలు, నగరీకరణ, పారిశ్రామీకరణ ఇవన్నీ కుల వ్యవస్థలోనికి చొచ్చుకొని పోయాయి. కులాలలో దోపిడీల ప్రభావంతో ముఠాలు, చేరికలు, కూటములు ఆవిర్భవించాయి. ఈ విధంగా ఆధునిక రాజకీయంలో విషమస్తరీయం (Vertical) గా ఏర్పడి, తద్వారా కులం ఒక రాజకీయ వాహనం. (Structure of caste, a political vehicle) గా రూపుదిద్దుకొంది. కుల వ్యవస్థాగత పార్టీ రాజకీయం గాను, రాజకీయ మద్దతుకు దారితీసింది.

కులం ఒక వ్యవస్థాగత గూడుగా ఏర్పడి ప్రజల అవసరాలకు తోడుగా ఏర్పడింది. ఈ గో ఈ విధంగా వ్యవస్థాగత గూడుల ద్వారా కూలాలు, బంధుత్వ సమూహాలు, వారి గుర్తింపును (identify), పదవులు పొందడానికి ఉపయోగించుకోవడం జరుగుతోంది. రాజకీయ ఉద్దేశాలమేరకు, వివిధ పార్టీలు, ఉద్యమాలు వాటిని సమీకరించి రాజకీయ లబ్ధిపొందుతున్నాయి. ఇప్పుడు ఎన్నికలలో పార్టీలు అభ్యర్థులకు, వారివారి సమర్థతను, బలసమీకరణ, కుల, బంధుత్వ ప్రాతి పదికపై ఎన్నుకోవడం జరుగుతోంది. ముఠాలు కూడా ఈ విధంగానే రూపుదిద్దు కుంటున్నాయి. దీనికి అనుసంధానంగా కులాల మధ్య సమీకరణ ద్వారా, కొన్ని కోరికలను తీర్చుకోవడానికి ఒక సమాఖ్య గా ఏర్పడుతున్నాయి.

ఉదాహరణకు వెనుక బడిన కులాల సమాఖ్య, షెడ్యూల్డ్ కులాల సమాఖ్య మొదలైనవి.

రుడోల్ఫ్ మరియు రుడోల్ఫ్ భారతదేశంలో వివిధ రకాల రాజకీయ అభివృద్ధిని గురించి అధ్యయనం చేసి వాటిని మూడు రకాలుగా వర్గీకరించినారు. విషమస్తరీయ సమీకరణ (vertical mobilization), సమస్తరీయ

సమీకరణ (Horizontal mobilization), అవకలన సమీకరణ (differencial mobilization). కులానికి, రాజ్యతంత్రానికి సంబంధాన్ని వీటి ద్వారా వివరించవచ్చు.

**విషమస్తరీయ సమీకరణ :**

ఈ ఈ ప్రక్రియలో రాజకీయ మద్దతు సంప్రదాయ నమునా ద్వారా అంటే స్థానికంగా ప్రాబల్యంగా ఉండే కులంలోని శిష్టజనాలు, భూస్వాముల ద్వారా తీసుకొంటారు. సాంప్రదాయత ఉండి, సమాజంలో కులాల ప్రాతిపదికపై ఏర్పడిన సందర్భాలలో ఇది వీలు అవుతుంది. ఆ గ్రామంలో గాని, ప్రాంతంలోగాని తరతరాలుగా పలుకుబడి గలవారు, హోదాగల వారు, ఆర్థికంగాను, రాజకీయంగాను బల సంపన్నులుగా, తక్కువ కులాల వారిని నియంత్రిస్తూ ఉంటారు. కాబట్టి వారిని ప్రభావితం చేయటం వీలవుతుంది. ఇటువంటి విషమస్తరీయ సమీకరణ నిమ్నకులాలవారు, ఇతర కులాలవారు రాజకీయ చైతన్యం పొందనంతవరకే సాధ్యమవుతుంది.

**సమస్తరియ సమీకరణ :**

ఈ ప్రక్రియలో రాజకీయ మద్దతు సముదాయం ద్వారాగాని, కులము ద్వారాగాని, వర్గంద్వారా గాని ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాబడుతుంది. సమస్తరీయత అంటే ఒక స్థాయి సమూహంలోని వారి మద్దతు కూడగట్టుకోవడం. ఇది కులాల సమాఖ్య ద్వారా కూడ పొందవచ్చు. రాజకీయ పార్టీకి ఇటువంటి సమీకరణ చాలా బలాన్ని సమకూర్చుతుంది. రాజకీయ పార్టీ సముదాయ, కులాల, వర్గం వారి భావవృత్తిని ఉపయోగించు కొంటుంది.

**అవకలన సమీకరణ :**

ఈ ప్రక్రియ మార్పు చెందుతూ, సంప్రదాయ ఆరోపిత 'లక్షణం నుండి బయటపడిన కులంలో చూడవచ్చు. కులంలో అంతర్గత విభేదీకరణ, వివిధ కులాల ఏకీకరణ, కులాల సమాఖ్య మొదలైన వాటిలో ఈ మార్పులు గోచరిస్తాయి. ఈ ప్రక్రియ కులాలను గ్రామ సామాజిక నిర్మితి నుండి బయటకు తీసుకొనివస్తుంది.

ముఖ్యంగా మనం గమనించవలసినది ఏమంటే కులం సాంప్రదాయకంగాను, ఆధునిక పరిస్థితులలోను రాజ్యతంత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని గమనించడం. ప్రాతినిధ్య ప్రజస్వామ్యంలో కులం ముఖ్యపాత్రను నిర్వహిస్తోంది. భారతీయుల మధ్య తక్కువ వైవిధ్యత, తక్కువ పోలిక కనబడుతుంది. ఎన్నికలు వివిధ కులాలు సమాఖ్యలుగా ఏర్పడి రాజకీయ లబ్ది పొందడానికి ఉపకరిస్తున్నాయి.

## 4.9 ముగింపు :

ప్రాబల్యకులం అనే భావనను ఎమ్. యన్. శ్రీనివాస్ ప్రవేశ పెట్టినాడు. గ్రామీణ రాజ్యతంత్రంలో కులం పాత్రను అర్థంచేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. కులవ్యవస్థలో ఉన్నత స్థానం, సామాజిక స్థాయి, ఆర్థిక బలము ద్వారా ప్రాబల్యత సమకూరుతుంది. ఇది రాజ్యతంత్రంలోనే కాకుండా వివిధ స్థాయిల్లో సంస్కృతీకరణకు, బహుళ సంస్కృతి రక్షణకు తోడ్పడుతుంది. యువజన ఓటుహక్కు, ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ, భూసంస్కరణల ప్రభావం ద్వారా ప్రాబల్య కులం యొక్క ప్రాముఖ్యత తగ్గుతూ వస్తోంది. ఆధునిక రాజ్యతంత్రానికి అనుగుణంగా కాలవ్యవస్థ మార్పులు చేసుకొంటూ కొనసాగుతోంది. కులం రాజకీయ వాహనంగా... మార్పు చెందింది.

అంతేకాకుండా ఐక్యతకు, సమానత్వానికి అనుగుణంగా మారుతోంది. ఈ సందర్భంలో విషమస్తరీయ సమీకరణ, సమస్తరీయ సమీకరణ, అవకలన సమీకరణ అనే ప్రక్రియల పాత్రను గుర్తుంచుకోవాలి.

## 4.10 సారాంశం :

ముఖ్యంగా భారతదేశం సామాజిక నిర్మితిలో భాగాంగా కులము ఒక విధమైన స్థరీకరణ వ్యవస్థ. గ్రామీణ కుల వ్యవస్థలో ప్రాభల్యం అనేది ఒక ముఖ్యమైన అంశం. ఇది అనువంశికతను, బందుత్వాన్ని, జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఎమ్.ఎస్. శ్రీనివాస్ ప్రకారం, ఒక కులం సంఖ్యపరంగా ఇతర కులాల మీద ఆధిక్యం కలిగి ఉండి ఆర్థికంగానూ, రాజకీయంగానూ ప్రాబల్యం కలిగి ఉంటే అప్పుడు అది ప్రాబల్యత కులముగా పరిగణించబడుతుంది. ప్రాబల్యతను సంతరించుకోవాడానికి భౌతిక బలము మరియు బహిష్కరణ అను వాటిని ఉపయోగిస్తారు. ఈ ప్రాబల్యతను బట్టి గ్రామీణ ప్రాంతాలలో రాజకీయంగా, ఆర్థికముగా పెత్తనం చలాయించడం మరియు గ్రామంలోని తగాదాలను పరిష్కారం చేయు వంటివి జరుగుతాయి.

గ్రామీణ భారత దేశంలో రాజ్యతంత్రము ముఖ్యంగా ప్రాబల్య కులము ద్వారా నియంత్రించబడుతుంది. భారతదేశాంలో స్వాతంత్ర్య అనంతరం రాజ్యతంత్ర దృష్ట్య ప్రాబల్యకుల ప్రాబల్యత తగ్గుదలను మనం గమనించవచ్చు. కారణం యువజన ఓటు హక్కు, ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియ, భూ సంస్కరణల ప్రభావం అని చెప్పవచ్చు. ఆధునిక రాజ్యతంత్రానికి అనుగుణంగా కాలవ్యవస్థ మార్పులు చేసుకుంటూ కొనసాగుతుంది.

## 4.11 ముఖ్య పదకోశం :

**ప్రాబల్య కులం (Dominant Caste) :**

ఒక గ్రామంలో గాని, ప్రాంతంలో గాని సంఖ్యాపరంగా, ఇతర కులాల కన్నా అధికంగా ఉండి, ఆర్థికంగాను, రాజకీయంగాను, అధికారంలోనూ ప్రాబల్యతకలిగి ఉంటే దాన్ని ప్రాబల్య కాలంగా అనవచ్చు.

**సమీకరణ (Mobilization) :**

రాజకీయ ప్రయోజనాలతో సమూహాల, కులాల మద్దతు కూడగట్టుకోవడం.

**ఆరోపిత (Ascription) :**

వంశపారంపర్యంగా వచ్చే అంతస్తును, స్థానము, హోదా మొదలైన వాటిని సూచించునది.

**సమస్తరీయ సమీకరణ (Horizontal mobilization) :**

ఒక స్థాయి సమూహంలోని / కులంలోని వారి మద్దతు రాబట్టుకోవడం.

**సాధించుట (Achievement) :**

ఒక అంతస్తు, స్థానము, హోదాను పోటీద్వారా సంపాదించుటను సూచిస్తుంది.

**విషమస్తరీయ సమీకరణ (Vertical mobilization) :**

వివిధ శ్రేణులకు చెందిన కులాల, సమూహాల మధ్య మద్ధతు రాబట్టు కోవడం.

**ప్రబలత (Dominance) :**

ఆర్థిక, రాజకీయ, సంఖ్యాబలంతో, అధికార ప్రాబల్యాన్ని పొందడం.

**వయోజన గ్రాన్యు లైజ్డ్ సమానత్వ సంబంధం (Adult granulise equalitrlan relationship) :**

వయోజన ద్వారా ఏర్పడే గ్యాన్యులైజ్ సమానత్వ సంబంధము.

## 4.12 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. ప్రాబల్య కులం యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి.
2. సాంప్రదాయ భారతదేశంలో ప్రాబల్యకుల పాత్రను చర్చించండి.
3. భారత రాజ్యతంత్రంలో ప్రాబల్య కుల పాత్రను చర్చించండి.
4. భారత రాజ్యతంత్రంలో మారుతున్న కుల సంబంధాల స్వభావాన్ని వివరించుము.

## 4.13 ఉపయుక్త గ్రంథాలు :


1) A.R Desai : Rural Sociology in India.
2) Andre Betelle : Agrarian Social structure.
3) J.B. Chitamber : Introductory Rural Sociology
4) Daniel Thorner : Agrarian Prospects in India.
5) S.L. Doshi & P.C. Jain : Rural Sociology
6) M.S.A Rao : Urban Sociology in India.
7) Egnon E. Bergal : Urban Sociology
8) Roy Turner : India's Urban Future.
9) P.C. Joshi : Land Reforms in India : Trends and Prospects.
10) Thakur R.N : Slums and Social System
11) Venkata Rayappa K.N : Slums – A Study in Urban Problems.

# పాఠం – 5
# గ్రామీణ – పట్టణ వలస పద్ధతులు

**ఉద్దేశ్యం :**

ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం

- గ్రామీణ నుండి పట్టణ వలసలు,
- అంతర్–రాష్ట్ర వలస ప్రవాహాలు,
- వలసలకు కారణం,
- గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ వలసలను ప్రభావితం చేసే అంశాలు,
- పట్టణీకరణ యొక్క దుష్ప్రభావమైన న్యూక్లియర్ కుటుంబాన్ని – వివరించడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

5.1 పరిచయం

5.2 గ్రామీణం నుండి పట్టణ వలసలు

5.3 అంతర్– రాష్ట్ర వలస ప్రవాహాలు

5.4 వలసలకు కారణం

5.5 గ్రామీణ మరియు పట్టణ వలసలను ప్రభావితం చేసే అంశాలు

5.6 పట్టణీకరణ యొక్క దుష్ప్రభావం

5.7 సారాంశం

5.8 ముఖ్య పదకోశం

5.9 స్వీయ మదింపు ప్రశ్నలు

5.10 ఉపయుక్త గ్రంథాలు

## 5.1 పరిచయం :

భారతదేశంలో అంతర్గత వలసలు కొత్త విషయం కాదు. ఇది చారిత్రాత్మకంగా ఉంది మరియు ఇది నిరంతరాయంగా ఉంటుంది. ప్రక్రియ ఏది ఏమైనప్పటికీ, సామాజిక– ఆర్థిక మార్పులకు ప్రతిస్పందనగా వలసల నమూనా కాలానుగుణంగా మారుతుంది. జనాభా లెక్కల ఆధారంగా అంతర్గత వలసలపై అధ్యయనాలు అలాగే

NSSO, తెలియజేస్తుంది. ప్రారంభం వరకు జనాభా చలనశీలతలో స్తబ్దత ( కుందు, 1996; సింగ్, 1998; శ్రీవాస్తవ, 1998; భగత్, 2010), అయితే సంస్కరణల అనంతర కాలం అంతర్గత పెరుగుదలకు ఋజువుని చూపుతుంది. జనాభా ఉద్యమం. తాజా NSSO గణాంకాలు (2007/08) భారతదేశంలో అంతర్గత వలసలు ఉన్నాయని చూపిస్తుంది.1993లో 25 శాతం నుండి 2007/08లో 29 శాతానికి పెరిగింది . 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అంతర్గత వలసలు 400 మిలియన్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది, ఇందులో 1/3 వంతు ఉంటుంది.

జనాభా వలసల రేటులో ప్రస్తుత పెరుగుదల విరుద్ధమైన కారణాలతో ఆపాదించబడవచ్చు. పేదరికం, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలు తగ్గిపోవడం, పర్యావరణ క్షీణత మొదలైన అంశాలు వారిని వారి ఇంటి నుండి బయటకు నెట్టాయి. దీనికి విరుద్ధంగా పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న సేవ మరియు పారిశ్రామిక రంగం విద్యా స్థాయి మెరుగుదలతో పాటు ఎర వేతన ఉపాధిని అందిస్తుంది, రవాణా మరియు కమ్యూనికేషన్ అభివృద్ధి ప్రాదేశిక చలనశీలతను సులభతరం చేసే కొత్త అంశాలు. పర్యవసానంగా, అభివృద్ధి సమయంలో వివిధ కారకాల (పుష్/పుల్) ఇంటర్ఫేస్ చలనశీలత యొక్క వేగాన్ని పెంచడమే కాకుండా కొత్త వలస నమూనాల ఆవిర్భావానికి దారి తీస్తుంది. ఆర్థిక వ్యవస్థ యొక్క మారుతున్న నిర్మాణం పేద మరియు అట్టడుగు వర్గాలను ప్రేరేపిస్తోందా లేదా వలసలు పెరుగుతున్న ధోరణికి దారితీసే మెరుగైన సమూహం యొక్క గుణాలేనా అని గుర్తించే సవాలును ఇది లేవనెత్తుతుంది. అందువల్ల, భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో వలసల పోకడలు మరియు నమూనాలపై మరింత క్లిష్టమైన పరిశోధన కోసం ఇది పిలుపునిచ్చింది.

భారతదేశంలో వలసల పరిస్థితిని గుర్తించడానికి మరియు అర్థం చేసుకోవడానికి, ప్రస్తుత పేపర్లోని లక్ష్యం భారతదేశంలో వలసల యొక్క సమకాలీన నమూనాను అర్థం చేసుకోవడం. అంతేకాకుండా, భారతదేశంలో అంతర్గత వలసలకు సంబంధించిన అంశాలను కూడా అధ్యయనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. 2001 వరకు జనాభా గణన పత్రాలతో అందుబాటులో ఉన్న వలసదారుల సమాచారం మరియు 2011 జనాభా లెక్కల డేటా ఇంకా విడుదల కాలేదు కాబట్టి, ఇటీవలి NSSO రౌండ్ వలస ప్రక్రియలో జరుగుతున్న తాజా మార్పుల గురించి అవగాహనను అందిస్తుంది. భారతదేశంలో వలసల పోకడలు మరియు నమూనాను విశ్లేషించే చాలా అధ్యయనాలు ఇప్పటివరకు జీవితకాల వలసదారులపై దృష్టి సారించాయి.

## 5.2 గ్రామీణం నుండి పట్టణ వలసలు :

మెరుగైన జీవనోపాధి కోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్లడం మానవ చరిత్రలో ఒక ముఖ్య లక్షణం. కొన్ని ప్రాంతాలు మరియు రంగాలు జనాభాకు మద్దతు ఇచ్చే సామర్థ్యంలో వెనుకబడి ఉండగా, మరికొన్ని ముందుకు సాగుతాయి మరియు ఈ అభివృద్ధి చెందుతున్న అవకాశాలను యాక్సెస్ చేయడానికి ప్రజలు వలసపోతారు. పారిశ్రామికీకరణ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య అంతరాన్ని పెంచుతుంది, పారిశ్రామికీకరణ ప్రాంతాల వైపు శ్రామికశక్తిని మార్చడం కూడా.

గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు క్రింది మూడు అంశాల కారణంగా విస్తరిస్తాయి :

ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదికలో పేదరికాన్ని నిర్వచిస్తూ, 'పేదరికమంటే కేవలం ఆహారం, గృహవసతి లాంటి వస్తు సముదాయం లేకపోవడమే కాదు, ద్య, ఆరోగ్యం లాంటి అంశాల్లో పూర్తిగా వెనుకబడి వుండడం, మరియు అధికారము లేకపోవడం, తమ వాదనను నిపించలేని దుర్భర స్థితి'. అని పేర్కొంది.

### 7.2.2 రిక్తపరచు ఉపగమము (Deprivation Approach) :

ఈ ఉపగమము ప్రకారం ఆహారం అనేది ప్రధాన సమస్యకాదు. పేదరికమంటే సమాజంలోని ఒక వర్గం సంపద, ఆదాయం, ద, ఆరోగ్యం, రాజకీయ అధికారం లేకుండా గిలిన వర్గాలకు దూరంగా వుంటూ ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అసమానతలకు గురికావడం. ఈ ఉపగమము సమాజంలోని అసమానతలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

## 7.3 భారతదేశంలో పేదరికము :

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికం లయ తాండవం చేస్తున్నది. పేదలు ఈ రెండు ప్రాంతాల్లోను నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, అతి తక్కువ భూవసతిగల రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారు భూవసతి పూర్తిగా లేని నిరుపేదలు నివసిస్తున్నారు. వీరు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలలో మరియు వెనుక బడిన కులాల్లో ఎక్కువ శాతం వున్నారు.

పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎక్కువగా ప్రభుత్వేతర సంస్థలో, ప్రభుత్వ సంస్థల్లో దిగువ స్థాయి ఉద్యోగులుగా మరియు ఇతర అసంఘటిత సంస్థల్లో అతి తక్కువ జీతానికి పనిచేస్తున్నారు. వీరు నైపుణ్యం లేని పనివారుగా, దినసరి కూలీలుగా, పరిశ్రమలలోను, వాణిజ్య సంస్థల్లోను, రవాణా సంస్థల్లోను పనిచేస్తున్నారు. "రిలో చాలామంది రిక్షా కార్మికులుగా, మెకానిక్కులుగా, టీ దుకాణాల్లో బీడీ కొట్లలో, ధ వస్తువుల క్రేతలుగా స్వయం ఉపాధి సృష్టించుకొని బ్రతుకుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుపేదలు మురికి వాడల్లో 'ధి పేవ్మెంట్లపై దుర్భర జీ తాన్ని గడపడం మనమందరము పట్టణాలలో, నగరాల్లో నిత్యం చూస్తూనే వున్నాము.

## 7.4 గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికము :

భారతదేశంలో పేదరికస్థాయిని ఆహార సదుపాయాన్ని బట్టి నిర్ణయిస్తారు. ప్రతి వ్యక్తి కష్టించి పనిచేయడానికి కనీస ఆహారం అవసరం. దారిద్ర్యరేఖను నిర్ధారించాలంటే ఆర్థికాదాయాన్ని పరిగణనలోనికి తీసుకుంటారు. మనిషి పనిచేయడానికి కావలసిన 2250 కాలరీల శక్తి సమకూరే ఆహారాన్ని సమకూర్చుకోలేకపోతే అతడు ఏ పనీ చేయలేడు.. పని చేయకపోతే ఆహారం సంపాదించుకోలేడు. 1960-61 వ సం॥లో 131 ఎలియన్ల మంది పేదవారుండుగా, ఆ సంఖ్య క్రమంగా పెరిగి 1984 – 85 సం॥ నికి 273లియన్లను దాటింది. దారిద్య్రరేఖకు దిగువనున్న వారి శాతం (40) కూడా జనాభాతో పాటే పెరిగింది. పట్టణంలోని నిరుపేదల కంటే గ్రామీణ నిరుపేదలు నాలుగురెట్లున్నారు. గ్రామీణ పేదరికం పట్టణ పేదరికం పై తన ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే పట్టణ పేదల్లో చాలామంది గ్రామీణ

ప్రాంతాల్లో నుండి పట్టణాలకు వలస వచ్చినవారే. 'అందరూ తమ గ్రామీణ ప్రాంతాలను పేదరికం కారణంగా వదిలివేశారు.

## 7.5 గ్రామీణ, పట్టణ ప్రాంత పేదరికానికి కారకాలు :

1. సంపద పంపిణీలో అసమానతలు
2. తలసరి ఆహార నిమయం
3. ఆస్తులను కలిగివుండడంలో సరళి
4. నిరక్షరాస్యత మరియు అనారోగ్యము
5. ప్రాంతీయ భేదాలు

## 7.6 ప్రాంతాల వారీగా పేదరికం :

భారతదేశంలో పేదరికం ప్రాంతాల వారీగా ఎక్కువ, తక్కువ స్థాయిలో వున్నది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గతా రాష్ట్రాల కంటే ఎక్కువగా పట్టణాల్లో పేదరికం తాండ స్తుంది. సుమారు 40 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువనున్న వారే. కానీ హర్యానా రాష్ట్రంలో మాత్రం 17 శాతం పట్టణ ప్రాంతాల్లో పేదవారున్నారు. దేశం మొత్తం పేద పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో 1/5వ వంతు మురికివాడల్లో నివసిస్తున్నారు. కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాల్లో 1970 సం||లో 20 నుండి 30 వరకు పేదలు మురికి వాడల్లో నివసించేవారు. 1981 వ సం॥ నివేదిక ప్రకారం కలకత్తాలో 3,03 ఎలియన్లు, బొంబాయిలో 2.08 ఎలియన్లు మురికివాడల్లో నివసించేవారు.

## 7.7 పేదరికము – గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుబంధం :

దండేకర్, రత్ (1971) లు అభిప్రాయపడినట్లుగా పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో అత్యధిక శాతం గ్రామీణ ప్రాంతాల్లో నుండి వచ్చినవారే. గ్రామీణ ప్రాంతంలో ఏ వర్గంలో అయితే నిరుపేదలున్నారో, అదే వర్గాల్లో పట్టణాల్లోను నిరు పేదలున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి దొరకకపోవడం, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కొరవడంతో చాలామంది పట్టణాలకు వలస ప్రారంభించారు. 'రంతా చిన్న చిన్న స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవడం, అసంఘటిత సంస్థల్లో నైపుణ్యం లేని పనివారుగా అతి తక్కువ వేతనాలకు పనిచేయడం ప్రారంభించారు. కాబట్టి ఎక్కువ మంది మురికివాడల్లో పట్టణ శివారు ప్రాంతాల్లో, మురికి కాలువల ప్రక్కన, రైల్వే లైన్లు, రోడ్లు ప్రక్కన తాత్కాలికంగా నివాసాలను ఏర్పాటు చేసుకొని, అనారోగ్య వాతావరణంలో అతిదుర్భర జీ తాన్ని సాగిస్తున్నారు. ఈ ప్రజలందరూ తమ గ్రామీణ ప్రాంతాలతో ఇప్పటికీ అనుబంధాన్ని వదులుకోవడంలేదు. పంటల కోత సమయానికి, పండుగలకు, వాహాలకు, తమ బంధువుల మరణాలకు ధిగా వెళ్ళివస్తూ వుంటారు.

## 7.8 పేదరిక సుస్థిరత :

భారతదేశంలో పేదరికము ప్రకృతి వైపరీత్యము కాదు. అది సమాజ సృష్టి. సమాజపరంగా సృష్టింపబడి, పోషించబడి, పంపిణీచేయబడింది. పరీతమైన సామాజిక, ఆర్థిక వ్యత్యాసాల వలన పేదరికం ప్రబలుతున్నది. సమాజంలోని ఆర్థిక, పేదరికము మరియు నిరుద్యోగము సామాజిక, రాజకీయ, మత పరిధిల్లోని ధ సామాజిక వర్గాలు, కులాలు, సమూహాల భజన పర్యవసానమే పేదరికము. పేదరికం అనే చెట్టు వ్రేళ్ళు సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలో అత్యంత లోతుగా చొచ్చుకొనిపోయాయి. జనాభా స్ఫోటనం కారణంగా పేదరికం ప్రబలిపోయింది. పేదరికం ఓ సంస్కృతిలా ఒక తరం నుండి మరోతరానికి కొనసాగడం జరుగుతున్నది.

ఆస్కార్ లూయిస్ అభిప్రాయపడినట్లుగా పేదరిక సంస్కృతి ప్రపంచమంతా అన్ని దేశ ప్రజల్లోను వుంది. ఈ సంస్కృతి ప్రకారం కర్మవాదాన్ని నమ్ముతూ, ఆశక్తులుగా, ఆత్మన్యూనతాభావంతో మగ్గిపోతుంటారు. వర్తమానాన్ని నమ్ముతూ, భ ష్యత్తు కోసం ఎటువంటి ప్రణాళికను రూపొందించుకోలేరు. తమ దుస్థితికి కారణం సమాజమని నమ్మరు. సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేరు. తరతరాలుగా పేదరికంలో మగ్గడం వలన తమ పరిధిని, దాటిరాలేక, మానసికంగా ధృఢంగా లేక తమ భ ష్యత్తును గురించి ఆలోచించక జీ తాన్ని గడిపేస్తున్నారు.

## 7.9 ఆర్థిక మరియు రాజకీయ కారణాలు :

ఆర్థిక వనరుల పంపిణీలోని అసమానతల కారణంగా మనదేశంలో పేదరికము జృంభిస్తున్నది. భారతదేశం వ్యవసాయంపై ఆధారపడినప్పటికీ సన్నకారు రైతులకు తగినంత భూములు లేకపోవడంతో ఆధునికి పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడిని పొందలేక పోతున్నారు. స్వల్ప వేతనాల వలన వ్యవసాయ కూలీలు కూడా దుర్భర దారిద్ర్యాన్ని అనుభ స్తూ నిరాసక్తతతో జీ స్తున్నారు. హరిత ప్లవం గ్రామీణ పేదల జీ తాల్లో ఆశించిన మార్పు తీసుకురాలేదు. హరిత ప్లవం తాలూకు లాభాలను గ్రామీణ సంపన్న రైతులు అనుభ స్తున్నారు. అదే ధంగా పట్టణ ప్రాంతాల్లో పారిశ్రా ఒక ప్లవం తాలూకూ లాభాలను సంపన్న వర్గాలు అనుభ స్తున్నారు. పేదవర్గాల ప్రజలు మాత్రం అతి తక్కువ వేతనాలకు అసంఘటిత రంగంలో మరియు స్వయం ఉపాధి రంగంలో పనిచేస్తూ దుర్భర జీ తాలను అనుభ స్తున్నారు.

అనాదిగా రాజకీయ కారణాల వలన పేదరికము మన దేశాన్ని పీడిస్తున్న అతిముఖ్యమైన సామాజిక సమస్యగా మారింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక, రాజకీయ అధికారం కొన్ని వర్గాల హస్తగతమై, ఎగిలిన వర్గాలను అణగద్రొక్కడంతో పేదరిక సమస్య మరింత జటిలమైనది. రాజకీయ, ఆర్థిక అధికారం వున్న వర్గాలు ప్రభుత్వ యంత్రాంగం పై పూర్తి పట్టు కలిగి వుండడంతో, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ వర్గాల ప్రయోజనానికే పెద్దపీట వేస్తూ, అసంఖ్యాకమైన నిరుపేద వర్గాలకు ఎలాంటి ప్రయోజనాన్ని, సదుపాయాలను కల్పించడంలేదు.

మానవతావాదాన్ని అణగద్రొక్కి భౌతికవాదం జృంభిస్తున్న నేటి సమాజంలో పేదరికం నానాటికి పెరిగిపోతున్నది. పేదల ప్రయోజనాలకు గండిగొడుతూ వారికి న్యాయంగా అందవలసిన సేవలను, ప్రయోజనాలను రాజకీయ అధికారముతో సంపన్న వర్గాలు చేజిక్కుంచుకుంటున్నాయి. సంపన్న వర్గాలు వారి సంపదను ప్రతిబింబించే ధంగా లాసవంతమైన కార్లు, భవనాలు, ఆభరణాలు మొ॥ కొనడం, ప్రదర్శించడం కోసం ఆరాట పడుతున్నారు.

పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసం రోజురోజుకు పెరిగి, పేద ప్రజలు నిస్సహాయ స్థితిలో ఆత్మన్యూనతా భావంతో, నిరాసక్తతో, నిరాధారంగా జీ స్తున్నారు. ఈ లక్షణాలు ఒక తరం నుండి మరో తరానికి వ్యాపిస్తున్నాయి. అందుకే పేద ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఆ వర్గంలోని ఇతరులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వారిని మానసికంగా, సామాజికంగా తయారు చేయడం లేదు. కాబట్టి పేదరికం మరింత విజృంభిస్తున్నది.

## 7.10 పేదరిక నిర్మూలన :

ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదిక 2000/2001 సం॥ లో పేదరికం నిర్మూలనపై త్రిముఖ వ్యూహాన్ని ఖరారు చేసింది.

1. పేదలకు అవకాశాల కల్పన
2. అధికార కల్పన
3. రక్షణ కల్పన

పేదరిక నిర్మూలనలో ప్రభుత్వము మరియు సామాజిక సంస్థల పాత్ర ప్రముఖమైనది. సామాజిక, రాజకీయ, ఆర్థిక సంస్థల మధ్య సమన్వయం వుంటేనే దారిద్ర్యాన్ని నిర్మూలించ వచ్చును. పేదలకు రక్షణ, అధికారాన్ని కల్పించడంలో ఈ క్రింది ప్రక్రియలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

1. సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ, న్యాయ వ్యవస్థల్లో సమూలమైన మార్పులు.
2. పరిపాలనలో సమానత్వం నెలకొల్పి, అభివృద్ధి పథకాలను కల్పించడం.
3. అధికార కేంద్రీకరణ, సముదాయ అభివృద్ధి పథకాలను పెంపొందించడం.
4. లింగ వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని పెంపొందించడం.
5. సమాజ పరంగా వున్న అడ్డంకులను తొలగించడం.
6. పేద వర్గాలకు సామాజిక వనరుల వినియోగంలో భాగస్వామ్యం ఇవ్వడం.

పేదలకు సామాజిక రక్షణ కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

1. జాతీయ స్థాయిలో సామాజిక భయోత్పాతాలకు ఎదురొడ్డి నిలిచేలా పేద ప్రజలను సమాయత్త పరచడం.
2. సమాజంలో ప్రమాదాలను నివారించడం కోసం, ఎదుర్కోవడం కోసం, ఆదర్శ శాసనాలను తయారుచేయడం.

3. సామాజిక ప్రమాద నివారణోపాయానికి జాతీయ వ్యవస్థ రూపకల్పన.

4. హెచ్.ఐ. (ఎయిడ్స్) వంటి అంటు రోగాలను తగు రీతిగా నివారించడం.

పంచవర్ష ప్రణాళికల్లో పేదరిక నిర్మూలనకు ప్రాముఖ్యాన్ని కల్పించారు. శరవేగంతో జరుగుతున్న ఆర్థిక అభివృద్ధిలో అన్ని వర్గాలవారికి తగు ప్రాతినిధ్యం కల్పిస్తే, పేదరికాన్ని నిర్మూలించవచ్చునని, వారి జీవన ధానంలో మార్పులతో పట్టణ, గ్రామీణ పేదల మధ్య తారతమ్యాలుండవని భావించారు. కానీ ఈ భావన సత్ఫలితాలను ఇవ్వలేదు. తర్వాత 'సామాజిక న్యాయంతో బాటు అభివృద్ధి' అనే భావనను 1970 సం॥ నుండి అమలు పరుస్తున్నారు. ఐదవ పంచవర్ష ప్రణాళిక నుండి పేదరిక నిర్మూలనకు ముఖ్య ఉద్దేశ్యంగా వ్యూహాలను రూపొందించారు. పెక్కు పథకాలను ప్రవేశపెట్టారు. అందులో సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకము (ఒఉ), జవహార్ రోజ్ గార్ యోజన (ఓ్యా) ముఖ్యమైన అంతకు పూర్వం అమలు చేస్తున్న పథకాలను ఈ రెండు పథకాలతో అనుసంధానం చేశారు. జె.ఆర్.వై పథకము ఉపాధికల్పనా పథకము, ఐ.ఆర్.డి.పి. సన్నకారు, చిన్నకారు రైతుల, క్షేత్ర మరియు ప్రాంతీయ అభివృద్ధి పథకము మొదలగు వాటిని అనుసంధానం చేశారు.

## 7.11 సారాంశం :

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అతి ముఖ్యమైనది పేదరిక సమస్య. ఇది ఒక సామాజిక సమస్య. కనీస అవసరాలైన నివాసం, తిండి, బట్టలు సమకూర్చుకోలేని పరిస్థితిని పేదరికముగా భావించవచ్చు. నిరుద్యోగం, పేదరికానికి బలమైన కారణముగా పరిగణించవచ్చు. స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా పేదరికం, నిరుద్యోగ సమస్యలుగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా భారతదేశాంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఈ పేదరికం ఎక్కువగా కనిపిస్తుంది. పేదలు ఈ రెండు ప్రాంతాలలో ఎక్కువగా నివశిస్తు ఉంటారు. సమాజంలో పేద, ధనిక అనే రెండు వర్గాలుగా విడిపోవడం వలన ధనిక వర్గం వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నతముగా ఉండి పేదరికంలో ఉన్న వారిపై అజమాయిషి చేయడం వలన పేదరికాన్ని సమాజమే సృష్టించినట్లయింది. పేదరిక నిర్మూలన కోసం భారతదేశంతో స్వాతంత్ర్య అనంతరం పంచవర్ష ప్రణాళికలను ఆధారంగా చేసుకొని అనేక అభివద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టినప్పటికి ఈ రోజుకి పేదరిక సమస్య పరిష్కరించలేని విధంగా ఉన్నది.

## 7.12 ముఖ్య పదకోశం :

**నిరుద్యోగం :**

ఒక వ్యక్తి పని చేయడానికి ఇష్టం కలిగి ఉండి పని లభించని స్థితిని నిరుద్యోగం అంటారు.

**సమాజం :**

మానవులు కలిసి మెలిసి పరస్పర సహకారం అందించుకుంటూ సమిష్టిగా జీవిస్తూ ఉండే నిర్థిష్ట సమూహం.

**దారిద్ర్యరేఖ :**

ఆర్థిక ప్రతికూలతను సూచించడానికి, ప్రభుత్వ సహాయం అవసరమైన వ్యక్తులను మరియు కుటుంబాలను గుర్తించడానికి భారత ప్రభుత్వం ఉపయోగించే బెంచ్ మార్క్.

**నిరక్షరాస్యత:**

చదవడం లేదా వ్రాయడం సాధ్యం కాని స్థితిని నిరక్షరాస్యత అంటారు.

**హరిత విప్ల వం :**

యాంత్రీకరణ, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడి, సంకరజాతి వంగడాలను వాడి స్వల్పకాలంలో అధిక దిగుబడిని సాధించే వ్యవసాయ విధానం.

## 7.13 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) పేదరికము అంటే ఏమిటి? పేదరిక నిర్మూలనకు గల సూచనలను వివరించండి.
2) పేదరికీ నిర్మూలనకు పంచవర్ష ప్రణాళికలు ఏ విధంగా ఉపయుక్త మయినాయి?
3) పట్టణ ప్రాంతాలలో, పేదరికం గురించి వివరించండి.
4) పేదరికం ఏర్పడుటకు గల ఆర్థిక కారణాలను వివరించండి.
5) భారత దేశంలో పేదరికానికి ముఖ్యమైన కారణము కులము – చర్చించండి.

## 7.14 ఉపయుక్త గ్రంథాలు :


1) A.R Desai : Rural Sociology in India.
2) Andre Betelle : Agrarian Social structure.
3) J.B. Chitamber : Introductory Rural Sociology
4) Daniel Thorner : Agrarian Prospects in India.
5) S.L. Doshi & P.C. Jain : Rural Sociology
6) M.S.A Rao : Urban Sociology in India.
7) Egnon E. Bergal : Urban Sociology
8) Roy Turner : India's Urban Future.
9) P.C. Joshi : Land Reforms in India : Trends and Prospects.
10) Thakur R.N : Slums and Social System
11) Venkata Rayappa K.N : Slums – A Study in Urban Problems.

# పాఠం – 8
# నిరుద్యోగము

**ఉద్దేశ్యం :**

ఈ పాఠము యొక్క ఉద్దేశ్యం నిరుద్యోగ సమస్యను గురించి చర్చించడం మరియు ఈ సమస్యను పరిష్కరించడానికి ఎన్నుకొన్న పథకాల గురించి వివరించడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**


8.1 పరిచయం

8.2 నిర్వచనం

83 నిరుద్యోగము యొక్క స్వభావము

8.4 నిరుద్యోగము యొక్క శ్వరూపం

8.5 నిరుద్యోగము – రకాలు

8.6 పట్టణాలలో నిరుద్యోగము

8.7 నిరుద్యోగ సమస్యకు కారణాలు

8.8 నిరుద్యోగ సమస్య నిర్మూలనా కార్యక్రమాలు

8.9 సారాంశం

8.10 ముఖ్య పదకోశం

8.11 స్వీయ అంచనా ప్రశ్నలు

8.12 ఉపయుక్త గ్రంథాలు


## 8.1 పరిచయం :

భారతదేశం ఎదుర్కొంటున్న ముఖ్యసామాజిక సమస్యల్లో నిరుద్యోగ సమస్య ముఖ్యమైనది. దేశంలో వున్న మొత్తం ఉద్యోగాల సంఖ్య కన్నా ఉద్యోగాల కోసం వేచివుండే వారి సంఖ్య ఎక్కువగా వుండేస్థితిని నిరుద్యోగమంటారు. నిరుద్యోగులు పనిచేసే స్థితిలో వుండి, పనిచేయడానికి సుముఖత చూపుతున్నా ఎటువంటి ఉపయోగకరమైన సంపాదనాపరమైన పరిస్థితి లేనటువంటి స్థితినే నిరుద్యోగమంటారు. కాబట్టి నిరుద్యోగం వల్ల మానవశ్రమ వనరులు పూర్తిగా నశిస్తున్నాయి.

## 8.2 నిర్వచనం :

నిరుద్యోగి అనగా 'పని చేయడానికి శక్తి, సామర్థ్యం వుండి సుముఖత వుండి ఎటువంటి ప్రతిఫలం లభించే పని దొరకని వ్యక్తి'. సామాజికంగా పరిశీలిస్తే నిరుద్యోగ మనగా 'సాధారణ పరిస్థితుల్లో పనిచేయగలిగే సామర్థ్యం వుండి, ప్రతిఫలం లేక నిర్బంధంగా కానీ పని లభించకగానీ ఒక వ్యక్తి వుండే స్థితి .

డిమెల్లో నిర్వచనం ప్రకారం, నిరుద్యోగం అనగా 'ఒకవ్యక్తి పనిచేయడానికి ఇష్టంగా సంసిద్దంగా వున్నప్పటికి ఎటువంటి పని దొరకక ప్రతిఫలం లభంచని స్థితి'.

## 8.3 నిరుద్యోగ యొక్క స్వభావము :

అభివృద్ధి చెందని దేశాలు మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు, అభివృద్ధి సాధించిన దేశాలకు మధ్య నిరుద్యోగ స్వభావము షయంలో స్పష్టమైన వ్యత్యాసం కన్పిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిరుద్యోగము స్వచ్ఛందమైనది కాదు. భారతదేశము అభివృద్ధి చెందుతున్న దేశము. ఇక్కడ సమాజ నిర్మితి లోపం వలన నిరుద్యోగం ప్రబలుతోంది. జనాభా విస్ఫోటనము, ఆర్థిక ప్రగతి మందగించడంవలన నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేకపోవటం వలన భారతదేశంలో నిరుద్యోగం ముఖ్య సమస్యగా మారింది. నిరుద్యోగానికి మూడు ప్రధాన అంశాలు :

1. వ్యక్తి పనిచేయడానికి సమర్థుడై వుండాలి.
2. వ్యక్తి పనిచేయడానికి అంగీకారంలో వుండాలి.
3. వ్యక్తి పనిచేయడానికి ఏదో ఒక పనిని వెతుక్కునే మనస్తత్వం గలిగి వుండాలి.

ఏ సమాజమైనా తన ప్రజలకు పూర్తిగా ఉద్యోగము లేక పని కల్పిస్తుంది అనుకుంటే ఆ సమాజానికి నాలుగు లక్షణాలుంటాయి.

ఎ. వ్యక్తి తన ప్రతిభా పాతవాలకు సరిపడే ఉద్యోగాన్నీ కానీ, పనిని కానీ అతి తక్కువ వ్యవధిలో పొందేటట్లు వుండాలి.

బి. ఖచ్చితంగా ప్రతిఫలం లభించే పని దొరకుతుందనే స్థితి.

సి. ఉద్యోగాలను ఆశించే వారికంటే ఉద్యోగాల సంఖ్య ఎక్కువగా వుండాలి.

డి. ఉద్యోగము లేక పనికి న్యాయమైన ప్రతిఫలం లభించాలి.

## 8.4 నిరుద్యోగం యొక్క స్వరూపము :

భారతదేశంలో 1961వ సం॥ నమోదు చేసుకొన్న నిరుద్యోగుల సంఖ్య 198.33 లక్షలు కాగా 1994వ సం॥ నికి 370.00 లక్షలయ్యింది. అదే ధంగా ద్యావంతులైన ఉద్యోగుల వారి సంఖ్య 1961వ సం॥ 5.90 లక్షలుకాగా

1994వ సం॥ మార్చి నెలనాటికి 230.00 లక్షలుగా పెరిగింది. 1996వ సం॥ జనవరి నెలనాటికి 368.90 లక్షలు 1996 వ సం॥ ఏప్రిల్ నెల 1వ తేదీ నాటికి భారతదేశంలో వున్న ద్యావంతులై ఉద్యోగం కోరే నిరుద్యోగుల సంఖ్య 7.5లియన్లు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఒయి నివేదిక ప్రకటించిన 'ప్రపంచ నిరుద్యోగము 1995' ప్రకారం భారతదేశంలో 22 శాతం మంది మగవారు నిరుద్యోగులుగా వున్నారు. ఈ సంఖ్య ప్రతి సం॥ పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అల్ప నిరుద్యోగిత రోజురోజుకు పెరిగిపోతూ వుంది.

ఆధునిక పరిశ్రమల వలన ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కేవలం 1.6 శాతం వృద్ధి మాత్రం కన్పిస్తుంది. 1992వ సం॥ లెక్కల ప్రకారం దేశంలో 23 మిలియన్ల నిరుద్యోగులున్నట్లు అంచనా వేయబడింది. 1981 – 91 మధ్య కాలంలో 2.1 శాతం జనాభాలో వృద్ధి కన్పించగా, కార్మికులు సంవత్సరానికి 2.5 శాతం పెరిగినట్లు అంచనా వేశారు. 1991 సం॥కి జనాభా మొత్తం 837 మిలియన్లు కాగా అందులో కార్మికుల సంఖ్య 315 మిలియన్లు. ఆ విధంగా జనాభా వృద్ధికంటే కూడా కార్మికుల సంఖ్య పెరిగింది. కానీ ఉద్యోగాలు మాత్రం సంవత్సరానికి 2.2 శాతం గానే గిలిపోయాయి. 2002 వ సం॥ కి 94 మిలియన్ల నిరుద్యోగులున్నారు. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992-97) ప్రకారం 17 మిలియన్ల మంది నిరుద్యోగులుండగా అందులో 7 మిలియన్ల మంది విద్యావంతులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. అల్ప నిరుద్యోగిత క్రిందికి 6 మిలియన్లమంది వస్తారు.

## 8.5 నిరుద్యోగము రకాలు :

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగము – భారతదేశంలో నిరుద్యోగం గ్రామీణ ప్రాంతంలో అధికంగా కన్పిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగాన్ని రెండు రకాలుగా విభజించారు.

ఎ. సీజనల్ నిరుద్యోగము (Seasonal unemployment)

బి. కనిపించని నిరుద్యోగము (Disguised or Personal unempoyment)

### ఎ. సీజనల్ నిరుద్యోగము :

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధానవృత్తి. కానీ వ్యవసాయం ఎక్కువగా వర్షం పై ఆధారపడడంతో, సంవత్సరం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడిన వారికి పని దొరకడం లేదు. మన పంటల ధానం శాస్త్రీయంగా లేకపోవడం, సాధారణంగా సాంప్రదాయ పంటలే వేయడంతో సం॥ లో 5 నుండి 7 నెలలవరకు పనుల్లేక ఖాళీగా వుంటారు. అదే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన తేయాకు, జనపనార, చక్కెర, నూనె మొ॥ పరిశ్రమల్లో కూడా ఈ సీజనల్ నిరుద్యోగం స్పష్టంగా కన్పిస్తుంది.

### బి. కనిపించని నిరుద్యోగము :

జనాభా స్ఫోటనం వలన మనదేశంలో వ్యవసాయరంగంపై కన్పించని నిరుద్యోగ ప్రభావం వుంది. గ్రామీణ ప్రాంతాల్లో అందరూ వ్యవసాయరంగంలో పని చేస్తున్నట్లు కనిపించినా అందరికీ సంవత్సరం పొడుగునా చాలినంత పని లభించడంలేదు. మన దేశంలో సుమారు 72 శాతం మంది వ్యవసాయం, దానిపై ఆధారపడిన ఇతర వృత్తుల్లో పనిచేస్తున్నారు. అదేవారి జీవనాధారం. 1951వ సం॥ లో 100 మిలియన్ల మంది వ్యవసాయం మరియు

వ్యవసాయంపై అధారపడిన వృత్తుల్లో నిమగ్నమై వుండగా వారి సంఖ్య 1991వ సం॥ కి 169 మిలియన్లకు చేరుకొన్నది. అనగా 60 మిలియన్ల మందికి ఉపాధి కరువై నిరుద్యోగులుగా మిగిలిపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో సం॥ కి 270 పని దినాలకుగాను 180 పని దినాలు మాత్రమే లభిస్తుండడంతో, 100 మిలియన్ల మందికే ఉపాధి దొరకగా, ఈ రంగంపై ఆధారపడిన 160 మిలియన్లలో 60 మిలియన్ల మందికి ఎటువంటి పనిదొరకడంలేదు.

సెంటర్ ఆఫ్ అడ్వాన్స్డ్ డెవలెప్మెంట్ రిసెర్చ్ (CADR) నివేదిక ప్రకారం పంజాబ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం తన కార్మికులకు సం॥ కి 270 పనిదినాలు కల్పిస్తుండగా, ఆంధ్ర, తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లో సగం పనిదినాలే దొరుకుతున్నాయి ; కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం పై ఆధారపడిన కార్మికులకు చాలా తక్కువ పని రోజులు లభ్యమవుతున్నాయి. CADR నివేదిక ప్రకారం 20 శతాబ్దానికి 180 మిలియన్ల మందికి గాను 120 మిలియన్ల మందికే ఉపాధి దొరుకుతుంది. మిగిలిన 60 మిలియన్లమంది నిరుద్యోగులుగా వుంటారు. ఈ నివేదిక ప్రకారం నిరుద్యోగులు ఉత్తరప్రదేశ్లో 104 లక్షలు, బీహార్లో 100 లక్షలు, ఆంధ్రప్రదేశ్ లో 80 లక్షలు, తమిళనాడులో 66 లక్షలు గా వున్నారు.

## 8.6 పట్టణాల్లో నిరుద్యోగము :

### 1) పారిశ్రామిక రంగంలో నిరుద్యోగులు :

పరిశ్రమల స్థాపనలో జాప్యం, పరిశ్రమలు ఖాయిలాపడడం, పట్టణాల్లో జనాభా అంచనాలకు మించి పెరగడం, యంత్రాల వినియోగం పెరగడం, గ్రామీణ ప్రాంతంనుండి వలస మున్నగు కారణాలవలన పట్టణాల్లో నిరుద్యోగం పెరుగుతున్నది. పరిశ్రమల్లో ఉపాధికోరే వారి సంఖ్య పెరిగింది, అదే నిష్పత్తిలో పరిశ్రమలలో ఉద్యోగాలు పెరగలేదు. చాలా పరిశ్రమలు మూతపడడంతో కార్మికులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు.

### 2) మధ్యతరగతి, విద్యావంతుల్లో నిరుద్యోగులు :

పట్టణాల్లో విద్యావంతులకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా జీవిస్తున్నారు. ఈ సమస్య పట్టణ మధ్య తరగతి కుటుంబాల్లో విపరీతంగా కన్పిస్తుంది. విద్యారంగంలో ఇటీవలి కాలంలో వచ్చిన మార్పుల వలన విద్యావకాశాలు మెరుగవడంతో విద్యను పూర్తిచేస్తున్న యువతీ, యువకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అందుకు అణుగుణంగా ఉపాధి అవకాశాలు పెరగడంలేదు. 1962 సం॥ లో 5.9 లక్షల మంది విద్యావంతులు నిరుద్యోగులుగా వుండగా 1994 సం॥ కి 230.50 లక్షల మంది విద్యావంతులు నిరుద్యోగులుగా మిగిలారు.

## 8.7 నిరుద్యోగ సమస్యకు కారణాలు :

### 1) జనాభా స్ఫోటనము :

మనదేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రధానకారణం జనాభా పెరుగుదల. 2.5 శాతం జనాభా వృద్ధి వలన ప్రతి సం॥ 4 మిలియన్ల మంది కార్మిక రంగానికి అదనంగా వచ్చిచేరుతున్నారు. అందరికి ఉపాధి కల్పించడం పెద్ద సవాలుగా మారింది.

### 2) మందగించిన అభివృద్ధి :

అభివృద్ధి పథం అనుకొన్న లక్ష్యాలను చేరుకోకపోవడంతో ఆర్థిక అభివృద్ధి నశించి, ఉపాధి అవకాశాలు మృగ్యమై పోతున్నాయి.

### 3) వ్యవసాయరంగం వెనుకబడటం :

సాంప్రదాయ పద్ధతుల్లోనే వ్యవసాయం చేయడం, ఆధునిక పద్ధతులను అవలంబించక పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలో ఉత్పత్తి, ఉపాధి రంగంల్లో అభివృద్ధి కన్పించడం లేదు.

### 4) పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడడం :

ప్రపంచ మార్కెట్లో పోటీకి తగ్గట్టు ఉత్పత్తి మరియు నాణ్యత లేకపోవడం, మూలధనం లేకపోవడం, సాంకేతిక విజ్ఞానం లేకపోవడం, ముడిసరకుల లేకపోవడం, సరిపడి నంత విద్యుత్తు లేకపోవడం మొదలగు కారణాల వలన పరిశ్రమల్లో అభివృద్ధి కుంటుపడింది.

### 5) వలస :

గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు విపరీతంగా వలస రావడంతో నైపుణ్యంలేని వారికి ఉపాధి దొరకడం దుర్లభమైనది.

### 6) నేటి విద్యావిధానము :

ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, విద్యావంతులు ఎక్కువకావడం, ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వలేని విద్యావి ధానం, సాంకేతిక పరిజ్ఞానం అసంపూర్తిగా వుండడం మొదలగు కారణాల వలన విద్యావంతులు నిరుద్యోగులుగా మిగిలారు. స్వయం ఉపాధి రంగం పట్ల అనాసక్తితో యువకుల్లో నిరుత్సాహం, నిర్లిప్తత పెరిగిపోతున్నది.

## 8.8 నిరుద్యోగ సమస్య నిర్మూలనా కార్యక్రమాలు :

ఈ సమస్య నిర్మూలనకు ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశ పెట్టింది. పంచవర్ష ప్రణాళికల్లో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు పథకాలు :

a) గ్రామీణ పనుల పథకం (Rural Works Programme).

b) సన్నకారురైతులు, వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజెన్సీలు (Marginal and Agricultural Labourers (MFAL) Development Agencies).

c) చిన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీలు (Small Farmers' Development Agencies).

d) అర మిలియన్ ఉద్యోగాల పథకం (Half-a-Million Job Programme).

e) కరువుప్రాంత పథకం (Drought Area Programme).

(f) గ్రామీణ ఉద్యోగాలకై ఋణ సదుపాయం (Cash Programme for Rural Employment).

g) పనికి ఆహార పథకము (Food-for-Work-Scheme).

h) సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకము (Integrated Rural Development Programme- IRDP).

i) భూలేని గ్రామీణ నిరుపేదల ఉపాధి గ్యారంటి పథకము. (Rural Landless Employment Guarantee Programme- RLEGP).

j) జవహర్ రోజ్ గార్ యోజన Jawahar Rozgar Yojana (JRY).

k) గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణ (Training of Rural Youth for Self Employment- TRYSEM).

## 8.9 సారాంశం :

సాధారణ పరిస్థితితులో పని చేయడానికి ఆసక్తిని కలిగి ఉండి ఎటువంటి పని లభించని పరిస్థితిని నిరుద్యోగముగా భావిస్తారు. అభివృద్ధి చెందని మరియు చెందుతున్న దేశాలలో స్పష్టముగా కనిపెంచే సమస్య నిరుద్యోగం. అధికముగా పెరుగుతున్న జనాభ మరియు మరియు ఆశించినంత అభివృద్ధి సాధించలేకపోవడం నిరోద్యోగ సమస్యకు ప్రధాన కారణాలు. నిరుద్యోగం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలతో వేరు వేరుగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. వ్యవసాయం అనేది ఎక్కువగా వర్షాభావ పరిస్థితుల మీద ఆధారపడపం వలన, సంవత్సరం మొత్తం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడిన వారికి ఆశించినంత పని దొరకడం లేదు. తద్వారా గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ నిరుద్యోగం ఎక్కువగా కనిపిస్తుంది.

పట్టణాలలో జనాభ పెరుగుదల మరియు పరిశ్రమల స్థాపనలో జాప్యం, పరిశ్రమలు దివాలా తీయడం, యంత్రములు వినియోగం, గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు మొదలగు కారణాలు పట్టణ నిరుద్యోగ పెరుగుదలకు కారణమవు తున్నాయి. నిరుద్యోగ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయి.

## 8.10 ముఖ్య పదకోశం :

**విద్య :**

భోధన, నిర్ధిష్ట నైపుణ్యల అభ్యాసనల సమీకరణం. మరియు విశాలమైన భావంలో, పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడం.

**ఉపాధి :**

మనిషి యొక్క జీవిత అవసరాల కోసం ఎంచుకున్న ఆదాయ మార్గం.

**సాంకేతిక పరిజ్ఞానం :**

పునరుత్పత్తి మార్గంలో ఆచరణాత్మక లక్ష్యాలను సాధించడానికి జ్ఞానాన్ని ఉపయోగిచడం.

**మూలధనం:**

వస్తువులు మరియు సేవల యొక్క తరువాత ఉత్పత్తికి ఉత్పాదకత ఇన్–పుట్ గా ఉపయోగించబడే మన్నికైన ఉత్పత్తి వస్తువులు.

## 8.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) నిరుద్యోగం గురించి ఒక వ్యాసం వ్రాయండి

2) నిరుద్యోగం ఏర్పడడానికి గల సామాజిక, ఆర్థిక కారణాలను వివరించండి.

3) నిరుద్యోగ నిర్మూలనకు సూచనలు వ్రాయండి.

## 8.12 ఉపయుక్త గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1) | A.R Desai | : | Rural Sociology in India. |
| 2) | Andre Betelle | : | Agrarian Social structure. |
| 3) | J.B. Chitamber | : | Introductory Rural Sociology |
| 4) | Daniel Thorner | : | Agrarian Prospects in India. |
| 5) | S.L. Doshi & P.C. Jain | : | Rural Sociology |
| 6) | M.S.A Rao | : | Urban Sociology in India. |
| 7) | Egnon E. Bergal | : | Urban Sociology |
| 8) | Roy Turner | : | India's Urban Future. |
| 9) | P.C. Joshi | : | Land Reforms in India : Trends and Prospects. |
| 10) | Thakur R.N | : | Slums and Social System |
| 11) | Venkata Rayappa K.N | : | Slums – A Study in Urban Problems. |

# పాఠం – 9
# ఆరోగ్య సంరక్షణ

**ఉద్దేశ్యం :**

ఈ పాఠము యొక్క ఉద్దేశ్యం ఆరోగ్య సమస్యలను గురించి చర్చించడం మరియు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఎన్నుకొన్న పథకాల గురించి వివరించడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

9.1 పరిచయం

9.2 ఆరోగ్యము – సమాజము

9.3 ఆరోగ్య ప్రణాళికలు

9.4 సాధించిన

9.5 పరిమితులు

9.6 ప్రాధ క ఆరోగ్య కేంద్రాలు లక్ష్యాలు

9.7 రోగ నిరోధక కార్యక్రమాలు (Immunisation Programmes)

9.8 మాతా – శిశు ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు

9.9 పౌష్టికాహారం

9.10 రోగ నిరోధక కార్యక్రమాలు

9.11 త్రాగునీటి సరఫరా మరియు పరిశుభ్రత

9.12 సారాంశం

9.13 ముఖ్య పదకోశం

9.14 స్వీయ అంచనా ప్రశ్నలు

9.15 ఉపయుక్త గ్రంథాలు

## 9.1 పరిచయం :

మనదేశంలో అనారోగ్యము, ఆరోగ్య రక్షణలో లోపాలు ముఖ్యమైన సమస్యలు. ఈ సమస్యల ప్రభావము మానవ వనరుల అభివృద్ధిపైనే కాక జాతీయ అభివృద్ధిపైన, ఆర్థికాభివృద్ధి పైన మరియు సామాజిక ఐక్యత పై కూడా ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రభుత్వము ఈ సమస్యలను నిర్మూలించడానికి వివిధ జాతీయ స్థాయి పథకాలను ప్రవేశ పెట్టింది.

## 9.2 ఆరోగ్యము సమాజము :

సమాజము యొక్క ఆరోగ్యస్థితి ఆ సమాజపు ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మత వ్యవస్థలతో సన్నిహిత సంబంధాలను కలిగి వుంటుంది. ఈ వ్యవస్థలలో సమూలమైన మార్పులు తీసుకురాగలిగితే ప్రజారోగ్యము నిలకడగా వుంటుంది. మనకు స్వాతంత్ర్యము సిద్ధించిన సమయంలో దేశంలో ఆరోగ్య స్థితి అధ్వాన్నంగా వుండేది. అరకొర సౌకర్యాలు కూడా పట్టణ ప్రాంతాలకే పరిమి తమయ్యాయి. భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం పౌష్టికాహార స్థితిని మెరుగుపరచడం, ప్రజల జీవన స్థాయిని పెంచడం, ప్రజారోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రభుత్వం యొక్క ప్రాథమిక విధులను పేర్కొంటున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్యాన్ని ఇలా నిర్వచించింది ; 'ఆరోగ్యమంటే సంపూర్ణ శారీరక, మానసిక, సామాజికంగా ఉన్నతమైన జీవితం గడపటమే. కేవలం రుగ్మతలు లేనందువలన ఆరోగ్యవంతుడనలేము. " వీలైనంత వరకు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడం ప్రతి పౌరుని ప్రాథ మిక హక్కు. ఆరోగ్య క్షేత్రంలోనే కాదు సామాజిక, ఆర్థిక క్షేత్రాల్లో తగు చర్యలు తీసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రతి పౌరుడు తయారుకావాలి. ఇది ముఖ్యమైన సామాజిక లక్ష్యం కావాలి' ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఆల్మా ఆటా సమావేశం డిక్లరేషన్ ప్రకారం 'అందంకీ 2000 సం॥ నాటికి ఆరోగ్యం అనే దానిపై భారతదేశం సంతకం చేసింది.

## 9.3 ఆరోగ్య ప్రణాళికలు :

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల్లో ఆరోగ్య సేవల కల్పనకు కావలసిన మౌళిక సదుపాయాలను కలిగించడానికి సమాయత్తమయ్యారు. ప్రాథుమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లా మరియు తాలూకా ఆసుపత్రులను ఏర్పాటుచేయమని భోరె (Bhore) కమిటీ సిపార్సులను అమలు చేశారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై దృష్టి నిలిపారు. నాలుగు, ఐదు పంచవర్ష ప్రణాళికల్లో ఆరోగ్యము, కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత, అంటురోగాల నిరోధాన్ని లక్ష్యంగా వాడుకొన్నారు. 1983వ సం॥ జాతీయ ఆరోగ్య ప్రణాళికను తయారుచేసి ఆల్మా ఆటా డిక్లరేషన్ (అందరికీ 2000 సం॥ నాటికి) జయవంతం చేయడానికి పలు వ్యూహాలు రూపొందించారు. ఏడు, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికల్లో – తల్లులకు, శిశువుకు, అంగవైకల్యం వున్నవారికి ప్రత్యేక వైద్య సదుపాయాలు పొందుపరిచారు. 1990 సం॥ నుండి ఆరోగ్య సేవల విస్తరణ, మౌళిక సదుపాయాల కల్పన, నిపుణుల నియామకం మొ॥ వాటికి ప్రాధాన్యతను ఇచ్చారు.

## 9.4 సాధించిన :

ప్రణాళికా బద్దంగా, వ్యూహాత్మకంగా ఆరోగ్య సేవలను విస్తరించడం వలన మంచి ఫలితాలు వచ్చాయి. 1941–51వ సం॥ మధ్య వున్న క్రూడ్ మరణాల రేట్లు వెయ్యిమందికి 27 మంది వుండగా, 1988 సం॥ నాటికి వెయ్యిమందికి కేవలం 11 మందిగా నమోదయ్యింది. అదే విధంగా శిశుమరణాలు 1941–51వ సం॥ వెయ్యి శిశువులలో 169 మంది మరణించగా, 1971 సం॥కి 129 శిశువులు, 1988 సం॥ కి 94 శిశుమరణాలు నమోదయ్యాయి. అలాగే ఒకప్పటి ప్రాణాంతకమైన మశూచి వ్యాధిని 1970 సం॥ మధ్య కాలానికి పూర్తిగా నిర్మూలించగలిగారు.

తర్వాత చాలా అంటురోగాలు వ్యాప్తిని అరికట్టగలిగారు. అదే విధంగా స్వాతంత్ర్యం నాటికి సంవత్సరానికి 7.5 లక్షల మరణాలను, 1986వ సం॥ నికి 15,000 మరణాలకు తగ్గించగలిగారు. 40 సం॥లో ఆరోగ్య మౌళిక సదుపాయాల్లో కూడా విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకొన్నాయి.

1987వ సం॥ మార్చి 31 నాటికి ఈ క్రింది సౌకర్యములు కలవు.

| | |
|---|---|
| ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | 16,449 |
| సబ్ సెంటర్లు | 1,09,644 |
| సముదాయ ఆరోగ్య కేంద్రాలు | 1,293 |
| శిక్షణపొందిన మంత్రసానులు | 5,59,000 |
| గ్రామీణ ఆరోగ్య సహాయకులు | 3,92,000 |
| బహుళార్థ ఆరోగ్య సేవకులు (స్త్రీలు) | 1,08,000 |
| (పురుషులు) | 85,000 |
| వైద్యవృత్తిని అవలంబించేవారు | 6,00,000 |
| వీరిలో అల్లోపతి వైద్యాన్ని అవలంబించేవారు | 3,00,000 |
| నర్సులు | 1,50,000 |
| ఎడ్ వై ఫ్స్ | 1,50,000 |

1941-51 సం॥ నాటికీ జీవన ప్రమాణం 32 సం॥కాగా, 1985-86 సం॥ నాటికి జీవన ప్రమాణం 55 సం॥రాలకు పెరిగింది. 1990-2000 సం॥ నాటికి జీవన ప్రమాణం 60 సం॥లు అయినది.

## 9.5 పరిమితులు :

పంచవర్ష ప్రణాళికలు ఆరోగ్యవ్యవస్థ ఏర్పాటులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించలేదు. మౌళిక సదుపాయాల కల్పనలో, గ్రామీణ, పట్టణాల మధ్య ఆరోగ్య సేవల కల్పనలో, ప్రాంతాల వారీ కేటాయింపుల్లో విపరీతమైన అసమానతలు చోటుచేసుకొన్నాయి. ఆరోగ్యవసతుల కల్పనలో తీవ్రజాప్యం, జనాభా విస్ఫోటనాన్ని అదుపు చేయలేకపోవడం ఈ నాటికీ ప్రముఖమైన సమస్యలుగా దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. పాశ్చాత్య దేశాలు విధానాలను, ప్రణాళికలను మనం అనుకరించడం వలన తీవ్రనష్టాలకు గురి అయ్యాము.

ఆసుపత్రులలో లభించే ఆరోగ్యసేవలు పేదవారికి లభించినప్పటికి, సాంకేతికంగా ఉన్నతమైన సేవలు, ఖరీదైన మందులు సమాజంలోని ఉన్నత వర్గాల వారికే ఎక్కువగా లభిస్తున్నాయి. గ్రామీణ నిరుపేదలకు ఆరోగ్య సేవలు చాలీ చాలకుండా లభ్యమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో విఫలమవడంతో

ఆరోగ్యము, విద్య అను రెండు ప్రధాన అంశాలకు వారు దూరమయ్యారు. పట్టణాల్లో విద్య, ఆరోగ్య వ్యవస్థలు మెరుగుపడ్డాయనడంలో అతిశయోక్తి లేదు.

అంటురోగాల వ్యాప్తిని అరికట్టడంలో జననాల సంఖ్యను తగ్గించడంలో గత నాలుగు దశాబ్దాలుగా పురోభివృద్ధి కనిపించినా, సాధారణ ఆరోగ్య అంశాలు మెరుగుపడలేదు. చాలామంది గ్రామీణులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు తెలియకపోవనడంలో అతిశయోక్తి లేదు. వాటిని సరిగ్గా వియోగించుకోవడంలో అప్రమత్తంగా లేరు. రోగాలు, పౌష్టికాహార లేమి, స్త్రీలు, శిశువుల మరణాల రేట్లు పెరగడం సాధారణ విషయంగా మారిపోయింది. ఐదు సంవత్సరాల వయస్సు పిల్లల్లో పలురకాల వ్యాధుల వలన ఎంతో మంది ప్రాణాలు వదులుతున్నారు. బీహారు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో శిశుమరణాలు 100 మందికి 80 వుండడం సభ్య సమాజాన్ని తలదించుకొనేలా చేస్తున్నది. ఈ విషయంలో కేరళ, పంజాబు, ఉత్తర – తూర్పు రాష్ట్రాల్లో 100 మంది శిశువులకు 15–20 మంది మాత్రమే మరణిస్తున్నారు. రోగ నిరోధక శక్తి కలిగించే ఆరు రకాల సూదిమందులపై ఇంతవరకు గ్రామీణ, పట్టణ నిరు పేదల్లో అవగాహన కల్పించడంలో విఫలమయ్యాము. రక్షిత మంచినీటి సౌకర్యంలేక, ఎంతో మంది అతిసార వ్యాధి బారినపడి కన్నుమూస్తున్నారు. ఆరోగ్య సేవలకోసం జాతీయ బడ్జెట్లో కేటాయించిన 4 నుండి 10 శాతం జనాభాపరంగా ప్రపంచంలో రెండో పెద్ద దేశమైన మన దేశంలో చాలా తక్కువ. చాలా రాష్ట్రాలు 10 శాతం కంటే తక్కువ నిధులను ఆరోగ్య పరిరక్షణకు వినియోగిస్తున్నాయి. కేరళ, తమిళనాడు, కొన్ని ఉత్తర – తూర్పు ప్రాంత రాష్ట్రాలు మాత్రం 10 శాతం కంటే ఎక్కువ వినియోగిస్తున్నాయి. నిధుల మంజూరు రాష్ట్ర జనాభా ప్రాతిపదికను బట్టి, సమస్య ప్రాధాన్యతను బట్టి, పేదరిక శాతాన్ని బట్టి కేటాయించబడడం లేదు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సేవల కల్పనలో విపరీతమైన తేడాలు చూడవచ్చును. శిక్షణ మరియు వనరుల వినియోగం, సముదాయంలో పాల్గొనే చొరవ కరువయ్యాయి.

## 9.6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లక్ష్యాలు :

1. ఆరోగ్య పరిరక్షణ ప్రజలందరికీ అందుబాటులో వుండాలి. ప్రజలకు అవసరమైన, ఆమోదయోగ్యమైన, భరించే విధంగా తయారు చేయడం.
2. ప్రాథమిక కేంద్రాలను సామాజిక వ్యవస్థలుగా శాస్త్రీయ నిర్వహణకు, వృత్తి నిర్వహణ శిక్షణకు ప్రాధాన్యతను ఇవ్వడం.
3. స్థానిక వనరులు, స్థానిక నైపుణ్యాన్ని గుర్తించి మెరుగుపరచి ఆరోగ్య పరిరక్షణలో, సేవలు అందించడంలో అభివృద్ధిపరచడం.
4. సాంకేతిక అభివృద్ధికి, సామాజిక వ్యవస్థలకు మధ్య సమన్వయం.
5. ఆరోగ్య సేవలందించడంలో అన్ని అంశాల సమగ్ర సమన్వయం.
6. స్థానిక సమస్యలకు ప్రాధాన్యత.
7. ప్రాథమిక ఆరోగ్య– రక్షణ యంత్రాంగానికి ముఖ్య అంగాలైన ప్రణాళిక మరియు నిర్వహణలో కేంద్రికరణ.

**మౌళిక సదుపాయాల కల్పన :**

కనిష్ఠ అవసరాల కార్యక్రమంలో భాగంగా, జనాభాను బట్టి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**సముదాయ ఆరోగ్య కేంద్రాలు (Community Health Centres-CHCs) :**

ఇవి 30 పడకల ఆసుపత్రులు. ప్రతి లక్షమంది జనాభా వుండే ప్రాంతంలో / పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది. నలుగురు ప్రత్యేక నైపుణ్యం గల వైద్యులుంటారు. అందులో ఒక చిన్న పిల్లల డాక్టరు, స్త్రీల వ్యాధులకు మరొక డాక్టరు వుంటారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (Primary Health Centres-PHCs) :**

ప్రతి 30,000 జనాభాగల ప్రాంతానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. కనీసం ముగ్గురు డాక్టర్లు వారిలో ఒకరు స్త్రీల వ్యాధుల నిపుణులు ఉంటారు.

**సబ్ సెంటర్లు :**

ప్రతి 5000 మంది జనాభాకు ఒక సబ్ సెంటరు ఏర్పాటు చేశారు. ఐదు కిలో మీటర్ల పరిధిలోని ప్రజలు అత్యవసర వైద్య సదుపాయాలను వినియోగించుకునే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేశారు.

వాస్తవానికి వినియోగంలో ఎన్నో ఇబ్బందులున్నాయి. వైద్య సిబ్బంది కొరత వున్నది. వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో, కొండప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాలలో పనిచేయడానికి ఇష్టపడకపోవడంతో ఎన్నో ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. అత్యవసరమైన మందుల కొరత అన్ని ప్రాథమిక, సముదాయ ఆరోగ్య కేంద్రాల్లో వున్నది. సబ్సెంటర్లలో ఒక్క ఆయా మాత్రమే వుంటారు. కాబట్టి ఆమె ఒక్కటే చాలాగ్రామాలు తిరగవలసి వుంటుంది. అక్కడ బహుళార్ధక ఆరోగ్య కార్యకర్తలను (ఒక స్త్రీ, ఒక పురుషుడు) నియమిస్తే మంచి ఫలితాలు వుంటాయి. కానీ వారికిచ్చే శిక్షణ ఎంత వరకు సముదాయానికి ఉపయోగపడుతుందనేది ప్రశ్నార్థకమే.

## 9.7 రోగ నిరోధక కార్యక్రమాలు :

యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం (UIP) చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. ఆరు ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడంలో సఫలీకృతమవుతున్నది (Tetanup).

**ఎ) ధనుర్వాతము :**

ఈ కార్యక్రమాల విస్తరణ వలన 1990 సం॥ నికి 85 శాతం మంది మహిళలకు సూదిమందు ఇవ్వడంలో కృతకృత్యులయ్యారు. కాబట్టి ప్రతి వెయ్యిమంది శిశు జననాలలో ఒక్క శిశువు మాత్రమే ధనుర్వాతము వలన మరణించడం సంభవించింది. అదే గతంలో గ్రామీణ ప్రాంతాల్లో 13.3 మంది, పట్టణ ప్రాంతాల్లో 3.2 మంది శిశువులు మరణించేవారు.

### బి) పోలియో-మైలిటిస్ :

పోలియో వ్యాధిపై విస్తారంగా ప్రచారం జరుగుతున్నది. వెయ్యిమంది శిశువుల్లో 1.5 నుండి 1.7 మంది శిశువులు పట్టణ ప్రాంతాల్లో, 1.6 నుండి 1.8 మంది శిశువులు గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి బారిన పడినట్లు 1990 సం॥ నివేదికలు తెలియజేస్తున్నాయి.

### సి) ఇఈ ఏ :

ఈ సూదిమందు వలన 1988 మార్చి నాటికి సంవత్సరపు లోపు పిల్లల్లో 72 శాతం మంది పిల్లలకు రక్షణ కలిగింది.

### డి) డి.పి.టి. Measles :

ఈ వ్యాధికి ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్సిన్ పొందుపర్చడం జరుగుతుంది.

## 9.8 మాతా శిశు ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు :

ఆరోగ్య పరిరక్షణలో స్త్రీ మరణాలు, శిశుమరణాలను తగ్గించడం మరియు శిశు ఆరోగ్యం ప్రధాన అంశాలుగా పరిగణింప బడ్డాయి. మాతా శిశు సంరక్షత సేవలకు ఆరోగ్య వ్యవస్థలో ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగింది. కాన్పు సమయంలో తల్లులకు లభించే ఆరోగ్య సేవలను బట్టి తల్లుల మరియు పిల్లల మరణాల సంఖ్య ఆధారపడి వుంటుంది.

ప్రసవ సమయంలో శిక్షణ పొందిన సిబ్బంది హాజరు కావడంలో శిశుమరణాల సంఖ్య 138 నుండి 102 కు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ పొందిన సిబ్బంది హాజరు కావడం 26.3 శాతం నుండి 30.5 శాతంకు పెరిగింది. అలాగే పట్టణ ప్రాంతాల్లో 65.8 శాతం నుండి 72.3 శాతం హాజరు కావడం పెరిగింది. కావున శిశు మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టింది.

## 9.9 పౌష్ఠికాహారం :

వ్యక్తుల జీవనస్థాయిని నిర్ణయించడంలో పౌష్ఠికాహార పాత్ర ప్రముఖ పాత్ర వహిస్తుంది. ముఖ్యంగా పిల్లల్లో పౌష్ఠికాహార పాత్రను విస్మరించలేము. పౌష్ఠికాహార లేమి మరణ శాతంపై, ఆరోగ్యంపై, జీవన ప్రమాణం పై తన ప్రభావాన్ని చూపుతుంది.

మన దేశంలో 39.9 శాతం గ్రామీణ ప్రజలు, 2.7 శాతం పట్టణ ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. పౌష్ఠికాహార లేమి అనే ప్రధాన సామాజిక సమస్య దారిద్ర్యం, నిరుద్యోగం వలన ఉత్పన్నమైన జటిలమైన సమస్య. ఈ పౌష్టికాహార లేమి ముఖ్యంగా శిశువుల్లో, చిన్న పిల్లల్లో, బాలింతలు, గర్భిణీస్త్రీలలో ఎక్కువగా వుంటుంది. వీరంతా నిరుపేదలే. ఈ పౌష్ఠికాహారం లేకపోవడం మూలాన రక్తహీనత, రే చీకటి, గొంతువాపు మొదలగు రుగ్మతలు కలుగును.శిశువుల్లో, చిన్నపిల్లల్లో, గర్భిణీస్త్రీలల్లో, బాలింతల్లో పౌష్ఠికాహార లేమిని సరిదిద్దడానికి అనేక రకాల పథకాలు ప్రవేశ పెట్టారు.

ఎ. సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు

బి. ప్రత్యేక పౌష్ఠికాహార పథకాలు

సి. బాలవాడి పౌష్ఠికాహార పథకాలు

డి. మధ్యాహ్న భోజన పథకము

ఇ. గోధుమతో తయారుచేసిన అనుబంధ ఆహారము

ఈ పథకాల వలన సుమారు 25 మిలియన్ల శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు లాభపడుతున్నారు.

## 9.10 రోగ నిరోధక కార్యక్రమాలు :

ముఖ్యమైన అంటువ్యాధులను, ఇతర వ్యాధులను నిర్మూలించడానికి, పూర్తిగా నిరోధించడానికి పలు పథకాలతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎక్కువ శాతం నిధులను మంజూరు చేస్తున్నది. జాతీయ స్థాయిలో నివారించడానికి, పూర్తిగా నిర్మూలించడానికి ఈ క్రింది వ్యాధులను ఎంచుకొన్నారు.

ఎ. మలేరియా

బి. కాలాఅజార్

సి . జపనీస్ ఎన్ సెఫలిటిస్ మెదడువాపు

డి . కుష్ఠు

ఇ. క్షయ

ఏఫ్. అంధత్వము

జి. ఎయిడ్స్

హెచ్. అతిసార

ఐ. కేన్సర్

జె. గొంతువాపు

కె. గినియపురుగు నిర్మూలన

ఎల్. మధుమేహ వ్యాధి

ఎమ్. వృత్తిపరమైన ప్రమాణాలు

ఎన్. ఊపిరితిత్తుల వ్యాధులు

## 9.11 త్రాగునీటి సరఫరా మరియు పరిశుభ్రత :

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో జాతీయ త్రాగునీటి సరఫరా పథకాన్ని 1954వ సం॥ లో ప్రారంభించారు. తర్వాత నిధులు మంజూరు చేయడంతో రక్షిత మంచినీరు సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చినా, తృప్తికరంగా కార్యక్రమాలు చేపట్టలేదు. 1980 మార్చి నాటికి రెండు లక్షల గ్రామాలలో నివసించే 160 మిలియన్ల మందికి కనీసం త్రాగు నీటి సౌకర్యం కల్పించబడలేదు.

వందలకొలది చిన్న చిన్న పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యాల కల్పన, పరిశుభ్రత, మురుగు కాల్వల నిర్వహణ లోపభూయిష్టంగా తయారు చేయడంతో రోగాల సంఖ్య పెరిగి, నీటి కాలుష్యం వలన వచ్చేజబ్బులు నానాటికీ పెరిగిపోతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి కొరతను నివారించడానికి భారత ప్రభుత్వం 1986 సం॥ ఆగష్టు నెలలో ఒక Technology Mission ను ఏర్పాటుచేసింది. 1990 వ సం॥ నాటికి త్రాగునీటి కొరత సమస్యను అధిగమించాలని, నిరాటంకంగా త్రాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యాలను ఎంచుకొన్నారు. ఈ లక్ష్యాలను సమర్థవంతంగా అధిగమించుటకు మరో ఐదు సబ్ – మిషన్స్ ప్రవేశ పెట్టారు. అవి :

1. గినియాపురుగు నిర్మూలన.
2. ఫ్లోరొసిస్ నియంత్రణ.
3. త్రాగునీటి నుండి ఇనుమును వేరు చేయడం.
4. నీటి లవణసాంద్రతను తగ్గించడం.
5. భూగర్భ జలాలను పరిరక్షించడం.

### ఆరోగ్య సంరక్షణ అందుబాటు : ప్రధాన అంశాలు (Access to Health Care : Critical Issues)

సమాజ స్థిరీకరణకు, ఆరోగ్య కేంద్ర స్థాయి మధ్య సంబంధం వుందని పెక్కు సామాజిక విశ్లేషణల వలన తెలుస్తున్నది. స్థిరీకరణలోని దిగువ వర్గాల కు ఉన్నతమైన, శ్రేష్ఠమైన, ఆరోగ్య సేవలు అందడంలేదు. ఎందుకంటే ఆరోగ్య పరిరక్షణ పంపిణిలో అసమానతలు చోటుచేసుకొన్నాయి. అలాగే ఉన్నతమైన ఆరోగ్యానికి దోహదంచేసే పరిస్థితులలోను అసమానతలు చోటుచేసుకున్నాయి.

ఆరోగ్యానికి దోహదం చేసే పౌష్టికాహారము, ఆదాయము, పరిసరాల పరిశుభ్రత, జీవనస్థాయి మొదలగు అంశాలలో దిగువ వర్గాల ప్రజలు వెనుకబడడంతో వారి ఆరోగ్య స్థాయి ఆశించినంతగా పెరగలేదు.

సమాజంలో ఆదాయము మరియు ఆరోగ్యము అనే ప్రముఖ అంశాల్లో అసమానతలతో కూడిన పంపిణీ వుండడంతో ప్రాణాంతకమైన, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువ స్థాయి ఉద్యోగులలో, నిరుద్యోగులలో కన్పిస్తుంది. అదే విధంగా ఒక సంవత్సరానికి ఒక వ్యక్తి పనిచేసే దినాల సంఖ్య ఆ వ్యక్తి ఆరోగ్యంతో ముడిపడి వున్నది.

కైరో సమావేశంలో నివేదిక ప్రకారం 50 శాతం విదేశీ సహాయం మరియు 50 శాతం అంతర్గత ప్రభుత్వ ఖర్చు కలిపి పేదలకు ఉద్యోగాల రూపకల్పనకు, నిరుపేదలకు ఆదాయ కల్పనకోసం వెచ్చించాలని సూచిస్తుంది. అదే విధంగా 20 శాతం సహాయం మరియు 20 శాతం ప్రభుత్వ ఖర్చు (Popularly known as 20:20 formula) రెండింటినీ కలిపి మౌళిక సామాజిక సేవల కల్పనకు వెచ్చించాలని సూచిస్తున్నది.

ప్రస్తుతం విదేశీ సహాయ నిధులలో 2 శాతం ప్రాథమిక విద్యకు, 4 శాతం ప్రాథమిక ఆరోగ్యానికి, 2 శాతం కంటే తక్కువ కుటుంబ నియంత్రణకు వెచ్చిస్తున్నాము. ఆశించిన ఫలితాలను పేదలు అనుభవించ లేకపోతున్నారు. మరో విశేషమేమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో వున్న ఆరోగ్య వసతులను సరిగ్గా వినియోగించుకోలేకపోతున్నారు. చాలామంది గ్రామీణులు ఇంకా మూఢనమ్మకాలతో మానవాతీత శక్తులను నమ్ముతున్నారు. మరికొందరు నకిలి వైద్యులను నమ్మడం సాధారణ విషయం. ఏ రాష్ట్రమైనా ఆరోగ్య సదుపాయాల కల్పనలో ముందుంటే ఆ రాష్ట్రము ఆర్థికంగా కూడా ముందంజ వేస్తుందనడానికి కేరళ రాష్ట్రాన్ని ఉదహరించవచ్చును.

## 9.12 సారాంశం :

ఒక సమాజము యొక్క ఆరోగ్య స్థితి ఆ సమాజపు ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మత వ్యవస్థలతో సంబంధం కలిగి ఉంటుంది. మన దేశంలోని ముఖ్యమైన సమస్యలు అనారోగ్యం, ఆరోగ్య రక్షణలో లోపాలు. వీటి యొక్క ప్రభావం మానవుల యొక్క అభివృద్ధి పైనే కాకుండా, జాతీయ, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిపై కూడా ప్రభావం చూపుతాయి. సంపూర్ణ శారీరక, మానసిక, సామాజికంగా ఉన్నతమైన జీవితం గడపడమే ఆరోగ్యం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించింది. వ్యక్తి యొక్క జీవన స్థాయిని నిర్ణయించడంలో పౌష్ఠికాహార పాత్ర ముఖ్యమైనవి. ఇది పిల్లలకు అత్యంత ముఖ్యమైనది. పౌష్టికాహార లేమి ఆరోగ్యం, జీవన ప్రమాణముపై ప్రభావాన్ని చూపుతుంది. అందులో భాగంగా స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ పంచవర్ష ప్రణాళికలు రూపొందించి ఆరోగ్య సంరక్షణకు మరియు వ్యక్తి జీవన ప్రమాణాలు పెంచడానికి ఎంతో కృషి చేస్తున్నది. అనేక కార్యక్రమాలను రూపొందించి ప్రజల ఆరోగ్యాంపై దృష్టి పెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి

## 9.13 ముఖ్య పదకోశం :

**పౌష్టికాహారం :**

ఆరోగ్యముగా ఉండుటకు, అనారోగ్యపాలు కాకుండా శక్తివంతంగా ఉంచి జీవన పరిమాణము మెరుగుపరటానికి తీసుకునే ఆహారమే పౌష్ఠికాహారం.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) :**

గ్రామీణ పట్టణ మరియు పట్టణ ప్రాంతాలలో చిన్న శస్త్ర చికిత్స సౌకర్యాలకోసం ఏర్పాటు చేసినవే PHC లు.

**కుటుంబ నియంత్రణ :**

కావాలనుకున్నపుడు కోరుకున్నంతమంది పిల్లల్ని మాత్రమే కనడాన్ని కుటుంబ నియంత్రణ అంటారు.

**రోగ నిరోధకత :**

సూక్ష్మజీవులు లేదా టాక్సిన్ల కారణంగా ఏర్పడే హానికరమైన ప్రభావాల నుండి మనల్ని రక్షించెందుకు శరీరం కలిగి ఉండే సామర్థ్యాన్ని రోగ నిరోధకత అంటారు.

**పరిశుభ్రత :**

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేసే పద్ధతుల సమితిని పరిశుభ్రత అంటారు.

## 9.14 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) ఆరోగ్య సంరక్షణ విధానాలు వివరించండి.

2) ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ విధానాలు విపులీకరించండి.

3) గృహ సంక్షణ విధానాలు గురించి చర్చించండి

4) గృహ సంక్షణ కొరకు అభివృద్ధి కార్యక్రమాలు విశదీకరించండి.

## 9.15 ఉపయుక్త గ్రంథాలు :


1) A.R Desai : Rural Sociology in India.

2) Andre Betelle : Agrarian Social structure.

3) J.B. Chitamber : Introductory Rural Sociology

4) Daniel Thorner : Agrarian Prospects in India.

5) S.L. Doshi & P.C. Jain : Rural Sociology

6) M.S.A Rao : Urban Sociology in India.

7) Egnon E. Bergal : Urban Sociology

8) Roy Turner : India's Urban Future.

9) P.C. Joshi : Land Reforms in India : Trends and Prospects.

10) Thakur R.N : Slums and Social System

11) Venkata Rayappa K.N : Slums – A Study in Urban Problems.

# పాఠం – 10
# నగర సముదాయాభివృద్ధి

**ఉద్దేశాలు :**

భారత దేశంలో నగర సముదాయ స్వభావం, దాని అభివృద్ధి గురించి ఈ పాఠంలో తెలుపబడింది.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

10.1 పరిచయం

10.2 నగరసమస్యలు

10.3 నగర జీవితం

10.4 నగర సముదాయాభివృద్ధి

10.5 భారత ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహం

10.6 సమర్థవంతమైన కొన్ని విధానాలు సంస్థాగత అభివృద్ధి

10.6.1 నగర భూమి

10.6.2 మౌళిక సదుపాయాలు, సేవలు

10.6.3 నగర పెట్టుబడిదారీ మార్కెట్

10.7 ముగింపు

10.8 సారాంశం

10.9 ముఖ్య పదకోశం

10.10 స్వీయ అంచనా ప్రశ్నలు

10.11 ఉపయుక్త గ్రంథాలు

## 10.1 పరిచయం :

ప్రపంచంలోనే ఒక బిలియన్ను పైగా జనాభాగల రెండు దేశాల్లో ఒకటి భారత దేశంకాగా మరొకటి చైనా దేశం. అలాగే నగర జనాభాలో సైతం ప్రపంచంలోనే మనది రెండో స్థానం. మన దేశంలో నగరీకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. నగర జనాభా పెరుగుదల రేటు జనాభా పెరుగుదల రేటు కంటే ఎక్కువ. జనాభా పెరుగుదల రేటు 23.56 శాతంకాగా, నగర జనాభా పెరుగుదల రేటు 46.17గా నమోదైంది. అయితే అభివృద్ధిని ప్రామాణికంగా తీసుకుంటే మాత్రం మిగిలిన దేశాలకంటే మన దేశ నగరాల అభివృద్ధి మెరుగ్గాలేదు. నగరీకరణతో పాటు పారిశ్రామికీకరణ, ఉత్పత్తి కార్యకలాపాలు అదే స్థాయిలో లేకపోవడమే దీనికి కారణం. అందువల్ల ఇది జనాభా

ఎదుగుదలకూ, ఆర్థికాభివృద్ధికీ మధ్యగల తేడాను పెంచి నగరాల్లో ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. పేదల సంఖ్య పెరిగిపోయింది. మన దేశంలో నగరాలకు పేదరికం ఓ శాపమైంది. నగరాలలో పేదల సంఖ్య పెరగడానికి ఆదాయ అవకాశాలు తగినంతగా లేకపోవడంతోపాటు ఇతర కారణాలూ ఉన్నాయి. మౌలిక సదుపాయాల కొ౦ 3, అరాకొరా విద్యావకాశాలు కూడా ఇందుకు కారణం. ఇవన్నీ కూడా నగరాలు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రతిఫలిస్తున్నాయి. మురికివాడలు, దురాక్రమణలు, కార్మికుల పేదరికం సన్నగిల్లినా, ఉపాధి అవకాశాలు, వాతావరణ కాలుష్యం, అరకొరగా ఉన్న వైద్య సదుపాయాలు పట్టణాలు ఎదుర్కొంటున్న సమస్యలు. వీటిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు పథకాలను రచిస్తున్నాయి. వీటిని గురించి చర్చిద్దాం.

## 10.2 నగర సమస్యలు :

స్వాతంత్ర్యం లభించి 57 ఏళ్ళు గడచినా ప్రపంచంలోని వెనుకబడిన, నిరుపేద దేశాల్లో భారత దేశం ఒకటి. ఈ విషయంలో ఆర్థిక భేదాలున్నప్పటికీ రెండు పూటలా తిండి దొరకని పరిస్థితుల్లో 30 నుంచి 40 శాతం జనాభా దారిద్ర్య రేఖ దిగువన ఉన్నారని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. చాలా నగరాలు, దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయి. గృహ సమస్య, కాలుష్యం వంటి పలు రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. నగరాల భౌతిక వాతావరణ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రపంచంలోని అత్యంత అపరిశుభ్ర దేశాల్లో ఒకటిగా మన దేశం నమోదయింది. చివరకు గంగ, యమున వంటి ప్రఖ్యాత నదుల నీరు సైతం త్రాగడానికి పనికిరాకుండా పోయింది. ఫుట్ పాత్లు, కాలువలు లేని వీధులు, గుంతలమయమైన దారులు, అపరిశుభ్ర వాతావరణం, దారుణమైన పారిశుద్ధ్యం, రొచ్చు వాతావరణం, బహిరంగ మూత్రశాలలు ఇవీ నేటి పట్టణ జీవిత వాస్తవాలు. అంటే మన దేశంలోని నగరాలు ప్రజలకు మౌళిక సదుపాయాలు, గృహ సౌకర్యం, ఉద్యోగావకాశాలు, రవాణా వంటివి కల్పించలేనంతగా, వాటి సామర్థ్యాన్ని మించి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. నగర జీవితమనేది నేడు చాలా మందికి ఓ పీడకల. ప్రజలు నిత్యం ఈ సమస్యలతో సతమతవుతున్నారు. గృహ సౌకర్యాలలేమి ప్రధాన సమస్య. మన దేశంలో 15 మిలియన్ల నగరవాసులకు ఇళ్ళు లేవు అనేది కఠోర నిజం. చాలా మంది సింగిల్ పోర్షన్లలో నివసిస్తున్నారు. లెక్కల ప్రకారం ఒక గదిలో 4.4 మనుషులుంటున్నారు. ఉదాహరణకు ముంబయిలో 77 శాతం జనావాసాల్లో ఒక గదిలో 5.3 మంది జీవిస్తుండగా, మిగిలిన వారు ఫుట్ పాత్లను ఆశ్రయిస్తున్నారు. మిగిలిన మౌలిక సదుపాయాల పరిస్థితి కూడా ఇదే. కలకత్తాలో 77 శాతం కుటుంబాలు మరుగుదొడ్లను ఇతరులతో కలిసి వాడుకుంటున్నారు. చెన్నైలో పారిశుద్ధ్య పరిస్థితి 31 శాతం జనాభాకే ఉన్నది.

## 10.3 నగర జీవితం :

సాధారణంగా నగర జీవన ప్రామాణికత అనేది మౌలిక సదుపాయాల లభ్యతపైనే ఆధారపడి వుంటుంది. అయితే మూడో ప్రపంచ దేశాల్లో మాత్రం అవిచ్ఛిన్నంగా నగర ప్రాంతాల ఎదుగుదల వుంది. మౌలిక వసతులైన నీరు, పారిశుద్ధ్యం, వాతావరణం మాత్రం అందని ద్రాక్షలే. త్రాగునీరు, మంచి పారిశుద్ధ్య వాతావరణానికి డిమాండు నానాటికీ పెరిగిపోతుంది. నీటి సరఫరాలో పట్టణాల మధ్య తేడా వుంది. కొన్ని పట్టణాల్లో ఎప్పుడూ, సమృద్ధిగా నీరు సరఫరా అవుతుంటే, మరికొన్ని పట్టణాల్లో చాలీచాలని నీరు మొక్కుబడిగా కొన్ని గంటల సేపు మాత్రమే సరఫరా అవుతోంది. కాని అభివృద్ధి చెందిన దేశాల్లో ఇందుకు భిన్నంగా నీరు 24 గంటలూ సరఫరా అవుతున్నది. నీటి తర్వాత

స్థానం పారిశుద్ధ్యానిదే. మన నగరాల పారిశుద్ధ్య చిత్రం అత్యంత ధయనీయంగా వుంది. కేవలం 20 శాతం జనాభా మాత్రమే మురుగు కాల్వలతో సంధానింపబడ్డ మరుగుదొడ్లు కలిగి వున్నారు. 33 శాతం జనాభా అసలు ఎలాంటి మరుగుదొడ్ల సదుపాయాలు లేకుండా వున్నారు. పారిశ్రామిక వాడల వ్యర్థ. పదార్థాలు, మరుగుదొడ్ల చెత్త నేరుగా నదుల్లోకి కలుస్తోందంటే మన దేశ నగరాల పారిశుద్ధ్యం ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం కేవలం అనారోగ్య కారణాల వల్ల ఏటా మనం 9.7 బిలియను డాలర్లు (1992 లెక్కల ప్రకారం జి.డి. పి లో 5 శాతం) విలువగల పనిదినాలను కోల్పోతున్నాం. నీటి సంబంధిత జబ్బుల వల్లనే 3 నుండి 8 బిలియను డాలర్లు విలువ గల ఉత్పత్తిని, పనిదినాలను కోల్పోతున్నాం. కాలుష్యం అనేది నేడు ప్రధాన సమస్యగా మారింది. నగరాలు, పట్టణాల్లో చెడుగాలికి ప్రధాన కారణం వాహన కాలుష్యమే. ఇందులో డీజల్ వాహనాలది ప్రధాన పాత్ర. అధిక శాతం కాటష్యానికి గురైన పట్టణాలలో ఢిల్లీ దేశంలోనే మొట్టమొదటిదిగా, ప్రపంచంలో నాల్గవదిగా నమోదయింది. నియంత్రణలున్నా అమలు మాత్రం శూన్యం. కాలుష్యం వాతావరణాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. ఇది దేశ ఆర్థికాభివృద్ధి పై ప్రభావం చూపుతుంది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, ఢిల్లీ లో వాతావరణ కాలుష్య సంభందిత జబ్బులు ఏర్పడి చికిత్స అవసరమైన ప్రజానీకం సంఖ్య 4 మిలియన్లు. ఈ సంఖ్య కలకత్తాలో 3 మిలియన్లు, బొంబాయిలో 2.5 మిలియన్లు. వాతావరణం పట్ల ప్రజల్లో సైతం సరైన అవగాహన, జాగరూకత లేకపోవడం కూడా ఒక కారణం. భారత ప్రభుత్వం నగరాలకు సంభందించిన వివిధ అంశాలపై అధ్యయనం జరిపినా, కఠిన వాస్తవాలను అది అధిగమించలేక పోతున్నది. '20వ శతాబ్దం చివరికి, అందరికీ ఆరోగ్యం' అన్న నినాదం చేపట్టినా, చేరుకోలేకపోయాం. నూతన మిలీనియంలోకి అడుగుపెట్టినా, మన ముందున్న సవాళ్ళు పెరుగుతూనే వున్నాయి. లక్ష్యసాధన అందని ద్రాక్షే అవుతోంది. వాతావరణం విషయంలో నీటి చట్టం 1974, గాలి చట్టం 1981, వాతావరణ పరిరక్షణ చట్టం 1988 వంటి చట్టాలు తయారు చేసి కొంత మేరకు అభివృద్ధి సాధించగలిగాము.

నగరాల్లో పేదల సంఖ్య పెరిగిపోవడం, మురికివాడలు ఎక్కువ కావడం, కాలుష్యం పెరగడం వంటివి శరవేగంగా పెరుగుతున్న భారతదేశ నగరాలలోని సంక్షోభాన్ని సూచిస్తున్నాయి. వీటన్నింటికన్నా అత్యంత దయనీయమైన మరో అంశం: ప్రజలు కొన్ని తరాల పాటు ఫుట్పాత్లపైన, మురికి కాల్వల గట్ల వెంబడి, పైపులైనుల్లో, కొండ చరియలపై కాపురాలు వుండటమే. ఈ రోజు పట్టణ, నగర ప్రాంత్రాల ప్రజల జీవనం, వారున్న పరిస్థితులు అత్యంత హేయంగా, దైన్యంగా ఉన్నాయి. నగర పేదరికానికి ఒక పరిష్కారం కనుగొనడం అత్యంత ప్రాధాన్యత గల అంశం.

అయితే ఈ పరిష్కారం ఏ ఒక్క పట్టణానికో, నగరానికో మాత్రమే సంబంధించినదిగా **కాకుండా, సార్వజనీన** పరిష్కారంగా ఉంటే మొత్తం దేశానికి, రాబోయే తరాల వారికి కూడా అన్వర్తించేలా వుండాలి. అందువల్లనే యునెస్కో తన ఆసియా పసిఫిక్ దేశాల ఆర్థిక సామాజిక కమీషన్ ద్వారా "రీజనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ అర్బనైజేషన్" కు 1993 నవంబరు, 1,2 వ తేదీల్లో బ్యాంకాక్లో జరిగిన మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఆన్ అర్బనైజేషన్లో ఆమోదం తెలిపింది, నగర ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగు పరచడం, వాటిని ఆర్థిక పరిపుష్టి సామాజిక హేతు బద్దత, సాంస్కృతిక పరిణతి, రాజకీయ అభివేశనం, వాతావరణ సమతుల్యం, ఆరోగ్యకర | జీవనం గల నగరాలుగా తీర్చిదిద్దడం ఈ సమావేశం లక్ష్యం. ముఖ్యంగా ఆసియా పసిఫిక్ దేశాల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి నగర ప్రాంతాలకు

ప్రజలు వలసలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఈ రకమైన సమావేశం నిర్దేశించిన లక్ష్యం అనివార్యమైంది. ఈ దిశగా చేపట్టబోయే ఏ కార్యక్రమమైనా నగరీకరణపై వ్యతిరేక ప్రభావాన్ని తగ్గించి, నగరాలను పరిపుష్టి గావించేదిగా ఉండాలి. నగరీకరణ ప్రక్రియ సజావుగా, నిలకడగా జరిగేలా ఆర్థిక సామాజిక విధివిధానాలను రూపొందించి అందుకు అనుగుణంగా వ్యవస్థీకృత మార్పులను చేయడం లాంట చర్యలను ఇటీవల ప్రభుత్వాలు చేపడుతున్నాయి. భారత ప్రభుత్వం కూడా ఈ దిశగా కార్యక్రమాన్ని రూపొందించింది. అందులో నగర ప్రాంత అభివృద్ధి ఒక ఎత్తుగడ.

## 10.4 నగర సముదాయాభివృద్ధి :

తమ ఆర్థిక, సామాజిక రాజకీయ స్థితిగతులను మెరుగుపరచుకోవడం, జాతీయ స్రవంతిలో తాము ఒక అంతర్భాగం కావడం, దేశ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను నిర్వర్తించేలా ప్రభుత్వరంగ ప్రణాళికలను తమ ప్రణాళికలతో సమన్వయ పరిచే కార్యక్రమాలను ధర సముదాయాభివృద్ధి 'మ్యూనిటీ డెవలప్మెంట్) పథకమని అని నిర్వచించవచ్చు. ఈ అభివృద్ధిలో ప్రజలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ముఖ్య పాత్రధారులు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో ప్రతి స్థానిక వ్యక్తి, ప్రతి సంస్థ, ప్రతి స్థానిక నాయకుడికి ప్రత్యేకమైన పాత్ర వుంటుంది. వీటి ప్రాతిపదికగానే భారత ప్రభుత్వం, పట్టణ జీవన ప్రమాణాన్ని మెరుగుపరచేందుకు అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించింది. పైగా ప్రజలు తమంతట తాము స్వచ్ఛందంగా "అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యేలా చూడటమే దాని ముఖ్యోద్దేశం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, హడ్కో, టి.సి.పి.ఓ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, నగర స్థానిక సంస్థలు, నగరాభివృద్ధి యంత్రాంగాల్లో ప్రధాన, కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో పట్టణ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఆర్థిక సముదాయాభివృద్ధి విధానం చక్కని పరిష్కారంగా గుర్తించబడింది. 1952 నాటికి గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ఆధారంగా ఇది రూపొందించబడింది. అంతర్జాతీయ సంస్థల ఆర్థిక సహకారంతో ఢిల్లీ (1958), అహ్మదాబాద్ (1960), బరోడా(1965)ల్లో పైలట్ ప్రాజెక్టు ద్వారా ప్రవేశపెట్టారు. ఇవి విజయవంతం కావడంతో భారత ప్రణాళిక సంఘం 1960లో దేశంలోని, ఇతర పట్టణాల్లో సైతం, ఇలాంటి కార్యక్రమాలనే ప్రవేశపెట్టింది. ఈ సముదాయాభివృద్ధి అనే దానిని ఒక కార్యక్రమంగా, ఒక ఉద్యమంగా, విధానంగా ఇర్విన్ సాండర్స్ తన రచనలో పేర్కొన్నాడు. ఆయన చెప్పిన ప్రకారం కార్యక్రమం అంటే చర్చలు, ఉద్యమం అంటే అనేక చుందిని భాగస్వాములను చేయడం, కార్యక్రమాలను రూపొందించడం, "లక్ష్యాలను సాధించగలిగే ఒక విధానం. : నిర్ణయాలను తీసుకోవడంలో ప్రజల భాగస్వామ్య దిశగా పరివర్తనం అని అర్థం. మరింత స్పష్టంగా చెప్పాలంటే నగర వాతావరణ అభివృద్ధి పరిరక్షణలో ఇది పూర్తిగా ప్రజల ఉద్యమం.

## 10.5 భారత ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహం :

1975లో భారత ప్రభుత్వం నియమించిన టాస్క్ ఫోర్స్ కమిటీ అభివృద్ధి యొక్క అన్ని పార్శ్వాలను స్పృశిస్తూ బహుముఖ ప్రణాళికను రూపొందించింది. జాతీయ నగరీకరణ పాలసీని కూడా సూచించింది. నగరీకరణ, నగరాభివృద్ధిని దృష్టిలో వుంచుకొని 1975లో భారత ప్రభుత్వం నేషనల్ ఆర్గనైజేషన్ పాలసీ మీద ఒక పత్రాన్ని రూపొందించింది. అలాగే 1985లో ఛార్లెస్ కొరియా ను; ఛైర్ పర్సన్ గా నియమిస్తూ– నగరీకరణ పై ఒక జాతీయ కమీషను కూడా ఏర్పరచింది. కమీషన్ 1988లో ఓ రిపోర్టును తయారు చేసింది. నగరీకరణకు, ఆర్థికాభివృద్ధికి మధ్యగల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, వాతావరణం, భూమి వినియోగం, ప్రణాళికలపై ప్రత్యేక విధానాలను రూపొందించి,

వికేంద్రీకరించబడ్డ పట్టణాభివృద్ధిని ఈ కమీషన్ సూచించింది. అలాగే "వెనుకబడిన ప్రాంతాలు" అనే సూత్రీకరణను కూడా ఈ ఓషన్ తొలగించింది. ఏ మాత్రం ప్రయోజనం లేని రాయితీలతో కూడిన బలవంతపు పెట్టుబడులకంటే పరిపుష్టి గల నగర ప్రాంతాలను అభివృద్ధిపరచడం మంచిదని భావించింది. అందుకు 329 పట్టణాలను గుర్తించారు. వీటిలో 77 పట్టణాలను జాతీయస్థాయిలో 252 పట్టణాలను రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత గల వాటిగా వర్గీకరించారు.

ఆర్థికంగా వెనుకబడిన వారికి, కార్మికులకు, గృహ పథకాలు (1952), ఎల్.ఐ.సి. హౌసింగ్ (1954), ప్లాంటేషన్ వర్కర్లకు ఇళ్ళ పథకం (1956), మురికివాడ నిర్మూలన పథకం(1956), ఎం.ఐ.జి. (1989), ఇ.ఐ.యు.ఎస్ (1972), యు.బి.ఎస్. (1985) వంటి అనేక ఇండ్ల పథకాలను భారత ప్రభుత్వం అదనంగా ప్రవేశపెట్టింది. హడ్కో హెచ్.డి.ఎఫ్.ఎల్ జాతీయ గృహ నిర్మాణ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఆసియాభివృద్ధి బ్యాంకు, యు.యస్.ఎ.ఐ.డి వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా నగర పేదలకు ఇండ్ల పథకాలను అమలు చేయడంలో ప్రముఖ పాత్ర వహించాయి. అలాగే మురికి వాడల పునరావాసం ముఖ్యోద్దేశ్యంతో 1956లో మురికి వాడల నిర్మూలన పథకం, 1965లో భూమి వినియోగ పథకం వచ్చాయి. 74వ రాజ్యాంగ మార్పుల చట్టం 1992, ప్రకారం, భారత ప్రభుత్వం, నగర పాలనా యంత్రాంగంలో వ్యవస్థీకృత మార్పులను చేసింది. వీటన్నింటితోపాటు 1991నుండి సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలను ప్రవేశపెట్టబడ్డాయి. నగరాభివృద్ధికి వనరులను ఏర్పరచుటయే వాటి ప్రధాన లక్ష్యం. ఈ మొత్తం విధానాల ముఖ్యోద్దేశ్యం ప్రజల భాగస్వామ్యం, స్వయంసమృద్ధి, ఆర్థిక సముదాయాభివృద్ధి. కార్యక్రమాల విజయవంతానికి పాలసీ సూత్రధారులకు, కమ్యూనిటీకి మధ్య ప్రధాన లింకుగా కమ్యూనిటీ ఆర్గనైజర్లు గుర్తింపు పొందారు. అలాగే అనేక సంవత్సరాలుగా భారత ప్రభుత్వం, పట్టణ పేదల కష్టాలను తగ్గించడానికి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్నో ప్రణాళికలను తయారు చేసింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి గృహ నిర్మాణ స్కీము, ఎన్విరాన్మెంటల్ ఇంప్రూవ్ మెంట్ ఆఫ్ అర్బన్ స్లమ్ (1992), ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం టౌన్స్ (1979), అర్బన్ బేసిక్ సర్వీసెస్ స్కీమ్ (1985), డిఫరెన్షియల్ ఇంట్రస్టు స్కీమ్, స్వయం ఉపాధి పథకం, స్పెషల్ న్యూట్రిషన్ సప్లిమెంట్ కార్యక్రమాలు, ప్రజాపంపిణీ వ్యవస్థ వంటివి వీటిలో కొన్ని ముఖ్య పథకాలు. న్యూట్రిషన్ ప్రోగ్రామ్ 7వ పంచవర్షప్రణాళిక నుంచి విస్తరించబడింది. ఇ.సి.డి.ఎస్ క్రింద మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టబడింది. 1986లో భారత ప్రభుత్వం పట్టణ పేదలకు స్వయం ఉపాధి కార్యక్రమాన్ని రూపొందించింది. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం తమవంతు కర్తవ్యంగా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాయి. తమిళనాడులో మురికి వాడల నిర్మూలనా పథకంలో భాగంగా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ కార్యక్రమం, మధ్యప్రదేశ్లో నగర పేదలకు ప్రత్యక్ష శిక్షణ, ఉపాధి కార్యక్రమం, బెంగాల్లో ఆర్థిక తోడ్పాటు కార్యక్రమాలు ఈ కోవలోనివే. నేషనల్ అర్బనైజేషన్ కమీషన్ రూపొందించిన విధి విధానాలు ఆధారంగా 1989లో భారత ప్రభుత్వం నెహ్రూ రోజ్ గార్ యోజన పథకము ప్రవేశపెట్టాయి. పట్టణ పేదలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు కల్పించడం ఈ పథక లక్ష్యం. అలాగే పట్టణ పేదలకు ఉద్దేశ్యించిన మరో పథకం స్వర్ణ జయంతి షెహరీ రోజ్ గార్ యోజన(యస్.జె.యస్.ఆర్.వై), ప్రజల సాధికారిత ఈ పథక లక్ష్యం. పొదుపుకు ప్రోత్సహించే దిశగా అనేక కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, 1959లో. అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన భారత ప్రభుత్వం ప్రజలనే భాగస్వాములుగా చేస్తూ పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను రూపొందించి చేపట్టింది, అయితే ఇప్పటికీ, ప్రజలు నివసించడానికి ఎంత మాత్రమూ ఇష్టపడని అనేక పట్టణ ప్రాంతాలు ఇంకా గత సమస్యలతో కొనసాగుతున్నాయి. అంటే పైన పేర్కొన్న బహుముఖ ప్రణాళికలు,

విధివిధానాలు, నగర వాసులు జీవన పరిస్థితుల పై చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేక పోయాయి. ఉదాహరణకు తగినంతగా పబ్లిక్ టాయిలెట్లు లేక అనేక పట్టణ ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాలు బహిర్భూములుగా మారడం భారత దేశ పట్టణాల దుస్థితి. 'అలాగే చెత్తా చెదారం, మానవ విసర్జితాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయడం, కాలవల్లో వదిలివేయడం, మన పట్టణ ప్రాంతాలకు కొత్తేమీ కాదు. ఇలాంటి నేపథ్యంలో మన దేశ నగరాల భవిష్యత్తు ఏమిటి, ఏమి చేయాలి అనే ప్రశ్న తలెత్తక మానదు.

## 10.6 సమర్థవంతమైన కొన్ని విధానాలు సంస్థాగత అభివృద్ధి

ప్రస్తుత పట్టణ వ్యవహారాలను మరింత మెరుగ్గా సమర్థవంతంగా నిర్వహించడానికి సంస్థాగత మార్పులు అవసరం. రాజకీయ, ఆర్థిక వనరులను, స్థానిక సంస్థలకు బదలాయించడం, స్థానిక సంస్థల పునర్నిర్మాణం, మానవ వనరుల అభివృద్ధి, సమర్థవంతమైన నగర ప్రణాళికల ద్వారా ఇది సాధించవచ్చు. ఆర్థిక కార్యకలాపాలకు, నగరాల ఎదుగుదలకు మధ్య సంబంధం వుంది కనుక సమర్థవంతమైన నగరాల ఎదుగుదల జాతీయ ఆర్థికాంశంపై నేరుగా ప్రభావం చూపుతుంది. నగరాల సమర్థతను పెంపొందించడానికి, భౌతిక, సామాజిక, ఆర్థికాభివృద్ధి విధానాలు పరస్పరం అనుసంధానంగా వుండాలే తప్ప వ్యతిరేకంగా వుండరాదు. నగరాలలోని శ్రామికుల సామర్థ్య పెంపుదల కూడా నగరాల అభివృద్ధికి ఎంతో అవసరం.

### 10.6.1 నగర భూమి :

నగరాలలో భూమి వినియోగం పెరిగే కొద్ది సమర్థవంతమైన నగర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. భూమి అమ్మకాలు, కొనుగోలు వ్యవహారాలలో వున్న అనవసర, ఇబ్బందికర నిబంధనలను తొలగించడం ద్వారా మరింత భూమిని వినియోగంలోకి తీసుకు రావచ్చును.

### 10.6.2 మౌళిక సదుపాయాలు, సేవలు :

రోడ్లు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం ముఖ్యంగా అశుద్ధ నిర్మూలన, మురికి నీటి సమస్య, రవాణా, ప్రసారం వంటి మౌళిక సదుపాయాలు, సౌకర్యాలతో ఉత్పత్తి వినియోగాన్ని పెంచుతాయి. తద్వారా నగరాభివృద్ధి సాధ్యమవుతుంది. వసతులు, సౌకర్యాలలేమి సహజంగా నగర ఆర్థికాభివృద్ధిని కుంటు పరుస్తుంది.

### 10.6.3 నగర పెట్టుబడిదారీ మార్కెట్

హౌసింగ్, మౌళిక వసతులు, సదుపాయాలు, చిన్న తరహా వాణిజ్య విభాగాలకు అధిక శాతం పెట్టుబడులు అవసరం. నగర సంబంధిత వసతులకు, సదుపాయాలకు, నగర స్థానిక సంస్థలే నిధులు చేకూర్చాల్సిన మాట నిజమే. అయితే వాటికున్న సహజ, ఇతరత్రా పరిమితుల వల్ల ఆ పని చేయలేక పోతున్నాయి. కనక బహుముఖ విధానాలను ఎన్ను కోవడం ఎంతం. వాతావరణ, ఆరోగ్య వసతుల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టడం ద్వారా సమతుల్యమైన నగరాభివృద్ధిని సాధించవచ్చును.. నగర ప్రాంతాల అభివృద్ధికి ప్రజలను సన్నద్ధం చేయడం, వారిని అభివృద్ధి పరచడం ఎంతైనా అవసరం ఈ నేపథ్యంలోనే స్వచ్ఛంద సంస్థల పాత్రను గుర్తించాల్సి వుంది. వ్యవస్థీకృత సముదాయాలు వాటి పెట్టుబడులను పెంచుకుంటారు. ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల అమలు, విజయం అనేది ఈ సముదాయక సంస్థలు, ప్రభుత్వ బాధ్యుల పరస్పర సహకారం పైనే ఆధారపడి వుంటుంది.

ఎం.ఎన్. రాయ్ గారి 'క్రింది నుంచి విప్లవం' సూత్రాన్ని ఉపయోగిస్తూ తాను రాసిన 'అభివృద్ధికి ఏకైక మార్గం' అన్న రచనలో తార్కుండే ప్రజలే ప్రభుత్వాన్ని మెరుగు పరచాలి తప్ప ప్రభుత్వం ప్రజల్నికాదు. తమ వ్యక్తి గత అనుభవాల ద్వారా కాని, స్వచ్ఛంద సంస్థల సహాయంతో కానీ ప్రజలు తమ స్వీయాభివృద్ధికి పాటు పడటం మొదలు పెడతారు. తద్వారా మరింత మెరుగైన పాలనా యంత్రాంగాలను ఏర్పరుచుకోగలరు.

చివరగా, తమ పరిధిలోని అన్ని పౌర సంబంధిత వ్యవహారాలను చక్క పెట్టడం మున్సిపల్ శాఖ విధి. అయితే అది ఒక మొక్కుబడిగా మారింది. ఆర్థిక వనరుల కొరత, కొన్ని విధుల బదలాయింపు వల్ల ఈ లోపం ఏర్పడింది. మొత్తంగా, తమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల్లో మొత్తం కమ్యూనిటీనే భాగస్వామిని చేసే ప్రత్యక్ష విధానం ద్వారానే పట్టణ సముదాయాల్లో ఏదైనా మార్పును తీసుకు రావచ్చు. ప్రజలే తమ అవసరాలను గుర్తించి వాటికి తగు ప్రణాళికను రూపొందించి తామే ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా అమలు పరచగలిగితేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక సముదాయక నిర్మాణం అన్నది నగరాభివృద్ధికి ఎంతైనా అవసరం. అన్ని ప్రభుత్వ పైలట్ ప్రాజెక్టుల్లోనూ నగర స్థానిక సంస్థల ఉద్యోగులుగా ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు క్రింది వర్గాల ప్రజలతో అత్యంత సన్నిహితులుగా మెలిగి పని చేయడం ద్వారా హౌసింగ్, ఆరోగ్యం, విద్య, క్రీడలు, మాతాశిశు సంరక్షణ వంటి అనేక సముదాయక అభివృద్ధి పథకాలు చక్కగా అమలు పరిచారు.

## 10.7 ముగింపు :

ప్రజల, స్వచ్ఛంద సంస్థల పాత్ర అనేక సమస్యలను తగ్గించి అభివృద్ధికి అందరూ కలసి పాటు పడేలా చేస్తుంది. ఆశించిన ఫలితాలు రాబట్టేందుకు, విజ్ఞానం, అనుభవం, సహకారం, విలువలు, పద్ధతులు, కట్టుబాట్లు, సామాజిక అంశాల వంటి సామాజిక పెట్టుబడిని పరిగణనలోకి తీసుకోవాలి. అభివృద్ధికి ఈ సామాజిక పెట్టుబడి కూడా అవసరం. నేటి సామాజిక, రాజకీయ నేపథ్యంలో సముదాయాభివృద్ధికి కొత్త తరహా సమీకృతం ఎంతో అవసరం. ఉదాహరణకు మహిళా సాధికారిత అంశం పరిశీలిద్దాం. మహిళా సాధికారిత అంటే, ప్రణాళిక రూపకల్పన, అమలు తదితర అంశాలలో మహిళలను భాగస్వాములుగా చేయడం, ఇది సహజంగానే ప్రస్తుతం వున్న రాజకీయాధికార నమూనాను ప్రశ్నించడమే కాకుండా మారుస్తుంది కూడా. అంచేత, వ్యక్తిగతంగానూ, సమిష్టిగాను, సామాజిక సంస్థల ద్వారా ప్రజల శక్తి సామర్థ్యాలను పెంపొందించడమే సముదాయాభివృద్ధి యొక్క ముఖ్యోద్దేశ్యం.

## 10.8 సారాంశం :

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగి దేశాలలో ఒకటి భారతదేశం కాగా రెండవది చైనా దేశం. మనదేశంలో నగరీకరణ వేగంగా పెరుగుతున్నప్పటికి అభివృద్ధి మాత్రం ఆశించినంతగా కనపడటం లేదు. కారణం పారిశ్రామికీకరణ ఉత్పత్తి కార్యక్రమాలు కూడా అదే స్థాయిలో లేకపోవడం. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి ఏళ్ళు గడుస్తున్న ఈ నాటికి రెండు పుటల తిండి దొరకని పరిస్థితులలో జనాభా ఉన్నదని చెప్పవచ్చు. నియంత్రించలేని విపరీతమైన కాలుష్యం, అపరిశుభ్రమైన పరిసరాలు, సరిగా లేని రహదారులు నేటి నగర జీవనానికి వాస్తవాలు. అనగా మన దేశంలో మౌళిక సదుపాయాలు, గృహ సౌకర్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించలేనంతగా అవి పెరిగిపోయాయి. సాధారంగా నగర జీవన ప్రామాణిక మౌళిక సదుపాయాల లభ్యతపైన ఆధారపడి ఉంటుంది. అయితే మరో ప్రపంచ

యుద్ధం తర్వాత కూడా విపరీతమైన నగర ప్రాంతాల పెరుగుదల వలన తగినంత మౌళిక వసతులు దేశం సమకూర్చుకోలేకపోయింది. అనేక మంది జనాభా నగర ప్రాంతాలలో ఈ నాటికి గృహసదుపాయం ఫుట్-పాత్ ల మీద, మురి వాడల దగ్గర జీవనం కొనసాగిస్తున్నారు. తద్వారా కాలుష్యం ఎక్కువగా పెరిగిపోవడం జరుగుతుంది. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక విధములైన అభివృద్ధి పథకాలు ప్రవేశట్టి కృషి చేస్తున్నాయి. దానితో పాటు అనేక స్వచ్ఛంద సంసస్థలు కూడా ప్రజలతో మమేకమై నగర సముదాయాభివృద్ధికి పాటు పడుతున్నాయి. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ప్రజల యొక్క శక్తి సామర్థ్యాలను పెంపొందించడం ద్వారానే ఖచ్చితమైన నగరసముదాయాభివృద్ధి జరుగుతుంది.

## 10.9 ముఖ్య పదకోశం :

**అభివృద్ధి :**

ఎదుగుదలలోని ఘట్టములకు సూచన.

**స్వచ్ఛంద సంస్థ :**

సాధారణ పౌరులచే ఏర్పాటు చేయబడిన ప్రభుత్వేతర సంస్థ.

**కాలుష్యం :**

భౌతిక వ్యవస్థలు లేదా జీవ ప్రక్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యావరణంలోను విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు.

**మాళీక సదుపాయాలు :**

రోడ్డు, రైల్వేలు, వంతెనలు, సొరంగాలు, నీటి సరఫరా, మురుగు కాలువలు, విద్యు మరియు టెలికమ్యూనికేషన్స్ తో కూడినవే మాళీక సదుపాయాలు.

**ప్రైవేటీకరణ :**

యాజమాన్యం ఆస్తి లేదా వ్యాపారం ప్రభుత్వం నుండి ప్రైవేట్ రంగానికి బదిలి చేయడాన్ని ప్రైవేటీకరణ అంటారు.

## 10.10 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత దేశంలో నగర సముదాయాభివృద్ధి స్వభావాన్ని వివరించండి.
2. భారత దేశంలో నగర సముదాయాభివృద్ధికి ఉపగమాలను గురించి చర్చించండి.

## 10.11 ఉపయుక్త గ్రంథాలు :


1. Regional Action Plan on Urbanization - A Note by the Secretariat, ESCAP, UN Economic and Social Council 50th session, 5-13 April, 1994, New Delhi.
2. Kumar, N. Ashok, "Water and Sanitation -People's Acceptable Safety Designs,- A Case Study of Hyderabad, A Paper presented at Inter Satellite conference on Housing safety, 3-4 March, 2000, New Delhi..

3. Thudipara, Z. Jacob, Urban Community Development, Rawat Publications, Jaipur, 1993.

4. Suresh, V.(editorial) HUDCO's initiatives in Urban Poverty Alleviation, Shelter, Vol. 3 No.2 · April 2000.

5. Margaret Ledwith and Paula Asgill, "Critical Alliance: Black and White Women Working Together for social Justive", Community Development Journal.

6. Gilchrist, Alison. "The Well Connected Community: Networking to the Edge of Chaos", Community Development Journal, Ibid.

7. Dhesi, S. Autar, "Social Capital and Community Development", Community Development Journal, Ibid.

# పాఠం – 11
# భూయాజమాన్యం, భూసంస్కరణలు

**ఉద్దేశాలు :**

భారతదేశ చరిత్రలో వివిధ కాలాల్లో భూయజమాన్యానికి అనుగుణంగా భూసంబంధాలు ఎట్లా ఉన్నాయో, సమకాలీనంలో ఎట్లా ఉన్నాయో, భూసంస్కరణలు స్వాతంత్ర్యానంతరం ఎట్లా అమలు పరిచారో తెలుపడమే ఈ పాఠ్యాంశ ముఖ్య ఉద్దేశము.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**


11.1 పరిచయం

11.2 భూయజమాన్యం, భూసంబంధాలు (Land ownership and land relationship)

11.2.1 బ్రిటిష్ కాలం ముందు (Pre – British Period)

11.2.1.1 బానిసత్వ కాలం (Colonial Period)

11.2.1.2 శాశ్వత పద్ధతి (Permanent Settlement)

11.2.1.3 రైత్వారీ బందోబస్తు (Ryotwari Settlement)

11.2.1.4 మహాల్ వారీ బందొబస్తు (Mahalwari Settlement)

11.2.2 దేశ స్వాతంత్ర్యానంతర కాలము (Post independence period)

11.3 భారతదేశంలో భూమి పట్టా, భూసంస్కరణలు (Land Tenure and Land Reforms in India)

11.4 స్వతంత్ర భారతదేశంలో భూసంస్కరణలు (Land Reforms in Independent India)

11.5 భూసంస్కరణల ప్రభావం (Impact of Land Reforms)

11.6 ముగింపు

11.7 సారాంశం

11.8 ముఖ్య పదకోశం

11.9 స్వీయ అంచనా ప్రశ్నలు

11.10 ఉపయుక్త గ్రంథాలు

## 11.1 పరిచయం :

భారతదేశం వ్యవసాయ దేశము. వ్యవసాయ సమాజంలో భూమి, భూమి యజమాన్యుల మధ్య సంబంధాలు, సామాజిక వ్యవస్థాపన, సామాజిక సంబంధాలు ముఖ్యం. ఎందువల్లనంటే ఇక్కడ భూమి ఉత్పాదక ప్రధమం కాబట్టి . అందువల్ల భూమి యాజమాన్య పద్ధతులు, వాటిలో వస్తున్న మార్పులు, భూసంస్కరణలను గురించిన అవగాహన ముఖ్యము. అంతేకాకుండా గ్రామీణ భారతదేశపు సామాజిక నిర్మితిని వివరించడానికి పుట్టుక, కులము, వర్గములను, భూయాజమాన్య పద్ధతులను, సంబంధాల మీద ఏర్పడ్డ సంస్థలను తెలుసుకోవాలి. కె.యల్. శర్మ కులంలో వర్గము ఒక సాంస్కృతిక జీవన విధానం అని తెలిపినాడు. ఈ రెండింటిని విశ్లేషణ పరంగా కూడా విడదీయలేము. భారత సమాజము, వర్ణ, జాతులు గానే కాకుండా భూయజమాన్యం, భూమి ఉత్పాదక సంబంధాలుగా స్తరీకరించబడింది.

భారతదేశంలోని అధిక గ్రామాల్లో యాజమాన్యం. దాని నియంత్రణ ఉపయోగం బట్టి సేద్యంచేయని భూయజమాన్యులు, స్వంత సేద్యగాళ్ళు, సన్నకారు రైతులు, పంటవాటాదార్లు, పొలంలేని పనివాళ్ళు గా గుర్తించవచ్చు. వ్యవసాయిక నిర్మితిని ఈ సందర్భంలో ఇట్లా నిర్వచించవచ్చు. భూమి మీద ఆధారపడ్డ వివిధ సమూహాల మధ్య నెలకొన్న సంబంధాల గూడు, సమాజంపై తద్వారా ఏర్పడ్డ సంబంధాల ప్రభావం".

## 11.2 భూయజమాన్యం, భూసంబంధాలు (Land ownership and land relationship) :

### 11.2.1 బ్రిటిష్ కాలం ముందు (Pre – British Period) :

భారత వ్యవసాయక నిర్మితి యాజమాన్య, భూమి ఉపయోగతనుబట్టి ప్రత్యేకతను సంతరించుకొంది. భారతదేశ వ్యవసాయక నిర్మితి బ్రిటిష్ కాలానికి ముందున్న రాజ్యానికి భూమి ఉత్పాదకతలోని భాగము. పాశ్చాత్య స్వంత ఆస్థి అనేభావనల మిళితము. అందువల్ల భూమి పై హక్కులో వివిధ పొరలుగా కనబడుతుంది. ఇందులో భూయజమాని శ్రేణిబద్ధంగా పై వరసలోను, తరువాత భూస్వామి, ఉపభూస్వామి, కౌలుదార్లు, భూమిలేనివారు ఉంటారు.

ఎ. ఆర్. దేశాయ్ లాంటి సమాజశాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం భూస్వామ్య వ్యవస్థలో జమిందారీ రాజన్యులు (Feudal nobility) అనే వర్గం యాజమాన్య హక్కులతో లేరు. ఇటువంటి వ్యవస్థ బ్రిటిష్ కాలానికి పూర్వం ప్రాచీన, మధ్య భారత చరిత్రలో హిందువులు, బౌద్ధవులు, ముస్లింల రాజ్యాలలో ఉండేది.

భారతదేశ జమిదారీ వ్యవస్థ, బ్రిటిష్ జమిందారీ వ్యవస్థ కంటే భిన్నము. భారత జమిందారీ వ్యవస్థలో స్వంత ఆస్తి అనే భావన లేదు. ఇక్కడ భూమి గ్రామ సముదాయానికి చెంది ఉండేది. ఇది ఎప్పుడూ పరిపాలకుని హక్కుగా ఉండేది కాదు. రాజ్యానికి, దానిలో ఉత్పత్తిలో వాటా ఉండేది. ఇది ఎప్పుడూ ధాన్యరూపంలోనే ఇవ్వడం ఇప్పుడున్న శిస్తు విధానం కొన్ని మార్పులతో ముస్లిం పాలన నుంచి జరిగేది.

గ్రామ జనాభా ఎక్కువగా వ్యవసాయదారులతోనే ఉండేది. వ్యవసాయదారుల కుటుంబాలు తరతరాలుగా భూ కమతాలను సేద్యంచేస్తూ ఉండేవారు. కాలక్రమంలో వీరి దగ్గర నుండి వివిధ పద్ధతులలో శిస్తు వసూలు చేయడం జరిగేది.

### 11.2.1.1 బానిసత్వ కాలం (Colonial Period) :

భారతదేశ బానిసత్వ కాలంలో భూయజమాన్య విధానంలో మార్పులు వచ్చాయి. బ్రిటిష్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకొన్నాయి. గ్రామ సముదాయానికి భూమి హక్కు పద్ధతికి స్వస్థిచెప్పడం జరిగింది. అనేక భూసంస్కరణలద్వారా స్వంత ఆస్థి అనే భావనను ప్రవేశ పెట్టినారు. 18వ శాతాబ్దంలో ప్రవేశ పెట్టిన మహల్వారి పద్ధతి (Mahalwarl Settlement) చెప్పుకోదగినది. ఈ పద్ధతి ద్వారా భూమి, స్వంత ఆస్తులు, మార్కెట్ లో అమ్ముకోవడానికి వీలుకల్పించడం జరిగింది. దీని ప్రకారం భూమిని కొనవచ్చు, విక్రయించవచ్చు, తనాఖా పెట్టుకోవచ్చు. దీని ద్వారా కొత్త సామాజిక వర్గాలు అవతరించినాయి. దీని ప్రభావం యాజమాన్య వ్యవస్థ పై ప్రభావంపడింది.

### 11.2.1.2 శాశ్వత పద్ధతి (Permanent Settlement) :

శాశ్వత– పద్ధతి అంటే జమిందారీ పద్ధతి అని వ్యవహరించవచ్చు. దీని భాగంగా బ్రిటిష్ ప్రభుత్వం పూర్వపు జమిందారీ వ్యవస్థలో శిస్తు వసూలు చేసే వారిని నియమించారు. తద్వారా జమిందార్లకు నిర్ణీత భూ భాగంపై హక్కు ఇచ్చారు. ఈ భూమికి జమిందార్లకు వంశపారంపర్య హక్కు వచ్చింది. జమిందార్ల భాధ్యతలంతా వారికి నిర్ణయించిన భూశిస్తు బ్రిటిష్ ప్రభుత్వానికి కట్టుట. ఈ బందోబస్తుద్వారా వ్యవసాయ దారులు అంతా కౌలుదార్లుగా మారిపోయారు. అంతేకాకుండా తద్వారా భారతదేశంలో ఇదివరకు లేని కొత్తరకం భూస్వాముల వర్గం ఒకటి ఏర్పడింది. ఏ జమిందార్లయితే భూశిస్తు సరిగ్గా కట్టడంలేదో వారి భూములను అమ్మడం, తనఖా పెట్టడం చేసారు. భూమి సొంతహక్కు ఎలా ఏర్పడిందో, దాన్ని కౌలుకు ఇచ్చే హక్కు కూడ ఏర్పడింది. క్రమంగా చిన్న చిన్న కౌలుదార్లు ఆవిర్భవించారు. ఈ కౌలు విధానం వ్యవసాయేతరలకు ముఖ్యంగా అప్పులిచ్చే వానికి, వ్యాపారస్తులకు వెళ్ళి పరోక్ష భూస్వామి విధానానికి దారితీసింది. తద్వారా సబన్యుదేషన్కు దారితీసింది. అంటే భూస్వామ్యులు వారి పొలాలను ఉపకౌలుదారులకు (Sub lease) కు ఇవ్వడం వానికి భూశిస్తు సేకరణ విధులు అపగించడం ద్వారా ఒక గొలుసుకట్టు వ్యవస్థలాంటి శిస్తువసూలు చేసే మధ్యవర్తులు అవతరించినారు. ఇటువంటి వ్యవస్థ బెంగాల్, బీహార్, ఒరిస్సా లలో మొదటగా ఉత్తరప్రదేశ్, బొంబాయి ప్రెసిడెన్సిలో కొన్ని ప్రాంతాలలోను, మద్రాస్ ప్రెసిడెన్సీకు వ్యాపించింది. ఈ జమీందారీ పద్ధతి ద్వారా అప్పటి స్వంత సేద్యగాళ్ళ విధానం నుండి కౌలుదార్ల వ్యవస్థకు దారితీసింది. ముఖ్యంగా రెండు రకాల కౌలుదార్లు జమిందారీ ప్రాంతాలలో అవతరించినారు. (1) జమిందార్ల పరిధిలోని కౌలుదార్లు, (2) కౌలుదార్ల కౌలుదార్లు. ఇట్లా ఉపకౌలుదార్లు పెరిగారు. ఇంతకంటే తక్కువ స్థాయిలో పంటవాటాదార్లు ఆవిర్భవించారు. ఈ విధంగా వ్యవసాయంలో వివిధ రకాలుగా మార్పులువచ్చి, బీదవారుగా, పీడిత ప్రజలుగా తయారు అయినారు.

### 11.2.1.3 రైత్వారీ బందోబస్తు (Ryotwari Settlement) :

19వ శతాబ్దంలో మద్రాస్, బొంబాయి ప్రెసిడెన్సీలలో రైత్వారీ బందోబస్తు విధానాన్ని ప్రవేశ పెట్టినారు. దీని ప్రకారం భూయాజమాన్యం భూమిని సేద్యంచేసేవారికి, వ్యవసాయదారులకు వర్తించేటట్లు చేసి, రాజ్యము దానిపై శిస్తు వారి దగ్గర వసూలు చేసేది. ఈ శిస్తు క్రమేణా పెంచడంతో శిస్తు కట్టలేనివారు అప్పులు చేయడం, అవి తీర్చలేక తమ భూమిని కోల్పోవడం దీనిద్వారా స్వంత వ్యవసాయ ఆస్థులు అనే వర్గంగా 'రూపుదిద్దుకొంది. ఈ ప్రక్రియ ద్వారా

కొంతమంది మాత్రమే సామాజిక ఆర్థిక అభివృద్ధి చెందకలిగినారు. చాలామంది కౌలుదార్లుగాను, వ్యవసాయకూలీలుగాను మార్పు చెందినారు. అసలు భూమి ఫలసాయం చేసే వారి దగ్గరనుండి క్రమంగా స్వంత వ్యవసాయ వర్గానికి దారితీసింది.

### 11.2.1.4 మహాల్ వారీ బందొబస్తు (Mahalwari Settlement) :

మహాల్వారీ పద్ధతి బ్రిటిష్ గవర్నమెంట్ కాలంలో ఎక్కడైతే భూయాజమాన్య కుటుంబాలు కలసి ఒక గ్రామంలోని గాని, ఎస్టేట్ లో గాని భూమిని ఉమ్మడిగా కలిగి ఉంటారో వారితో మహాత్వారీ పద్ధతి విధానం ఏర్పడింది. ఇక్కడ కూడ వ్యవసాయదారుడు గవర్నమెంట్ భూమి యాజమాన్యుల మధ్య, డబ్బు అప్పు ఇచ్చేవారి మధ్య నలిగి పోయారు.

## 11.2.2 దేశ స్వాతంత్ర్యానంతర కాలము (Post independence period) :

భారతదశ స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ దారులు ఎక్కువ అయినారు. కౌలుదార్లలో అనేక రకాలు వచ్చాయి. వారిని ఈ విధంగా వర్గీకరించవచ్చు, కౌలుదార్లు, ఉపకౌలుదార్లు, పంటవాటాదార్లు మొదలగువారు. జమిందారీ ప్రాంతాలలో ఉపవర్గాలు జమిందార్ల వద్ద, భూమిని అసలు సేద్యం చేసే వారి మధ్య, పంటవాటాదార్లు ఏర్పడ్డారు. కౌలుదార్లకు ఆస్తి హక్కు ఉండేది. వారిని తొలగించడం కష్టం. ఉపకౌలుదార్లు కొంత భద్రత పొందారు. కాని వారిని తొలగించవచ్చు. పంటవాటాదార్లకు భద్రత లేదు. వారిని ఎప్పుడైన కౌలుదార్లు తొలిగించవచ్చు. వారు భూమిని సేద్యంచేసి, దాంట్లో సగం పంట అనుభవించవచ్చు.

భూసంస్కరణలవల్ల స్వాతంత్ర్యానంతరం స్వంత వ్యవసాయ ఆస్తివర్గం ఎక్కువ అయినది. జమిందారీ వ్యవస్థ రద్దుకాబడింది. భూపరిమితి చట్టం వచ్చింది. 'జమిందార్లకు పైకం చెల్లించి, అంతకుముందు వ్యవసాయం చేసే కౌలుదార్లు యాజమాన్య పట్టాలు వారు సేద్యం చేసే భూమికి పొందగలిగినారు. భూపరిమితి చట్టం కూడా దీనిక దోహదంచేసింది.

సంపత్తివర్గపు కౌలుదార్లు, ఉపకౌలుదార్లు క్రమంగా స్వత వ్యవసాయ ఆస్తి పథంలోనికి ప్రవేశించినారు. కాని పంటవాటాదార్లు లాభం పొందలేకపోయారు. భూపరిమితి చట్టం వల్ల కౌలుదారీ వ్యవస్థ కొంత తగ్గింది. పంట వాటాదార్ల సంఖ్య పెరిగింది. ఇప్పుడు గ్రామీణ భారతదేశంలో వీరి సంఖ్య ఎక్కువ.

## 11.3 భారతదేశంలో భూమి పట్టా, భూసంస్కరణలు (Land Tenure and Land Reforms in India) :

భూమి పట్టావిధానం ప్రాముఖ్యత సంతరించుకొంది ఎందువల్లనంటే దీనివల్ల భూమికి యజమాని గుర్తింపు వచ్చి, ఉత్పాదకత పెంచడానికి, తద్వారా సామాజిక వ్యవస్థాపనపై ప్రభావం చూపడానికి ఉపకరిస్తుంది. భారతదేశ స్వాతంత్ర్యానికి పూర్వము భూమి పట్టా విధానం 3 వర్గాలుగా గుర్తించవచ్చు.

ఎ) రైత్వారీ

బి) మహల్వారీ

సి) జమిందారీ

## ఎ) రైత్వారీ పట్టా విధానం :

రైత్వారీ పట్టావిధానాన్ని మొదట 1772లో మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రవేశపెట్టి తర్వాత బొంబాయి ప్రెసిడెన్సీలోను, బెరార్, మధ్య ప్రదేశ్లకు విస్తరించినారు., ఇది హిందూ సాంప్రదాయం నుంచి ఉద్భవించినది. ఈ వ్యవస్థలో ప్రతీ వ్యక్తి నమోదు చేయబడి, భూమి హక్కుదారుడుగా నిర్ధారించి, గవర్నమెంటుకు భూమిశిస్తు కట్టే భాధ్యత ఇచ్చారు. ఆ రైతు ఆ భూమిని ఉపకౌలుకు ఇవ్వడంగాని, తనఖా పెట్టడంగాని, ఒకరికి బహుకరణగా ఇవ్వడంగాని చేయవచ్చు. ఆ రైతు భూమిశిస్తు సరిగ్గా కడుతున్నంత కాలం, గవర్నమెంటు అతని భూ హక్కును తొలగించలేదు. ఈ వ్యవస్థలో రాజ్యానికి, భూస్వామికి మధ్య మధ్యవర్తి ఉండరు.

## బి) మహాల్వారీ పట్టా విధానము :

ఈ వ్యవస్థలో భూమిని గ్రామ సముదాయాలు సమిష్టిగా హక్కు కలిగి ఉండి, భూమిశిస్తు కట్టడానికి కట్టుబడి ఉంటాయి. దీన్ని మొదట ఆగ్రాలోను, తరువాత అవుద్ (Oudh), పంజాబ్, హర్యానాలలో విస్తరించారు. ఈ వ్యవస్థలో గ్రామ సమిష్టి భూములు, వ్యర్థభూములు (Waste lands), గ్రామ సముదాయానివి. ఈ వ్యర్థభూములను ఎవరికైన అద్దెకు ఇవ్వవచ్చు.. ఇది ముస్లిమ్ సాంప్రదాయ ప్రభావంతో అమలు లోనికి వచ్చినది.

## సి) జమిందారీ పట్టా విధానము :

లార్డ్ కార్న్ వాలిస్ (Lord Cornwallis) మొదటగా 1793వ సంవత్సరంలో జమిందారీ పట్టావిధానాన్ని ప్రవేశ పెట్టినాడు. ఈ పద్ధతి ప్రకారం భూమి ఒకరు కానీ కొంతమంది అదుపులో ఉండి, వారు ప్రభుత్వానికి భూమిశిస్తు కట్టేటట్లు బాధ్యత ఉంటుంది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు ఈ జమిందారీ పద్ధతిని అవలంబించినారు. దీని ద్వారా . ప్రత్యేక హక్కుగల ఒదిగి ఉండేవర్గం (Loyal Class) ఏర్పడింది. జమిందారీ పట్టావిధానం రెండు రకాలు (1) శాశ్వత పద్ధతి, (2) తాత్కాలిక పద్ధతి. మొదటి విధానం బెంగాల్లోను, ఉత్తర మద్రాస్ ప్రెసిడెన్సీలొను, బెనారస్ ను అమలులో ఉంది. రెండవదైన తాత్కాలిక పద్ధతి విధానంలో భూమి శిస్తు మార్పులు చేస్తూ ఉంటారు. ఇటువంటిది బెంగాల్ జమిందారీలలోను, అవుద్ ను అమలులో ఉంది. ఈ జమిందారీ పద్ధతి మధ్యతరగతి పట్టా విధానానికి దారితీసింది. ఇందులో రైతులు పీడింపబడినారు. సేద్యం అభివృద్ధి చెందలేదు. ఈ పద్ధతి ఆశించిన ఫలితాలను ఇవ్వక పోగా, జమిందార్లు రైతుల దగ్గర ఎక్కువ భూమి శిస్తువసూలు చేసి విపరీతంగా పీడించసాగారు. జమిందారీ వ్యవస్థను భారతదేశ స్వాతంత్ర్యానంతరం రద్దు చేసారు.

ఈ 150 సంవత్సరాల కాలంలో పై మూడు విధానాలు వాటి రూపాన్ని కోల్పోయాయి. ఈ సందర్భంలో వెంకటసుబ్బయ్య, 'జమిందారీ రైతువారీ విధానాలను ప్రవేశ పెట్టిన కార్న్ వాలిస్, సర్ థామస్ ముస్రో 1940వ సంవత్సరంలో ఆ విధానాలను గమనిస్తే జమిందారులను, రైతులను గుర్తు పట్టలేరు' అని అభిప్రాయపడినాడు.

## 11.4 స్వతంత్ర భారతదేశంలో భూసంస్కరణలు (Land Reforms in Independent India) :

భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం భూసంస్కరణలు, భూమి పట్టాకు భద్రత, శిస్తు నిర్ధారణ చేయటం, యజమానిని నిర్దేశించటం మొదలైన అంశాలపై కేంద్రీకృతం చేయడం జరిగింది. దీని ద్వారా

మధ్యవర్తుల బాధనుండి రైతులను రక్షించి, వారికి రాజ్యంతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచింది.

భారతదేశంలో భూసంస్కరణల ముఖ్య ఉద్దేశాలు :

(ఎ) మధ్యవర్తులను తొలగించటం

(బి) పట్టాసంస్కరణలు అంటే శిస్తు విధానాన్ని నిర్ధారించటం, పట్టాకు భద్రత కల్పించటం, రైతుకు యాజమాన్య బాధ్యత ఇవ్వడం.

(సి) భూపరిమితి చట్టాలద్వారా భూమిని నియంత్రించటం.

(డి) వ్యవసాయ రంగంలో భూకమతాల యాజమాన్యంలో అదుపు తీసుకొనిరావడం, అవి ఉప విభాగాలుగాను, విచ్ఛిన్నం అవకుండా కాపాడటం, కో–ఆపరేటివ్ కమతాలను అభివృద్ధి పరచటం.

భారతదేశంలో భూసంస్కరణలు చాలా ప్రాచుర్యం సంతరించుకొన్నాయి. అన్ని పంచవర్ష ప్రణాళికలలోనూ భూసంస్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియలో భూ యాజమాన్యంలో మార్పులు తీసుకొని వచ్చి, సమాజంలో నిర్మితీయ మార్పు తీసుకొని వచ్చి ఫలసాయం అందరూ సమానంగా పొందురీతిలో రైతు శ్రేయస్సు దృష్టిలో మార్పులు తీసుకొనిరావడం జరిగింది. ఈ మార్పులు కింద వివరించబడ్డాయి.

## (ఎ) మధ్యవర్తి పట్టాలను రద్దుచేయడం (Abolition of intermediary tenures) :

1948వ సంవత్సరం నుండి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యవర్తి పట్టాలను అంటే జమిందారీ, జాగీర్, ఇనామ్ అనే విధానాలు రద్దు చేసినారు. వారి చేతిలో ఆనాటికి దేశంలో 40శాతం భూమి ఉంది. ఈ రద్దు తరువాత సుమారు 30 లక్షల కౌలుదార్లు, పంట వాటాదార్లు యాజమాన్య పట్టాలను 62 లక్షల ఎకరాలకు పొందగలిగినారు. అంతేకాకుండా కొంత వ్యర్థ భూమికి కూడ పట్టాలు ఇచ్చారు. ప్రైవేటు ఆస్తులుగా వున్న ఆడవులు మొదలైన వాటిని గ్రామపంచాయితీలకు, కొన్నింటిని భూమిలేని వారికి ఇవ్వడం జరిగింది. దీని ద్వారా రెండు కోట్ల రైతులకు రాజ్యంతో నేరుగా సంబంధం ఏర్పడింది, ఇంత చేసినా పరోక్ష భూస్వాములు. ఇంకా ఉన్నారు.

## (బి) కౌలుదారీ సంస్కరణలు (Tenancy reforms) :

కౌలుదారీ సంబంధ సమస్యలు భారతదేశంలో అనేకం. నాల్గవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం భారతదేశంలో వ్యవసాయ జనాభాలో 12.7 శాతం మంది కౌలుదార్లు. కౌలుదార్ల కుటుంబాలు భారతదేశం మొత్తంలో వ్యవసాయంచేసే కుటుంబాలలో 23.6 శాతం. దీనిలో కొంతమందికి మాత్రమే శాశ్వత భూహక్కు లభించింది. ఇటువంటి అనేక మంది రైతులు, ఆంధ్రప్రదేశ్, బీహార్, హరియానా, పంజాబ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లలో మొత్తం 82 శాతం మంది భద్రత లేని కౌలుదార్లుగా ఉన్నారు. భారతదేశంలో కౌలుదార్లను 3 వర్గాలుగా గుర్తించవచ్చు:

(1) శాశ్వత కౌలుదార్లు,

(2) ఇష్టం వచ్చినప్పుడు నియమించే కౌలుదార్లు,

(3) ఉప కౌలుదార్లు.

**కౌలుదార్ల సంస్కరణలో ముఖ్య అంశాలు :**

(1) భూమి శిస్తును నియంత్రించడం,

(2) కౌలుకు భద్రత కల్పించటం,

(3) కౌలుదార్లకు యజమాన్య హక్కు కల్పించడం,

## (1) భూమిశిస్తు నియంత్రణ :

1951వ సంవత్సరానికి పూర్వము ఫలసాయంలో 50 శాతం · శిస్తు కట్టవలసివచ్చేది. మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికలలో శిస్తు ఫలసాయంలో 20-25 శాతం కంటే ఎక్కువ ఉండ కూడదని నియంత్రించినారు. ఇందుకు అనుగుణంగా అనేక రాష్ట్రాలలో భూమిశిస్తు నియంత్రణ తీసుకొని వచ్చారు. అయినా రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య భూమి శిస్తు విషయంలో వ్యత్యాసాలు ఇంకా ఉన్నాయి. భూదాహం వల్ల, కౌలుదార్ల బలహీనతలవల్ల ఇది అంత సమర్థవంతంగా నియంత్రించడానికి అడ్డంకాలు వస్తున్నాయి.

## (2) కౌలుకు భద్రత కల్పించటం :

శాసనం ద్వారా భూమిశిస్తు నియంత్రణతో బాటు కౌలుకు భద్రత కల్పించటం కూడా జరిగింది. కౌలుదార్లు శిస్తు కదుతున్నంతవరకు వారిని తప్పించడానికి వీలులేనట్లు రక్షణ కల్పించబడింది. దీని ద్వారా 9 శాతం వ్యవసాయం చేసే కౌలుదార్ల భూములకు భద్రత చిక్కింది. అంతే కాకుండా 12 శాతం భూమికి భద్రత చేకూరింది.

## (3) కౌలుదార్లకు యాజమాన్య హక్కు కల్పించడం :

కౌలుదార్లకు పట్టాలు యిచ్చే హక్కును అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయి. కేరళ, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేంద్రపాలిత ప్రాంతాలలో భూమి కొన్న వారికి యాజమాన్య హక్కు శాసనంద్వారా కల్పించినాయి. సుమారు 30 లక్షల కౌలుదార్లు దీని ద్వారా యాజమాన్య హక్కును 70 లక్షల ఎకరాలకు పొందినారు. ఏదైనా ప్రాకృతిక దుర్ఘటనలు సంభవిస్తే
పన్ను, రాయతీలు ఇవ్వడం కూడ జరుగుతోంది.

## (సి) భూసంస్కరణల చట్టం ద్వారా భూమిని నియంత్రించడం (Celling on land holdings) :

దేశంలో భూసంస్కరణలలో భాగంగా భూపరిమితిని నియంత్రించడం జరిగింది.

ఒక పరిమితికి మించిన భూమిని వ్యక్తి దగ్గర నుండి ప్రభుత్వం స్వాధీనంచేసుకోవడం జరిగింది. ఇటువంటి భూమిని భూమిలేని వారికి ఇవ్వడం కూడ దీనిలోని భాగమే. భూమి లేని వారు ఎక్కువ ఉండి, భూమి మితంగా ఉండటంతో ఇటువంటి చర్య సమర్థనీయమే. అంతే కాకుండా ఒకే వ్యక్తి ఆదుపులో ఎక్కువ భూమి సమర్థనీయం కాదు. ఈ ప్రక్రియద్వారా అసమానతలను తొలగించి, భూమి లేని వారికి ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకు తోడ్పడుతుంది. భూపరిమితి చట్టం రెండు దశలలో మనదేశంలో అమలులోనికి తీసుకొని వచ్చారు.

మొదటి దశలో (1972 వరకు), వ్యక్తిని ఒక అంశముగా గుర్తించి నిర్ణయం చేయబడింది. క్రమంగా వివిధ రాష్ట్రాలలో భూపరిమితి చట్టం ఎక్కువ మందికి అందుబాటులోనికి రావటానికి భూ పరిమితిని కూడ మార్చడం జరిగింది.

ఈ భూసంస్కరణల చట్టం అమలు అంత సులభమైన ప్రక్రియ కాదు. భూములు చేతులు మారడం వల్లనూ పరిహారం చెల్లించడంలోను, మిగులు భూమిని పంచడంలోను సమస్యలు ఎదురయినాయి. 1972వ సంవత్సరానికి 23 లక్షల ఎకరాల భూమిని మిగులు భూమిగా నిర్ణయించినారు. 12.55 లక్షల ఎకరాలను మాత్రమే పంచగలిగినారు. కొన్ని రాష్ట్రాలలో అంటే బీహార్, ఒరిస్సా, కర్ణాటక, రాజస్తాన్ వంటి రాష్ట్రాలలో మిగులు భూమిని సూచించలేక పోయినారు. ఈ శాసనాన్ని అన్ని రాష్ట్రాలలోను సమానంగా అమలు చేయడం కూడ జరగలేదు.

దేశంలో ఈ మిగులు భూమి పంపిణీకి 1972వ సంవత్సరంలో అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు కలసి మార్గదర్శకాలను రూపొందించినారు.

1. నీటి పారుదల గల మంచిభూమిని 10 నుండి 18 ఎకరాలకు, తక్కువ సారవంతమయిన భూములను 54 ఎకరాలుగాను భూపరిమితిగా గుర్తించినారు.
2. ఒక కుటుంబాన్ని అంటే భర్త, భార్య, మైనర్ పిల్లలు మొత్తం ఐదు మందిని యూనిట్గా నిర్ణయించినారు. అంతకంటే ఎక్కువ మంది ఉంటే కొంచెం ఎక్కువ భూమిని నిలపడానికి (పరిమితి రెట్టింపుకు మించకుండా) నిర్ణయించినారు.
3. ఇటువంటి పరిమితి తోటలకు అంటే టీ, కాఫీ, రబ్బర్, కార్డిమమ్, కోకా మొదలైన తోటలకు, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు వర్తించదు.

ఈ మార్గ దర్శకాల ద్వారా వివిధ రాష్ట్రాలలో భూసంస్కరణ చట్టాలలోమార్పుతీసుకొని 1971 జనవరి 24 నుండి అమలు లోనికి వచ్చినట్లు ప్రకటించినారు. 17 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రొత్త భూసంస్కరణల చట్టాన్ని అమలు చేశాయి. ఈ మార్పు ద్వారా 73.48 లక్షల ఎకరాల భూమిని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మిగులు భూమిగా గుర్తించినాయి. దీనిలో 44.92 శాతం భూమిని 41.52 లక్షల భూమి లేని కుటుంబాలకు పంచి పెట్టడం జరిగింది. 20.33 లక్షల ప్రజలు, అంటే 45 శాతం లబ్దిదారులు షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందినవారు. ఈ నిలువ భూమి పంచిపెట్టడం అనే కార్యక్రమం నత్తనడకలాగే సాగిందనే చెప్పాలి. గ్రామస్థాయి నుండి పై వరకూ మంచి పట్టుదల, అనుభవం ఉన్న అధికారులు ఈ భూపరిమితి చట్టాన్ని అమలు చేయడానికి లేకపోవడంతో ఈ కార్యక్రమం కొంత నీరుకారింది. దీనికి పలుకుబడి ఉన్నవారు వివిధ స్థాయిలలో అడ్డు రావడం కూడా బలాన్ని యిచ్చింది.

ఈ పథకం ఎంతో ఉత్సాహంతో ప్రారంభించబడినా మధ్యలో పటుత్వాన్ని కోల్పోయింది.ఈ సందర్భంలో ఆచార్య యమ్. యల్. దండ్వాలా మొత్తానికి భూపరిమితి చట్టం ప్రవేశ పెట్టడం మంచి ఉద్దేశంతోనే జరిగింది. వాస్తవానికి దాని ఫలితాలు సంతృప్తికరంగా లేవు, అని వ్యాఖ్యానించారు.

భారతదేశంలో భూసంస్కరణల చట్టం సమర్థవంతంగా అమలు కాకపోవడానికి కారణాలను దిగువ వివరించడం జరిగింది.

1. **శాసనంలోని లొసుగులు (Faults in Legislation) భూసంస్కరణల శాసనంలో కొన్ని లోపాలున్నాయి.**

అవి :

- స్వంత వ్యవసాయానికి సరైన నిర్వచనం లేకపోవడం,
- సొంత వ్యవసాయం చేసే భూమికి పరిమితి లేకపోవడం,
- జమిందార్లు ఎక్కువ భూమిని వాళ్ళ కుటుంబాల వారికి బదలాయించటం,
- కౌలుదార్ల నిర్వచనం,
- పంట వాటా దార్లను పరిధి లోనికి తీసుకొని రాకపోవడంతో,
- అనియత కౌలుదార్లవల్ల,
- చట్టానికి అందకుండా భూమి బదలాయింపులు చేయడం మొదలైనవి.

2. **రాజకీయ బద్ధత లేకుండుట (Lack of political will) :**

ఏదైనా శాసనం అమలు చేయడంలో రాజకీయ పరంగా చొరవ చూపడం చాలా ముఖ్యమైన విషయము. భూసంస్కరణల అమలులో యిది కొరవడింది. అందువల్ల భూసంస్కరణల చట్టం ప్రజలను మభ్యపెట్టడానికే పరిమిత మయినట్లు కూడా భావించడం జరుగుతోంది. దీనికి సంబంధించిన టాస్కోఫోర్స్ కూడ రాజకీయంగా ఈ శాసనం అమలులో రాజకీయ నాయకులు చొరవ చూపకపోవడాన్ని గుర్తుచేసింది. రాజకీయ స్తబ్ధతవల్ల గ్రామీణ భారతంలో ఇది అనుకున్నంతగా అమలులోకి రాలేకపోయింది. విధానానికి, శాసనానికి మధ్య వ్యత్యాసము కూడ దీనికి తోడయింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఈ చట్టాలను అమలుపరచడం కష్టతరమనే చెప్పాలి.

3. **ఉద్యోగుల నుండి అవరోధాలు (Bureaucratic Obstacles) :**

ఉద్యోగులు కూడా భూసంస్కరణల శాసనం అమలుకు అవరోధాలుగా నిలుస్తున్నారు. ఉద్యోగస్తులు వీటిని అమలుచేద్దామన్నా, రాజకీయ నాయకులు వారిని నీరు కార్చుతున్నారు. అందువల్ల ఉద్యోగులు పట్టీపట్టని ధోరణిని అవలంబిస్తున్నారు. ముఖ్యంగా మిగులు భూమిని గుర్తించటంలో కొన్నిచోట్ల ఉద్యోగస్తులు రాజకీయ నాయకుల ఒత్తిడులకు లొంగిపోతున్నారు.

సంపన్ను లైన భూయజమానులు ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో పలుకుబడి ద్వారా ప్రలోభించి, ఈ కార్యక్రమం అమలుకాకుండా చూస్తున్నారు.

సివిల్, క్రిమినల్ చట్టాలు, వాటి అమలులో లోపాలు కూడ సంపన్నులకు, రాజకీయనాయకులకు ఇటువంటి అవకాశాన్నిస్తున్నాయి.

కొన్ని రాష్ట్రప్రభుత్వాలు భూపరిమితి శాసనాన్ని, సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించారు. రెవిన్యూ కోర్టు, ట్రిబ్యునల్స్ ద్వారా భూమి సమస్యలను పరిష్కరించడానికి అవకాశం కల్పించారు. ఏడవ పంచవర్ష ప్రణాళిక

భూసంస్కరణలు పేదరికం అరికట్టడంలోను, వ్యవసాయరంగాన్ని ఆధునీకరించడానికి దోహద పడుతుందని పేర్కొంది. కాని నిజానికి వీటి మధ్య తక్కువ సంబంధం ఉందని తర్వాత తేలింది. IRDP. REP/RLEGP లాంటి కార్యక్రమాలు కొంత వరకు పృథక్కరణలోనే పనిచేస్తున్నాయి.

పైన తెలిపిన లొసుగులను దృష్టిలో పెట్టుకొని జూలై 1995లో ప్రభుత్వము సంస్కరణలకు సంబంధించిన అంశాలను అన్నీ రాజ్యాంగములోని 9వ షెడ్యూలులోనికీ తేవాలని నిశ్చయించింది. దీని ద్వారా భూ సంబంధ తగాదాలు అరికట్టవచ్చని భావించింది. అందుకని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకు ఒక ట్రిబ్యునల్ ను ఏర్పరచమని కేసులను తద్వారా త్వరితంగా పరిష్కరించవచ్చని సూచించింది.

భూసంస్కరణల అమలు పకడ్బందీగా చేయడానికి భూపరిమితి చట్టాలను అమలుపరిచడం ద్వారాను, మిగులు భూమిని త్వరగా పంచడం ద్వారాను, భూసంబంధ రికార్డ్లను ఆధునీకరణ చేయటం ద్వారాను, కంప్యూటరీకరణ ద్వారాను సాధ్యమవుతుందని భావించింది.దీనికి అనుగుణంగా 22 రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పై సిఫార్సులను అమలు పరచినాయి. తద్వారా 77.10 లక్షల ఎకరాల విలువ భూమిని గుర్తించడమైనది. దానిలో 51.46 లక్షల ఎకరాల భూమిని 49.94 లక్షల కుటుంబాలకు పంచడం జరిగింది. వీరిలో 50 శాతం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందినవారు. ఇప్పటికి 70 శాతం మిగులు భూమిని 2.50 కోట్ల ప్రజలకు పంచడమైనది.

భారతదేశంలో భూయజమాన్యంలో ముఖ్యమైన మార్పులు తీసుకొని రావడానికి రాజకీయ చొరవ, పాలనావ్యవస్థ సమర్థత, ప్రజల నుండి ఒత్తిడి ఎంతైనా అవసరం.

## 11.5 భూసంస్కరణల ప్రభావం (Impact of Land Reforms) :

స్వాతంత్ర్యానంతరం అమలులోనికి తెచ్చిన భూసంస్కరణలు ఎంతో. ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. ఇందులో ముఖ్యంగా జమిందారీ వ్యవస్థ రద్దు, మధ్యవర్తులను తొలగించడం ద్వారా భూస్వాముల రాజకీయ పెత్తనం తగ్గింది... కాని చిన్న కమతాల కౌలుదార్లను తొలగించటం, ఎక్కువ మంది మధ్యవర్తులు భూమిని పొందటం జరిగింది. కౌలుదార్లకు భద్రత, శిస్తు తగ్గింపు, భూమి హక్కు పొందటం సాధ్యమైనది. ఇది వరకు చెప్పినట్లు చిన్న కమతాల కౌలుదార్లు చాలా చోట్ల తొలగింపబడినారు. కొన్ని నిగూఢ కౌలు ఒప్పందాలు ఏర్పడినాయి. పంట వాటాదార్ల సంఖ్య అధికమైనది. భూసంస్కరణల శాసనాలలోని లొసుగులను చాలామంది భూయాజమాన్యులు వారి స్వలాభాలకు మలచుకున్నారు.

పైన చెప్పిన అభిప్రాయాలను క్రింద విషయాలు ఇంకా బలపరుస్తాయి. 1954-55వ సంవత్సరంలో 47 శాతం కుటుంబాలు 0.00 నుండి 0.99 ఎకరాలు పొంది ఉండి, 1.38 శాతం భూమిని సేద్యం చేసేవారు. 1971 - 72 సంవత్సరం నాటికి పైన పేర్కొన్న వర్గంవారు 45 శాతం సేద్యం చేసే భూమి 2.07 శాతానికి పెరిగింది. 1985-86వ సంవత్సర కాలానికి 29 శాతం సేద్యం చేసే భూమి సన్నకారు, చిన్నకారు రైతుల చేతుల్లోనికి వచ్చింది. వారి శాతం మొత్తం సేద్యం చేసేవారి సంఖ్యలో 76.2 శాతం అయ్యింది. 50 శాతం కంటే ఎక్కువగా సేద్యంలో వున్న భూమి, మధ్యతరగతి, పెద్ద భూస్వాముల యాజమాన్యంలో ఉంది. సంఖ్యాపరంగా వీరు శాతంగా గుర్తింపబడినారు. దీన్ని బట్టి చూస్తే అనుకున్న విధంగా మార్పు తీసుకొని రావడంలో భూసంస్కరణలు విఫలమైనాయి. భూసంస్కరణలు

భారతదేశంలో సామాజిక గతిశీలత (Social mobility) ను తీసుకొని వచ్చాయి. భారతదేశంలోని సామాజిక గతిశీలత భూస్వామీకరణ ప్రక్రియను (Embourgeoisemet), శ్రామికీకరణం (Proletarianisation) అని వ్యవహరించవచ్చు. మధ్య తరగతి కర్షకులు కొత్త భూయాజమానులుగా అవతరించే ప్రక్రియను భూస్వామీకరణమని అంటారు. చిన్నకారు, సన్నకారు రైతులు భూమిని కోల్పోయి భూమి లేనివారి జాబితాలో చేరడాన్ని శ్రామికీకరణం అంటారు. ఈ విధంగా రెండు ప్రక్రియలకు భూసంస్కరణలు దోహదం చేసాయి.

## 11.6 ముగింపు :

బ్రిటిష్ పాలనలో భూయాజమాన్యం చాల మార్పులను సంతరించుకొంది. స్వంత ఆస్థిభావనను ప్రవేశ పెట్టింది. దీని ద్వారా భూస్వామ్య వ్యవస్థ, రైతులను దోపిడీ చేయడానికి దోహద పడింది.

స్వాతంత్ర్యానంతరం భూసంస్కరణలద్వారా భూయాజమానుల ఆధిక్యత తగ్గింది. కౌలుదార్లకు భద్రత, భూయజమాన్య హక్కులు లభించినాయి. కానీ కౌలుదార్లను తొలగించడం, పంటవాటా విధానమనే దోపిడీ వ్యవస్థ వచ్చినాయి. భూమి ఎక్కువగా మధ్యతరగతి, సన్నకారు రైతుల చేతుల్లోనికి మారింది. మధ్యతరగతి కులాలు సామాజిక స్థాయిని పెంచుకోగలిగినాయి.

## 11.7 సారాంశం :

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. భారతీయ గ్రామీణ జనాభా మొత్తం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశ జమిందారీ వ్యవస్థ బ్రిటీష్ జమిందారీ వ్యవస్థను పూర్తి భిన్నముగా ఉండేది . భూమి అంతా కూడా గ్రామ సముదాయంలో ఉండేది. దాని మీద పాలకుల అజమాయిషి ఎక్కువగా ఉండేది. అదే విధంగా అందులో వచ్చిన ఉత్పత్తిలో రాజ్యానికి కూడా వాటా ఉండేది. ఈ తరుణంలో భారతదేశ భూయాజమాన్య భానిసత్వంలో బ్రిటీష్‌వారు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. అనాది కాలం నుండి వచ్చిన గ్రామ సముదాయ భూహక్కు పద్దతికి స్వస్తి పలికి, అనేక భూ సంస్కరణల ద్వారా స్వంత ఆస్తి అను భావనను ప్రవేశపెట్టినారు. దీని ద్వారా ప్రజలకు భూమిపై స్వేచ్ఛా హక్కులు లభించాయి. భారతదేశ స్వాతంత్ర్యానంతరం వ్యవసాయదారులు ఎక్కువ అయినారు. తద్వారా భారతదేశాం కూడా అనేక భూ సంస్కరణలు చేపట్టి యాజమానుల ఆధిక్యతను తగ్గించింది. కౌలుదారులకు భద్రతా, యాజమాన్య హక్కులు లభించాయి. భూమి ఎక్కువగా మధ్యతరగతి, సన్నకారు రైతుల చేతులకు మారింది. తద్వారా మధ్యతరగతి కులాలు వారి యొక్క సామాజిక స్థాయిని పెంచుకోగలిగారు.

## 11.8 ముఖ్య పదకోశం :

**జమిందారీ (Zamindari) :**

నిర్ణీత ప్రాంతంలో భూమిపై హక్కు ఉండి, దానికి ప్రభుత్వానికి నిర్ణయించిన శిస్తు కడుతూ, కొంత అధికారాన్ని కలిగిన భూయజమాని.

**రైత్వారీ (Ryotwari) :**

సేద్యం చేసేవారికి, వ్యవసాయ దారులకు భూమి హక్కు ఉండి రాజ్యానికి శిస్తు కట్టే పద్ధతి.

**కౌలు (Tenancy) :**

యజమాని భూమిలో వ్యవసాయం చేసి, దాని ఫలసాయంలో నిర్ణీత భాగాన్ని భృతిగా తీసుకొనే విధానము.

**మధ్యవర్తి కౌలు (Intermediary Tenure) :**

కౌలుదారు అతను చేసే కౌలు భూమిని ఇంకొకరి ద్వారా వ్యవసాయం చేయించే పద్ధతి.

**సామాజిక గతిశీలత (Social Mobility) :**

సామాజిక స్థాయిలో మార్పుల ద్వారా పైకి ఎదగడంగాని, దిగువకు చేరటం గాని జరిగే ప్రక్రియ.

**భూస్వామీకరణం (Embourgeoisement) :**

మధ్య తరగతి కర్షకులు కొత్త భూయాజమానులుగా మారే ప్రక్రియ.

**శ్రామికీకరణం (Proleterianisation) :**

చిన్న కారు, సన్నకారు రైతులు వ్యవసాయ రంగం నుండి బయటకు వచ్చి, భూమి లేనివారి జాబితాలో చేరే ప్రక్రియ.

## 11.9 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. గ్రామీణ భారతదేశంలో భూయాజమాన్య సంబంధాన్ని తెలుపుము.
2. బ్రిటీషువారి పాలననుండి భారతదేశంలో భూయాజమాన్య పద్ధతులను చర్చించుము
3. భూసంస్కరణల ప్రభావాన్ని చర్చించుము.

## 11.10 ఉపయుక్త గ్రంథాలు :


1) A.R Desai : Rural Sociology in India.

2) Andre Betelle : Agrarian Social structure.

3) J.B. Chitamber : Introductory Rural Sociology

4) Daniel Thorner : Agrarian Prospects in India.

5) S.L. Doshi & P.C. Jain : Rural Sociology

6) M.S.A Rao : Urban Sociology in India.

7) Egnon E. Bergal : Urban Sociology

8) Roy Turner : India's Urban Future.

9) P.C. Joshi : Land Reforms in India : Trends and Prospects.

10) Thakur R.N : Slums and Social System

11) Venkata Rayappa K.N : Slums – A Study in Urban Problems.

# పాఠం – 12
# యాజమాన్య సంబంధాలు

**ఉద్దేశాలు :**

భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థాపనలో కుటుంబాలకు, జాతులకు మధ్య పరస్పర సంబంధాలను, యాజమాన్య వ్యవస్థ తీరును, స్వభావాలను, దానిలో వస్తున్న మార్పులను వివరించడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యము.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

12.1 పరిచయం

12.2 యజమాన్య వ్యవస్థ స్వభావము

12.3 లక్షణాలు

12.4 యాజమాన్య వ్యవస్థ బలహీనం చెందడం (Decline of Jajmani System)

12.5 ముగింపు

12.6 సారాంశం

12.7 ముఖ్య పదకోశం

12.8 స్వీయ అంచనా ప్రశ్నలు

12.9 ఉపయుక్త గ్రంథాలు

## 12.1 పరిచయం :

గ్రామస్థులు తమ కుల సాంప్రదాయ ప్రత్యేక వృత్తిని అవలంబించడం, కులాలలోని కుటుంబాల మధ్య వారి వృత్తి రీత్యా సేవలను వినిమయం చేసుకోవడం, అంతస్తును బట్టి, ఒప్పందాన్ని బట్టి కానవస్తుంది. వీటిలో కొన్ని దీర్ఘకాలిక, మిగతావి స్వల్పకాలిక సంబంధాలతో ముడిపడి ఉంటాయి.

విస్తృతమైన, పటిష్టమైన సంబంధాలు ఆహార ఉత్పాదక కుటుంబాలు, సేవలను, వస్తువులను అందించే కుటుంబాల మధ్య ఉంటుంది.

భారతదేశంలో ఇటువంటి సామాజిక సంబంధాలు, పరస్పర సేవల గురించి మొదట డబ్ల్యు. హెచ్. వైజర్ (W.H.Wiser) 1936వ సంవత్సరంలో యాజమాన్య వ్యవస్థగా విశ్లేషించినాడు. భారతదేశ వ్యవసాయ సమాజంలో ఇటువంటి సంబంధాల గురించి అనేక అధ్యయనాలు జరిగాయి. సాంప్రదాయ భారతదేశంలో యాజమాన్య వ్యవస్థ ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ. ప్రాచీన భారతదేశంలో కుల వ్యవస్థతో బాటు భూయాజమానులు, భూమిలేని వారి మధ్య సేవలు, వస్తువుల పంపిణీకి పటిష్ట సంబంధాలతో ఏర్పడిన వ్యవస్థ, భారతదేశం మధ్య యుగ కాలంలో బాగా

అభివృద్ధి పొంది, బానిస దశలో బలహీనత చెందుతూ వచ్చింది. ఈ వ్యవస్థను బలూటే, ఆయి, మిలాండ్ అని కూడా కొన్ని ప్రాంతాలలో వ్యవహరిస్తారు.

ఒక గ్రామంలో వివిధ కులాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, మతపర సంబంధాల పద్ధతే యజమాన్య వ్యవస్థ. ఈ వ్యవస్థ ద్వారా కొన్ని కులాలవారు పోషకులు గాను, కొన్ని కులాలవారు సేవా కులాలు గాను ఉంటారు. సాధారణంగా భూ యజమాని ఉన్నత, మధ్య తరగతి కులాలవారు యజమానులు, పోషకులుగాను, తక్కువ స్థాయి కులాలవారు సేవకులుగాను (క మీన్ లుగాను) వ్యవహరింప బడతారు. యజమాని కమీన్ల మధ్య నెలకొన్న అనేక (ఆర్థిక, సామాజిక, మతపర సంబంధాలు – దీన్నే పోషక సేవార్థి సంబంధాలు అని కూడా చెప్పవచ్చు. ఈ వ్యవస్థ భారతదేశ వ్యవసాయ గ్రామాలలో వృత్తి పర శ్రమ విభజన – దీని ద్వారా సేవలు విస్తరింపబడి జీతాలు, సంబంధాల గూడుగా కన్పడుతుంది. సాంప్రదాయకంగా ఈ సేవలు, జీతాలు, సంబంధాలు, వారి మధ్య నమ్మకం, పరస్పర ఆధారతతో కొనసాగుతాయి. గ్రామీణ ఆర్థిక విధానం, జీవనోపాధి, వస్తుమార్పిడి లాంటి పద్ధతిలో సాగుతుంది. ఇది మార్కెట్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ, వాణిజ్య పంటల ఆదరణలతో వెనుకంజ వేస్తోంది.

## 12.2 యజమాన్య వ్యవస్థ స్వభావము :

యజమాన్య వ్యవస్థ అనగా గ్రామాలలో భూయాజమాన్య కులాల కుటుంబాలకు (అంటే యజమానులకు తక్కువ కులాల వారు (కుమ్మరి, కంసాలి, చాకలి, మంగలి, మొదలైనవారు) పలు ఉత్పాదకతలు అందించడం అని నిర్వచించవచ్చు.

ఈ వ్యవస్థ దిగువ పేర్కొన్న ప్రాతిపదికలపై నెలకొని ఉంది. గ్రామీణ నివాస – ప్రాంతంలో లేదా ఒక సమూహమైన నివాస ప్రాంతంలో నివాసమున్న వ్యక్తుల మధ్య –నియమావళి వుంటుంది. ఇందులో ప్రజలు నివశిస్తూ అనేక అంతర్వివాహ కులాలుగాను, కులాల వంటి సమూహాలుగాను ఏర్పడి ఉంటారు. కుల నిర్మితి శ్రేణిబద్ధమైన కుల –వ్యవస్థతో, ప్రతి కులానికి ఒక స్థానము ఉండి, కులాలలో అనేక ప్రకార్య కులాలుగా ఉండి సంప్రదాయ బద్ధంగా వారి దైన ఒక వృత్తి కలిగి ఉంటారు.

గ్రామాల్లో ఈ విధంగా కులవృత్తుల్ని పాటిస్తూ స్థానికంగా ఆర్థిక వలయాలుగా ఏర్పడి, సాంప్రదాయకంగా ఉంటూ వృత్తి ప్రత్యామ్నాలు లేకుండా ఉంటారు.

ఒక గ్రామంలోగాని, గ్రామ సమూహంలో గాని ఒక కులానికి కులశ్రేణిలో ఒక సామాజిక గుర్తింపు ఉండి, వారి ఆర్థిక స్థితి గతులు కులాల మధ్య సంబంధాలతో ముడిపడి. ఉంటాయి, భూమిని కలిగి ఉండటం ప్రాధాన్యతకు మూలం.

అంటే భూమిలేని తక్కువ శ్రేణికులాల వారు ఆర్థికంగా వారి కాళ్ళమీద నిలబడలేక బలహీనంగా ఉండి జీవనోపాధికొరకు వారి సేవలను, ఉత్పత్తులను ఉన్నత కులాల వారికి మార్పిడి చేస్తూ ఉంటారు. అంత మాత్రాన భూమి ఉన్న ఉన్నతకులాలవారి అధికారాన్ని ఒక వైపునుండి చాటకూడదు. వీరికి సేవా కులాల వారి సేవలు అవసరము. వారు లేనిదే వీరి మనుగడ సాధ్యంకాదు. ఎందుకంటే వారు వారి కులవృత్తి ద్వారా కొన్ని వృత్తులలో సాంప్రదాయకంగా

ఏకాధికారిగా ఉంటారు.

ఇటువంటి వ్యత్యాసంతో కూడిన నిర్మితిలో, వివిధ కులాల మధ్య నిర్దిష్టతతో కూడిన సంబంధాలున్నాయని తెలియచేస్తుంది. ఇది చారిత్రకంగా చాలా పురాతనమైన పద్ధతి.

## 12.3 లక్షణాలు :

యజమాన్య వ్యవస్థ సరకుల, సేవల వినిమయము ఒక ఖచ్చితమైన, నిలకడ అయిన నియమాలతో సాంప్రదాయకంగా అల్లుకున్న విధానం. ఇటువంటి సేవా సంబంధాల గురించి మొదట వైజర్ "హిందూ యజమాన్య వ్యవస్థ' అనే వ్యాసంలో తెలిపినాడు. ఈ వ్యవస్థ క్రింది ప్రమాణాలతో కూడిఉంది. ఈ వ్యవస్థ సఫలీకృతం కావడానికి కులాల / జాతుల మధ్య శ్రేణిబద్ధతకు అతీతంగా నెలకొన్న తప్పనిసరి పరస్పర ఆధారత. పరస్పర సేవలలో కొన్ని మతపరమైన సంస్కారాలు ఉన్నత కులాలవారికి పరిమితమైనవి. తక్కువ కులాల వారికి అశుభ్రతతో కూడినది, తోలు సంబంధిత వృత్తి పరమైనదని తెలుసుకోవచ్చు. శుభ్రత అశుభ్రత కులవ్యవస్థలో చోటుచేసుకున్నట్లే, జజ్మనీ వ్యవస్థకు కూడా వ్యాపించింది. ఈ వ్యవస్థ హిందూ నైతిక విలువలకు అనుగుణంగా మలచబడింది. ఈ వ్యవస్థద్వారా ఉన్నత కులంలోని పూజారినుండి, తక్కువ కులాలకు సంబంధించి తోలు ఆధారిత వృత్తి వారి వరకూ అందరూ ఆర్థిక, సంస్కారిక పరంగా సమీకరణ చెంది సమాజంలో అనివార్యమైన పద్ధతిగా రూపుదిద్దుకొంది.

ఈ వ్యవస్థ ద్వారా భూయజమాని ఉన్నత శ్రేణికి చెందిన వ్యక్తి, విషమస్తరీయ లింక్ ద్వారా ఒక గ్రామం లేదా గ్రామాలతో కూడిన సముహంలో అనేక తక్కువ శ్రేణికి చెందిన కులాల కర్మకారులు, సేవాకులాలవారు ఉన్నత కులాల (బ్రాహ్మణ, బనియా, క్షత్రియ జాతి) వారికి సేవలు అందిస్తూ ఉంటారు. యజమానులు సేవార్థి కుటుంబాలకు అందుకు ప్రతిఫలంగా ఆర్థిక సహాయం వస్తురూపంలో (ధాన్యం, గోధుమలు, మొదలైనవి) ఇవ్వడం జరుగుతుంది.

మాండెల్ బమ్ (Mandelbum) యజమాని సంబంధాలు కుటుంబాల స్థాయిలో కనబడతాయని తెలిపినాడు. ఏ కుటుంబానికి గాని, కుటుంబ పెద్దకు గాని సేవలు చేస్తూ ఉంటారో, ఆ కుటుంబాన్ని యజమాని అనీ, సేవలు అందించేవారిని కమిన్ అనీ వ్యవహరిస్తారు. ఎక్కువ సందర్భాలలో ఉన్నతశ్రేణికి చెందిన కులాలు యజమానులుగాను తక్కువ కులానికి చెందిన వారు కమీన్ లుగాను ఉండటం జరుగుతుంది.

యజమాని సంబంధాలు ప్రక్క గ్రామాలకు కూడ విస్తరించవచ్చు. కొన్ని సందర్భాలలో సేవా కులాలు నివసించే గ్రామం వెలుపలే యజమానులు ఉంటారు.

యజమానులకు నిర్ధేశింపబడిన సేవలకు అదనంగా కొన్ని ప్రత్యేక సేవలు కూడా కమీన్లు చేస్తూ ఉంటారు. ఆర్థిక సంబంధ సేవలు ఎక్కువ ఉంటాయి. కాని కొన్ని సందర్భాలలో మత సంస్కారానికి సంబంధించిన అధిక సేవలు కూడ చేయవలసివస్తుంది. కొన్ని కుటుంబ సంస్కారాలలో కమిన్లు సేవలు అందిస్తూ ఉంటారు. ఉదాహరణకు ప్రక్క గ్రామాలలో విషయాలను అందజేయడం మొదలైనవి. సంవత్సరము అంతా కమీన్, యజమానికి సేవలు వివిధ సందర్భాలలో అందిస్తూ ఉంటాడు.

ఒక కమీన్, ఒక యజమాని కుటుంబానికి గాని, వృత్తిని బట్టి అనేక జజామానీ కుటుంబాలకు గాని సేవలు అందించడం జరుగుతుంది. ఇవి పరస్పరతపై ఆధారపడి ఉంటాయి. ఇటువంటి ద్విపార్శ్వ సంబంధాలు అనువంశికంగా కొనసాగుతాయి.

అంటే యజమాన్య వ్యవస్థలో సంబంధాలు తరతరాలుగా కుటుంబాల మధ్య కొనసాగుతూ ఉంటాయి. ఇది యజమాని, కమీన్ కుటుంబాలు రెండింటికి వర్తిస్తుంది. ఈ యాజమాన్య సంబంధాలు కేవలం వస్తురూపం, ధనరూప వినిమయానికి చెంది ఉండనక్కర లేదు. కొన్ని సందర్భాలలో వివాహము, జననము, మరణ సందర్భాలలో చేసే ప్రత్యేక సేవలకు యజమానులు కమీన్ కు బహుమానాలు ఇవ్వడం జరుగుతుంది. యజమానులకు తద్వారా కమిన్ల మద్దతు లభిస్తుంది. యజమాని సంబంధాలు – బహుళ ఆర్థిక, సామాజిక, మత పర అల్లికలతో వివిధ కులాల కుటుంబాల మధ్య పోషకులు కార్యార్థి సంబంధాలతో కూడి ఉంటుంది.

యజమాన్య వ్యవస్థలో పరస్పర ఆధారత, పరస్పరత, సహకారము అనే భావాలతో గ్రామాలలో వివిధ జాతుల కుటుంబాల మధ్య ఉంటుంది.

వంశపార్యపరంగా నెలకొన్న ఈ సంబంధాలు ఒక విధమైన యాజమాన్య హక్కులతో ఉంటాయి. యజమాని హక్కులను కొద్దికాలం ఎవరికైనా ఇవ్వచ్చు, లేదా కదవ పెట్టవచ్చు, కొన్ని సందర్భాలలో బదిలీ చేయవచ్చు.

యజమాని, కమీన్ ల మధ్య నెలకొని ఉన్న పరస్పర ఆధారత స్థానిక ఆచారాల చట్టం పరిధిలోకి వస్తుంది. కనీస కు ఈ సేవలు ముఖ్యం. ఎందువల్ల నంటే అతని జీవనోపాధి దీనిద్వారా వచ్చే భృత్యం మీద ఆధారపడి ఉంటుంది. ఈ సంబంధాలు కుటుంబాల మధ్య వాడుకలో ఉన్న, కులాలు వాటిని ధృవీకరిస్తాయి, బలపరుస్తాయి.

గ్రామ పంచాయితీ పరిధిలోనికి ఈ సంబంధాలు వస్తాయి. సమస్యలు ఏమైనా వస్తే, ఆయా కుల పెద్దల పంచాయితీలో పరిష్కారమవుతాయి. గ్రామ పంచాయితీ వాటిని అమలు చేయడానికి, ఆ యజమాన్య కులాలను గ్రామంలో ఉన్న పలుకుబడినిబట్టి, కుల కట్టుబడిని బట్టి ఉంటుంది. యజమాని అతని బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించక పోతే కమీన్ కుటుంబాలు సమ్మెకు దిగటం ద్వారా పరిష్కారమవుతాయి. కాని ఇటువంటి సంఘటనలు చాలా తక్కువ.

సేవకు తగిన భృతిని నిర్ణయించడానికి అనేక ప్రేరకాలు దోహదం చేస్తాయి. అవి :

ఎ) కమీన్ చేసినపని, లేదా సేవకు యజమాని విలువ కడతాడు.

బి) పోషకుల, సేవార్థికులాల శ్రేణిబద్ధ అతస్తును బట్టి

సి) యజమాని ఆర్థిక స్తోమత అంటే అతడు ఇవ్వగలిగే స్తోమత.

డి) స్థానిక ఆచారాలు.

సేవలు ఎంత చేయాలో అనేది ఇచ్చే భృతిపై కూడ ఆధారపడుతుంది. కమీన్ ఏసేవలు అందించాలి, దానికి యజమాని భృతి ఎంత ఇచ్చేది ముందుగానే మాటల ద్వారా నిర్ణయించు కొంటారు. దీనికి మార్పులు తీసుకొని రావడానికి రెండు వర్గాల అంగీకారం అవసరం. ఇందులో ఏర్పడ్డ సమస్యలను గ్రామపంచాయితీ. పరిష్కరిస్తుంది.

కమీన్ కు ఇచ్చే భృతి యజమానులు వస్తు రూపం లోనే ఇస్తారు. ప్రత్యేక సేవలకు బహుమానాలను ఇస్తారు. ఇంట్లో భోజనం పెట్టడం, కొంతనగదు ఇవ్వడం జరుగుతుంది.

ఒప్పందానికి, బయటచేసే వృత్తి పర సేవలకు కూడ మాట ఒప్పందం ద్వారా ఏమి ఇవ్వాలో నిర్ణయించుకొంటారు. ఇతర సేవలకు సామాన్యంగా ధనరూపంలో చెల్లిస్తారు.

కమీన్ యొక్క భృతి అతను ఎంతమందికి ఎంత చేస్తాడో, ఇచ్చేవారి స్తోమత మీద ఆధారపడి ఉంటుంది. కమీన్ లకు వచ్చే భృతి సాధారణంగా చాలినంతగా ఉండదు. ఇతర సేవల ద్వారా కొంత భృతిని పొందుతాడు, లేదా వ్యవసాయ కూలీగానో, ఇతరత్రాపని చేసిగాని జీవనం సాగిస్తాడు.

యాజమాన్య వ్యవస్థద్వారా కమీన్ లకు కొంత భృతి బ్రతకడానికి వస్తుంది. యజమానులు వీరి దగ్గరనుండి ప్రత్యేకపనులు చేయించుకోవడం అలవాటే. అట్లాగే వాటికి ఋణం ఇతరత్రా చెల్లిస్తారు. వీరి మధ్య సంబంధాలు తప్పని సరి ప్రాతిపదికపై నడుస్తాయి.

బిడిల్ మన్, లూయిస్ మొదలైన వారు యాజమాన్య వ్యవస్థలో ప్రాబల్యం, పీడన, ఘర్షణ ఉంటాయని తెలిపారు. ధనం, అధికారంగల యజమానులు ఎక్కువ పని చేయించి, తక్కువ భృతిని ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. ఈ వ్యవస్థలో పరస్పరత ఉన్నా, యజమానులకు ప్రాబల్యత ఉంది.

ఈ యాజమాన్య వ్యవస్థ పనిచేసే సందర్భపు సంబంధాలను వివిధ సమాజ శాస్త్రజ్ఞులు అధ్యయనం చేసారు. నియమాలను ఆధారంగా చేసుకొని దూబె వివిధ సంబంధాలను వివరించినాడు. అవి :

(1) వ్యవసాయదారునికి, వ్యవసాయ సంబంధ సేవలు, ఇటువంటి సేవలకు అప్పటికప్పుడు భృతి ఇవ్వరు,

(2) వ్యవసాయ దారులకు, వ్యవసాయేతర వృత్తులవారికి మత సంస్కారపర సేవలు,

(3) ఇతర వృత్తి కులాలకు వారి సేవలకు ప్రతిఫలంగా చేసే సేవలు దీనిలో ధనరూప భృతి ఇవ్వడం ఉండదు,

(4) ధనానికి సేవలు చేసేవి.

బిడిల్ మన్ వీటిని 3 రకాలుగా గుర్తించినాడు :

ఎ) నేరుగా భూయాజమాన్యులకు, కర్మకారులు, పనివాళ్ళు సేవలుచేయడం.

బి) పాక్షికంగా నేరుగా కుమ్మరులు, కమ్మరులు, నాయీ బ్రాహ్మణులు, చాకలి వారు భూయజమాన్యులకు, ఇతర కులాల వారికి చేసేసేవలు.

సి) వ్యక్తిపరంగా స్థానికంగా కర్మకారుల మధ్య సేవా సంబంధాలు మాత్రమే.

## 12.4 యాజమాన్య వ్యవస్థ బలహీనం చెందడం (Decline of Jajmani System) :

భారతదేశంలో బానిస దశ ఆరంభమైనప్పటి నుండి యాజమాన్య వ్యవస్థ బలహీనం కావడం ప్రారంభించింది. రాజ్యతంత్ర మార్పు, ఆర్థిక విధానంలో మార్పు వీరిద్వారా ప్రారంభమవడంతో యాజమాన్య వ్యవస్థలో మార్పులు రావడం మొదలు పెట్టాయి. ఈ పాలన వల్ల ఆధునిక విద్య, నగరీకరణ, పారిశ్రామీకీకరణ, మార్కెట్ ఆధారిత ఆర్థిక విధానం, పాత పంచాయతీ విధానంలో మార్పులు, వీటి కారణంగా స్వయం ప్రతి ప్రత్తిగల భారత గ్రామాలు మార్కెట్ ఆధారిత ఆర్థిక విధానంతో స్వయంప్రతిపత్తిని పోగట్టుకున్నాయి. వాణిజ్య పంటలు, ద్రవ్య ఆర్థిక విధానం యాజమాన్య వ్యవస్థను క్రుంగదీసాయి. పారిశ్రామికీకరణం ద్వారా ఉత్పాదక వస్తువులు, సేవలు అందుబాటులోనికి వచ్చాయి. వీటికి కమీన్ ఉత్పాదనలు, సేవలు దీటుగా నిలువలేకపోయాయి.

ఆధునిక విద్య, నగరీకరణ, ఇతర ప్రాంతాలలోను, నగరాలలోను కొత్త వృత్తి అవకాశాలకు దోహదంచేసాయి. వలసద్వారా గ్రామీణులు నగరాలు, పట్టణాలవైపుకు జీవనోపాధి కొరకు వెళ్ళడం మొదలయింది. గ్రామాలలో కుల సధృడతకు అంతరాయం –ఏర్పడింది. కొత్త పోకడలు, భూసంస్కరణలు మొదలైనవి కూడ యాజమాన్య వ్యవస్థలో మార్పుకు దోహదంచేసాయి.

పైన వివరించిన అన్ని అంశాల కారణంగా క్రమంగా భారతదేశంలో యాజమాన్య వ్యవస్థ బలహీన పడింది.

## 12.5 ముగింపు :

యాజమాన్య సంబంధాలు ఆహార ఉత్పాదక చేసే కులాల కుటుంబాలను, సేవ అందించేకులాల వారికి మధ్య అనువంశికంగా వస్తున్న ఆర్థికపరమైన, సామాజిక, మత పరమైన సంబంధాలు. ఈ సంబంధాలు తప్పనిసరి అయినవి. నిలకడ అయినవి. దీనిద్వారా అనేకరకాలైన పోషకులు – కార్యార్థి సంబంధాలుగా రూపుదిద్దుకొన్నాయి. వీటిని యజమాని – కమీన్ సంబంధాలు అని వ్యవహరించవచ్చు. గ్రామీణ భారతదేశంలో ఆయాకుల పరిస్థితులకు అనుగుణంగా రూపొందిన వ్యవస్థ. కాల క్రమేణా ఈ వ్యవస్థలో మార్పులు వచ్చి క్రమంగా పతనమవుతున్నాయి.

## 12.6 సారాంశం :

భారతదేశంలో యాజమాన్య వ్యవస్థ అనేది ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ. ఒక గ్రామంలో వివిధ కులాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, మత సంబంధాల పద్ధతినే యాజమాఖ్య వ్యవస్థ అంటారు. ప్రాచీన భారతదేశంలో కుల వ్యవస్థతో పాటు భూ యజమానులు, భూమి లేని వారి మధ్య సేవలు, వస్తువుల పంపిణీకి పటిష్ట సంబంధాలు కలిగి ఉంటారు. ఈ వ్యవస్థ వలన మార్కెట్ వ్యవస్థ, వాణిజ్య పంటల ఆదరణ, ద్రవ్య వ్యవస్థ వెనుకబడిపోతాయి. కాలక్రమేణా రాజ్యతంత్రం, ఆర్థిక విధానాలో వచ్చిన మార్పుల వలన యజమాన్య వ్యవస్థ బలహీనపడటం ప్రారంభమయింది. కొత్త పోకడలు మరియు భూ సంస్కరణలు మొదలైన వాటివలన కూడా యాజమాన్య వ్యవస్థలో సమూలమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

## 12.7 ముఖ్య పదకోశం :

**యాజమాన్య వ్యవస్థ (Jajmani System) :**

వివిధ కులాల మధ్య ఆర్థిక సంబంధాలకు సంబంధించిన సాంప్రదాయ వ్యవస్థ.

**యజమాని (Jajman) :**

యాజమాన్య వ్యవస్థలో వివిధ సేవలను, సరకులను పుచ్చుకొనే వాడు (సాధారణంగా భూయజమాని)

**కమీన్ (Kamin) :**

యజమానికి సేవలు, సరకులు అందించేవాడు.

**జీవనోపాధి (Subsistence) :**

జీవన విధానము.

**వస్తుమార్పిడి (Barter) :**

ఒక వస్తువుకు, ఇంకొక వస్తువును వినిమయం చేసుకొనే పద్ధతి.

**కుల సధృడత (Caste solidarity) :**

కులంలోని వ్యక్తుల మధ్య సామరస్య మార్పు.

## 12.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. యాజమాన్య వ్యవస్థ స్వభావాన్ని వివరింపుము.
2. యాజమాన్య వ్యవస్థ లక్షణాలను వివరించుము.
3. సాంప్రదాయ భారతదేశంలో యాజమాన్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలుపుము.
4. యాజమాన్య వ్యవస్థ బలహీనం చెందడానికి కారణాలను వివరింపుము.

## 12.9 ఉపయుక్త గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1) | A.R Desai | : | Rural Sociology in India. |
| 2) | Andre Betelle | : | Agrarian Social structure. |
| 3) | J.B. Chitamber | : | Introductory Rural Sociology |
| 4) | Daniel Thorner | : | Agrarian Prospects in India. |
| 5) | S.L. Doshi & P.C. Jain | : | Rural Sociology |
| 6) | M.S.A Rao | : | Urban Sociology in India. |
| 7) | Egnon E. Bergal | : | Urban Sociology |

| | | | |
|---|---|---|---|
| 8) | Roy Turner | : | India's Urban Future. |
| 9) | P.C. Joshi | : | Land Reforms in India : Trends and Prospects. |
| 10) | Thakur R.N | : | Slums and Social System |
| 11) | Venkata Rayappa K.N | : | Slums – A Study in Urban Problems. |

# పాఠం – 13
# హరిత విప్లవము

## ఉద్దేశాలు :

ఈ పాఠం చద విన తరువాత పేరు ఈ క్రింది విషయాలు తెలుసుకుంటారు.

- హరిత విప్లవ ఉద్యమాన్ని గురించి, మన దేశంలో హరిత విప్లవ పురోభివృద్ధిని సమీక్షించడం.
- మన దేశంలో సామాజిక, ఆర్థిక రంగాలపై హరిత విప్లవ ఉద్యమ ప్రభావాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం.

## పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :

13.1 హరిత విప్లవ భావన

13.2 అడ్డంకులు

13.3 భారతదేశంలో హరిత విప్లవ అభివృద్ధి

13.4 హరిత విప్లవం – సామాజిక, ఆర్థిక పరిణామాలు

13.5 వాణిజ్యపరమైన వ్యవసాయము

13.6 వ్యక్తిత్వ దృక్పధానికి ప్రాధాన్యత

13.7 గ్రామీణ అసమానతల పెరుగుదల

13.8 ఉపాధి కల్పనపై ప్రభావం

13.9 గ్రామీణ వ్యవసాయేతర ఉపాధి రంగం పెరుగుదల

13.10 ప్రాంతీయ తేడాలు

13.11 వ్యవసాయరంగ ఆధునీకీకరణము

13.12 సాలుకు రెండు లేక ఎక్కువ పంటలు వేసే విధానము

13.13 మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

13.14 వ్యవసాయరంగ అనుబంధ సంస్థల అభివృద్ధి

13.15 హరిత విప్లవం వలన ప్రయోజనాలు

13.16 హరిత విప్లవం వలన నష్టాలు

13.17 సారాంశము

13.18 ముఖ్య పదకోశం

13.19 స్వీయ అంచనా ప్రశ్నలు

13.20 ఉపయుక్త గ్రంథాలు

## 13.1 హరిత విప్లవ భావన :

'హరిత విప్లవం' అనే పదాన్ని శాస్త్రీయ పద్ధతుల ద్వారా విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడడం వల్ల సాంకేతికంగా అభివృద్ధి చెందడాన్ని, వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన దిగుబడి సాధించడానికి మనం ఉపయోగిస్తుంటాము.

హరిత విప్లవం వాస్తవ రూపాన్ని సంతరించుకోవాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైన మార్పులతో వినియోగిస్తే సామాజిక, ఆర్థిక రంగాల్లో గణనీయమైన విజయాన్ని సాధించవచ్చును. సాంకేతిక విజయాన్ని సమాజంలో సక్రమంగా వినియోగిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చును, లేకుంటే ఫలితాలు సామాజిక, ఆర్థిక రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం వుంది. సమాజంలోని ప్రజలందరు దాని ఫలితాలను అనుభవించ లేరు. అందరూ పచ్చదనంతో కళ కళలాడలేరు.

హరిత విప్లవ విజయానికి కారణం – అధిక దిగుబడి వల్ల వచ్చే అద్భుతమైన విత్తనాలు. వ్యవసాయ రంగంలో సంభవించిన మార్పులు, సహకరించిన వ్యవసాయ పద్ధతులు. అధిక దిగుబడినిచ్చే విత్తనాలను (High yielding variety seeds) అంటారు. ఈ విత్తనాలు సాంప్రదాయక విత్తనాల కంటే అధిక దిగుబడి నివ్వడమే కాక, ఎరువుల వినియోగంలో, క్రిమి సంహారక మందుల వినియోగంలోను అద్భుతంగా ప్రతిస్పందించి, విపరీతమైన దిగుబడికి దోహదం చేస్తున్నాయి. ఈ విత్తనం వాడకం వలన సాలుకు రెండు, మూడు పంటలు సాగుచేసే అవకాశాలు లభిస్తున్నాయి. ఆలాగే మర పనిముట్లు, ట్రాక్టర్ల వాడకం వలన సమయం ఆదా అవుతుంది. రెండోపంట త్వరగా వేయడానికి వెసులుబాటు కలుగుతుంది.

ఈ హరిత విప్లవం క్రొత్త తరం యువరైతులను వెలుగులోకి తెచ్చింది. మార్కెట్టు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేయడం, రవాణా చేయడం, ఉన్నకొద్దిపాటి నీటి నిల్వలను సక్రమంగా వినియోగించుకోవడం, సస్యరక్షణ మొ॥ అంశాలకు ప్రాధాన్యత, విస్తరణలోను, వాసిలోను, రాశిలోను రాజీపడకుండా, అధిక దిగుబడిని సాధించడమే. హరిత విప్లవం యొక్క ప్రధాన కర్తవ్యంగా గుర్తించబడింది.

## 13.2 అడ్డంకులు :

1. మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం.
2. రవాణా సౌకర్యాల కల్పనలో ఇబ్బందులు,
3. ప్రచార సౌకర్యాల కల్పనలో విఫలం.
4. రైతులకు ఋణాల సౌకర్య కల్పనలో తీవ్రమైన జాప్యం.

5. ఋతు పవనాల వైఫల్యం.
6. మధ్యతరగతి, చిన్నకారు, సన్నకారు రైతులకు సరికొత్త వంగడాలు, సస్యరక్షణపై అవగాహన లేకపోవడం, పెట్టుబడి లేకపోవడం.
7. రెండు, మూడు పంటలు వేయడం వలన భూసార నిల్వలు తగ్గుముఖం పట్టడం.
8. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అధిగమించలేకపోవడం.
9. నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం.
10. ఎరువులు, క్రిమి సంహారక మందులు విరివిగా లభ్యం కాకపోవడం.
11. పరిశోధనలో నూతనత్వం, విశేషమైన కృషి చేయకపోవడం.
12. పరిశోధనల ఫలితాలను త్వరితగతిన లబ్దిదారులకు అందించలేకపోవడం.

## 13.3 భారతదేశంలో హరిత విప్లవ అభివృద్ధి :

1965వ సం॥ నుండి మనదేశంలో హరిత విప్లవం క్రమంగా ముందడుగు వేసింది. మనం క్రమక్రమంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులనుండి, నేటి మేటితరం ఆధునిక పద్ధతులకు రైతులను ప్రోత్సహిస్తూ హరిత విప్లవంలో అద్భుత ఫలితాలను సాధిస్తున్నాము.

అధిక దిగుబడి వచ్చే వంగడాల వలన వరి, గోధుమ, జొన్న, మొక్కజొన్న, మొ॥ పంటల దిగుబడి అనూహ్యంగా పెరిగింది. గోధుమ పంట దిగుబడి నాలుగు రెట్లు పెరిగింది.

పంట దిగుబడితో బాటు ఎరువుల వాడకం కూడా గణనీయంగా పెరిగింది. 1968-69వ సం॥ 1761 వేల టన్నుల ఎరువుల వాడకం, 1984-85వ సం॥కి 8210 వేల టన్నులకు పెరిగింది. అలాగే ట్రాక్టర్లు, మోటారు పంపు సెట్లు, మరనాగళ్ళు మొ॥ వాటి వాడకం కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా పంజాబు, హర్యానా, ఉత్తర ప్రదేశ్లోని పడమటి ప్రాంతాల్లో ట్రాక్టర్ల వాడకం గణనీయంగా పెరిగింది. బోర్లు త్రవ్వకం విపరీతంగా పెరిగింది.

## 13.4 హరిత విప్లవం సామాజిక, ఆర్థిక పరిణామాలు:

దేశంలోని ఆహార కొరతను అధిగంచడానికి హరిత విప్లవం ఎంతగానో దోహదపడింది. అంతకు పూర్వం పిండి గింజల కొరతతో మనం సతమతమయ్యేవాళ్ళం, ఈ హరిత విప్లవాన్ని కొన్ని అనువైన ప్రాంతాల్లోనే అమలుపరచడం వలన, ఆ ప్రాంతాల్లోని రైతులే లాభపడ్డారు. దేశంలోని మిగతా ప్రాంతాలు అనువుగా లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఈ ప్రాంత రైతులకు లాభం చేకూరలేదు. సహకార ఉద్యమ స్ఫూర్తికి విఘాతం కలిగింది. అలాగే మరయంత్రాలు, ట్రాక్టర్లు విరివిగా ఉపయోగించడం వలన గ్రామీణ ప్రాంతాల్లో చాలామందికి ఉపాధి కరువయ్యింది. హరిత విప్లవం యొక్క శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందరికి అందుబాటులో లేదు. చాలామంది సన్నకారు రైతులకు కూడా ఈ పరిజ్ఞానం అందుబాటులో లేదు. వీరికి తక్కువ స్థాయిలో భూమి, ఆర్థిక వనరులు

ఉండటం, బ్యాంకుల్లో ఋణ సదుపాయం లేకపోవడం వలన పెద్దరైతుల మాదిరిగా వీరు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోలేకపోయారు.

ఈ ఆర్థిక, సామాజిక పరిణామాలు కేవలం హరిత విప్లవం వలన సంభవించలేదు. భారతదేశ రాజకీయ, సామాజిక వాతావరణం వలన విపరీతమైన వ్యత్యాసాలు చోటుచేసుకొన్నాయి.

## 13.5 వాణిజ్య పరమైన వ్యవసాయము :

భారతదేశంలో వ్యవసాయం ఎన్నోవేల సంవత్సరాల నుండి ప్రధాన వృత్తిగా పరిగణించారు. భారత కృషీవలుడు అన్నదాతగానే స్థిరపడ్డాడు, అంతే కానీ వ్యాపార దృక్పథంతో వ్యవసాయాన్ని నిర్వహించలేదు. అయితే హరిత విప్లవం వలన కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని, వంగడాలను, ఎరువులను, క్రిమి సంహారక మందులను కొనుగోలు చేయడానికి విపరీతంగా వెచ్చించాల్సి వచ్చింది. అలాగే పండిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్టుపై ఆధారపడాల్సి వచ్చింది. ఈ పరిణామం అన్ని ప్రాంతాలపై ప్రభావాన్ని చూపింది. క్రమ క్రమంగా రైతు వాణిజ్య పంటవైపు మొగ్గుచూపడం మొదలయ్యింది. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా భావించడం మొదలయ్యింది.

## 13.6 వ్యక్తిత్వ దృక్పథానికి ప్రాధాన్యత :

వ్యవసాయం వాణిజ్యపరమైన అంశమైనప్పటి నుండి వ్యక్తిత్వ దృక్పథానికి ప్రాధాన్యత ఏర్పడింది. వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యత కలిగింది. కుటుంబ శ్రేయస్సు కంటే వ్యక్తి శ్రేయస్సు ముఖ్యమైనదిగా మారింది. రెండు, మూడు పంటలు వేయడం వలన సమయం చాలా తక్కువగా ఉండటం, వ్యవసాయ పనులన్నీ త్వరితగతిన పూర్తిచేయాల్సిన అవసరం ఉండటం వలన, రైతులకు, వ్యవసాయ కార్మికులకు మధ్య సాంప్రదాయ సంబంధాలు తరిగిపోయి కేవలం ఆర్థికపరమైన సంబంధాలు మాత్రం మిగిలాయి.

## 13.7 గ్రామీణ అసమానతల పెరుగుదల :

సన్నకారు, చిన్నకారు రైతులకు హరిత విప్లవ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం మొదట్లో కొంత ఇబ్బందికి గురికావలసి వచ్చింది. క్రమంగా వీరికి ప్రభుత్వ సబ్సిడీలు లభించడంతో కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రహించారు. ఐనప్పటికీ గ్రామీణ రైతుల్లో ఆర్థికపరమైన, సామాజికపరమైన వ్యత్యాసాలున్నాయి. నిరుపేద రైతులు, శ్రామికులు ఈ అవసరాన్ని అందుకోలేక నిరుపేదలుగానే మిగిలిపోయారు.

## 13.8 ఉపాధికల్పనపై ప్రభావం :

హరిత విప్లవం వలన ఎంతోమంది శ్రామికులకు ఉపాధి దొరుకుతుంది. పంట మార్పిడి సమయంలో, నాట్లు వేయు సమయంలో ఎక్కువ మంది వ్యవసాయ కార్మికుల అవసరం ఎంతైనా ఉండటంతో ఉపాధి కల్పన సాధ్యమైనది. పంజాబు, హర్యానా లాంటి రాష్ట్రాల్లో విపరీతమైన డిమాండు ఉండటంతో, క్రమంగా యంత్ర పరికరాలు (నాట్లు వేయడానికి, పంట నూర్చడానికి) వినియోగంలోకి వచ్చాయి. ఐనప్పటికీ పని ఎక్కువగా వుండే కాలంలో ఎంతో మంది శ్రామికులకు ఉపాధి దొరుకుతున్నది.

## 13.9 గ్రామీణ వ్యవసాయేతర ఉపాధి రంగం పెరుగుదల :

హరిత విప్లవ ప్రభావం వలన గ్రామీణ పరిసరాల్లోని చిన్న చిన్న పట్టణాల్లో క్రిమి సంహారక మందులు, ఎరువులు, ట్రాక్టర్ మరియు మరయంత్రాల విడిభాగాలు విక్రయించే దుకాణాలు, విత్తనాల విక్రయ కేంద్రాలు పెరిగాయి. యంత్రాలు మరమత్తు చేసే నైపుణ్యంగల కార్మికులు కూడా పెరిగారు. ఈ విధంగా వ్యవసాయేతర రంగంలో వీరికి ఉపాధి దొరికింది.

## 13.10 ప్రాంతీయ తేడాలు :

హరిత విప్లవ ప్రభావం వలన ప్రాంతీయ పరంగా వ్యవసాయరంగంలో తేడాలు కన్పిస్తాయి. ఉదాహరణకు అస్సాంలో హెక్టారు నేలలో 5 కిలోల ఎరువులను వాడగా, పంజాబ్ రాష్ట్రంలో 152 కిలోలు వాడుతున్నారు. అలాగే గత 22 ఏళ్ళలో పంజాబు రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 75 శాతం పెరగగా, కేరళ రాష్ట్రంలో 2 శాతం, ఒరిస్సాలో 5 శాతం మాత్రం అభివృద్ధి జరిగింది. కాబట్టి హరిత విప్లవ ప్రభావం వలన ప్రాంతాల వారీగా తేడాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

## 13.11 వ్యవసాయ రంగ ఆధునికీకరణము :

సాంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునీకరణ చోటుచేసుకొన్నది. అలాగే సాంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య పంటలవైపు రైతులు మొగ్గుచూపారు. అలాగే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల అభివృద్ధి జరిగింది.

## 13.12 సాలుకు రెండు లేక ఎక్కువ పంటలు వేసే విధానము :

సాంప్రదాయ వ్యవసాయ రంగంలో సాలుకు ఒక పంట మాత్రం వేసేవాళ్ళు. హరిత విప్లవం ప్రభావంతో సంవత్సరానికి రెండు, మూడు పంటలు వేసే సౌలభ్యం రైతులకు కలిగింది. అధిక దిగుబడి వలన ఆదాయం పెరగడంతో రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేయడం మొదలు పెట్టారు.

## 13.13 మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత :

వ్యవసాయ రంగం లాభసాటిగా మారడంతో మౌలిక సదుపాయాల కల్పన ప్రాధాన్యతను సంతరించుకొన్నది. రవాణా సౌకర్యాల కల్పన, ప్రసార సాధనాల కల్పన, మార్కెట్టు సౌకర్యాల కల్పన, గ్రామీణ రంగంలో బ్యాంకుల స్థాపన మొదలగు వాటికి ప్రాధానతను కల్పించడం జరిగింది.

## 13.14 వ్యవసాయ రంగ అనుబంధ సంస్థల అభివృద్ధి :

హరిత విప్లవం వలన వ్యవసాయ రంగానికి అనుబంధంగా కొన్ని సంస్థలు వెలుగు చూశాయి. పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, పట్టుపరిశ్రమ లాంటి అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. అలాగే గ్రామీణ ప్రదేశాలకు అనుబంధంగా ఉన్న చిన్న చిన్న పట్టణాల్లో సినిమాలు, హోటళ్ళు, రవాణా సౌకర్యాలకు ఆటోలు, మినీలారీలు, మినీ

బస్సులు మొదలగున్నవి అభివృద్ధి చెందడంతో, వ్యవసాయ రంగంలో గిట్టుబాటు ధర లభించని, ఉపాధి లభించని శ్రామికులు ఈ అనుబంధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

## 13.15 హరిత విప్లవం వలన ప్రయోజనాలు :

1. భారతదేశంలో నిలకడైన మార్కెట్టు వ్యవస్థ అభివృద్ధి చెందినది.
2. మౌలిక సదుపాయాల కల్పనలో విశేషమైన కృషి జరిగింది.
3. సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి.
4. గ్రామీణ ప్రాంతాల్లో సర్వతోముఖాభివృద్ధి జరగడానికి దోహదపడింది.
5. వ్యవసాయ రంగంలో విస్తృతంగా పరిశోధనకు, విస్తరణ కార్యక్రమాలకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగింది.

## 13.16 హరిత విప్లవం వలన నష్టాలు :

1. హరిత విప్లవం ప్రభావంతో గ్రామీణ సమాజంలో భారీ మార్పులు సంభవించాయి. నిన్నటి వరకు గ్రామీణ ప్రాంతంలోని స్వయం సమృద్ధి క్రమేపి కనుమరుగవుతోంది.
2. ప్రాంతీయ వ్యత్యాసాలకు ఆస్కారం ఏర్పడింది.
3. సంవత్సరానికి రెండు, మూడు పంటలు వేయడంతో భూసారం నశిస్తున్నది.
4. వ్యవసాయ రంగంలో భారీగా ధనాన్ని వెచ్చించాల్సి వస్తున్నది.
5. స్థిరత్వమైన అభివృద్ధి లేకపోవడం.
6. యజమాన్య వ్యవస్థ కుప్పకూలడం జరిగింది.

## 13.17 సారాంశము :

హరిత విప్లవ ప్రభావం వలన భారత వ్యవసాయ రంగంలో భారీ మార్పులు చోటుచేసుకొన్నాయి. విస్తారంగా పంట కాలువలున్న పంజాబు, హర్యానా, ఉత్తర ప్రదేశ్ (పడమటి ప్రాంతాలు), మన రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో హరిత విప్లవ ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది. జనాభా విస్ఫోటనం వలన రోజురోజుకూ పెరుగుతున్న ఆహార ధాన్యాల కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి హరిత విప్లవం దోహదపడింది. డా॥ యస్.కే. రే గారి అభిప్రాయం ప్రకారం 'ప్రస్తుత తరుణంలో మరొక భారీ మార్పు రావాలి. ఈ హరిత విప్లవం కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా యావత్ భారతదేశానికి సంపదను, సౌభాగ్యాన్ని తీసుకురావాలి'.

హరిత విప్లవం ధనవంతుణ్ణి మరింత ధవంతుడుగా, నిరుపేదను మరింత నిరుపేదగా మార్చకూడదు. అన్ని వర్గాల వారి సర్వతోముఖాభివృద్ధికి కారణం కావాలి. హరిత విప్లవం అందరి జీవితాల్లో పచ్చదనాన్ని తీసుకురావాలి.

## 13.18 ముఖ్య పదకోశం :

**సన్నకారు రైతు :**

ఒకటి లేక రెండు హెక్టర్ల భూమి కలిగియన్న రైతు.

**సాంప్రదాయ వ్యవసాయం :**

ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో కాకుండా పాత పద్ధతులనే ఉపయోగించి వ్యవసాయం చేయడమే సాంప్రదాయ వ్యవసాయం.

**ఆధునీకీకరణ :**

సాంప్రదాయం పద్ధతుల నుండి ఆధునిక సమాజానికి ప్రగతిశీల పరివర్తన యొక్క నమూనాయే ఆధునీకీకరణ.

**ఆహార కొరత :**

ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవితం కోసం తగినంత, అవసరమైన, పోషకమైన ఆహారానికి పరిమిత ప్రాప్యత కలిగి ఉండటం .

**సాంకేతిక పరిజ్ఞానం :**

పరికరాలు, జ్ఞానాన్ని ఉపయోగించి సవరణలు చేయడాన్ని సాంకేతిక పరిజ్ఞానం అంటారు.

## 13.19 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. హరిత విప్లవ భావనను వివరింపుము.
2. హరిత విప్లవం వలన ప్రయోజనాలను, నష్టాలను వర్ణించుము.
3. హరిత విప్లవం అనగా నే? హరిత విప్లవం యొక్క పరిమితులను సోదాహరణంగా వివరిపుము?

## 13.20 ఉపయుక్త గ్రంథాలు :


1) A.R Desai : Rural Sociology in India.
2) Andre Betelle : Agrarian Social structure.
3) J.B. Chitamber : Introductory Rural Sociology
4) Daniel Thorner : Agrarian Prospects in India.
5) S.L. Doshi & P.C. Jain : Rural Sociology
6) M.S.A Rao : Urban Sociology in India.
7) Egnon E. Bergal : Urban Sociology
8) Roy Turner : India's Urban Future.

9) P.C. Joshi : Land Reforms in India : Trends and Prospects.

10) Thakur R.N : Slums and Social System

11) Venkata Rayappa K.N : Slums – A Study in Urban Problems.

# పాఠం – 14
# గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు – పంచవర్ష ప్రణాళికలు

## ఉద్దేశాలు :

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- ➢ గ్రామీణాభివృద్ధి కొరకు చేసే ప్రణాళికల ప్రక్రియను తెలుసుకోవటం.
- ➢ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల తాత్విక భూమికను తెలుసుకోవటం.

## పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :

14.1 పరిచయం

14.2 గ్రామీణాభివృద్ధి భావన

14.3 గ్రామీణాభివృద్ధిలో ముఖ్యాంశాలు

14.4 గ్రామీణాభివృద్ధి – పంచవర్ష ప్రణాళికలు

- 14.4.1 మొదటి పంచవర్ష ప్రణాళిక
- 14.4.2 రెండవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.3 మూడవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.4 నాలుగవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.5 ఐదవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.6 ఆరవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.7 ఏడవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.8 ఏనిమిదవ పంచవర్ష ప్రణాళిక
- 14.4.9 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక

14.5 సారాంశం

14.6 ముఖ్య పదకోశం

14.7 స్వీయ మదింపు ప్రశ్నలు

14.8 ఉపయుక్త గ్రంథాలు

## 14.1 పరిచయం :

భారతదేశం గ్రామీణ జీవనంలో ఉంది. దేశ అభివృద్ధి అంతా గ్రామాలపైనే ఆధారపడింది. 1936, ఆగస్టు 29 న జాతిపిత మహాత్మా గాంధీ తన "హరిజన" పత్రికలో ఇలా అన్నారు : "భారతదేశం అనేది ఎక్కడో ఉన్న కొన్ని నగరాలలో కాదు, 7 లక్షల గ్రామాలలో వుంది. అందుకే గ్రామాల అభివృద్ధి జరిగినట్లయితేనే దేశాభివృద్ధి కూడా జరుగుతుంది. గాంధీగారు చెప్పినట్టు గ్రామీణాభివృద్ధి అనేది దేశ అభివృద్ధి కొరకు తయారుచేసే వ్యూహంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అందుకే పంచవర్ష ప్రణాళికలలో భాగంగా, గ్రామాలలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచే క్రమంలో అనేక గ్రామీణాభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. నిజానికి పట్టణాలలో నివసించే ప్రజలలో కనిపించే ఆశావహ జీవనం దేశ జనాభాలో 3/4 దేశ జనాభాలో వంతుగా ఉన్న గ్రామీణ ప్రజలలో కనిపించదు.

## 14.2 గ్రామీణాభివృద్ధి భావన :

గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు భారతదేశ ఆర్థిక ప్రణాళికల చరిత్రను అనేక రకాలుగా ప్రభావితం చేసాయి. ఇది స్వాతంత్ర్యానికి పూర్వమే గాంధీ దృక్పథం నుండి ఆవిర్భవించింది. గ్రామీణాభివృద్ధికి సంబంధించి 1950 ఆరంభ దశకంలో, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలుగా మొదలైనప్పటికీ, 1960లో వ్యవసాయాభివృద్ధిలో భాగంగా మారింది. కాని ఈ దృక్పథం నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి బదులు, గ్రామాలలో నివసించే కొన్ని ప్రత్యేక సమూహాలలో సామాజిక, ఆర్థికపరమైన జీవన పరిస్థితులను పెంపొందించే విధంగా రూపొందించబడింది. ఇదే ఏడవ పంచవర్ష ప్రణాళిక వరకు కొనసాగింది.

ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి అనేది ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా గ్రామీణాభివృద్ధి సంస్థలో ఒక ప్రత్యేక విభాగం కింద ప్రత్యేక కార్యక్రమంగా నడుపబడుచున్నది. దీనిని ఆధారంగా చేసుకుని మనము గ్రామీణాభివృద్ధికి ఒక చక్కని నిర్వచనాన్ని ఇవ్వవచ్చు: "గ్రామీణాభివృద్ధి అనేది నగర ప్రాంతాలకన్నా వెనకబడి వున్న ప్రాంతాల అభివృద్ధి. ఇది నియమిత చట్రంలో నివసిస్తున్న పేదలను అభివృద్ధి పరచే లక్ష్యంతో ఏర్పడిన ఒక కార్యక్రమంగా, పద్ధతిగా రూపొందింది".

## 14.3 గ్రామీణాభివృద్ధిలో ముఖ్యాంశాలు :

ఎ) వ్యవసాయం, పశుపోషణ, హార్టికల్చర్, అటవీ సంపద మొదలైన వాటి అభివృద్ధి.

బి) గ్రామీణ చేతి వృత్తులు, కుటీర పరిశ్రమల అభివృద్ధి.

సి) గ్రామీణ కనీస వసతులైన రోడ్లు, మురికికాలువలు, ప్రజా ఆరోగ్యం, పిల్లల విద్య, ఋణ సౌకర్యం, స్వయం ప్రతిపత్తి, గ్రామీణ నైపుణ్యం, సామాజిక సంస్థల అభివృద్ధి మొదలైనవి.

## 14.4 గ్రామీణాభివృద్ధి – పంచవర్ష ప్రణాళికలు :

### ప్రణాళికల ఉద్దేశ్యం :

ప్రణాళిక యొక్క ముఖ్యోద్దేశం "ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని జీవన ప్రమాణస్థాయిని పెంచి, ప్రజల యొక్క ఆలోచనలకు అవకాశాలను కల్పిస్తూ అభివృద్ధి ప్రక్రియలో భాగంగా చొరవతీసుకొని కొత్త జీవన విధానాన్ని అలవర్చుకోవడం".

**గ్రామీణాభివృద్ధి ప్రణాళికా ధ్యేయాలు :**

ఎ) సమ న్యాయం ద్వారా అభివృద్ధిని సాధించడం.

బి) గ్రామీణ ప్రాంతాల పేదరిక నిర్మూలన ధ్యేయంతో పాటుగా సమగ్రాభివృద్ధి / సంపూర్ణాభివృద్ధి

సి) గ్రామీణ ప్రాంతాలలో జీవన ప్రమాణ స్థాయిని పెంచడానికి, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ పిసి అల సద్వినియోగం.

డి) గ్రామీణ ప్రాంతాలలో సంపద సృష్టించడంతో పాటు ఉద్యోగావకాశాల కల్పన

గ్రామీణ ప్రాంతప్రజలు పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్ళకుండా ఉండడానికి, గ్రామీణ ఆర్థికస్థితిని ఆకర్షవంతంగా మరియు సామర్థ్యవంతంగా మెరుగు పర్చడం గ్రామీణాభివృద్ధి ముఖ్య ధ్యేయం.

## 14.4.1 మొదటి పంచవర్ష ప్రణాళిక :

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభమైన కమ్యూనిటి డెవలప్ మెంట్ ప్రోగ్రామ్తో పాటు ప్రాతీయ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో కమ్యూనిటి డెవలప్మెంట్ బ్లాక్ రూపొందించబడ్డాయి. ఇదే విధంగా జిల్లాస్థాయిలో కలెక్టర్ ్వర్యంలో జిల్లా ప్రణాళికా కమిటీలను ఏర్పరచారు. ఇవే కాకుండా భూసంస్కరణలు, నీటి పారుదల పెరుగుదల, కమ్యూని డెవలప్మెంట్ ప్రోగ్రామ్ మరియు ఆహార ఉత్పత్తిలో మెళకువలు అనే విషయాలపై కూడా ఈ ప్రణాళికలో దృష్టి సారించారు.

## 14.4.2 రెండవ పంచవర్ష ప్రణాళిక :

ఈ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యత పారిశ్రామికీకరణకు యివ్వడం వలన వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిన్నది. దీని కారణంగా తర్వాత కాలంలో వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వవలసి వచ్చింది.
ఇదే సమయంలో ఫోర్డ్ ఫౌండేషన్ సలహామేరకు సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమము (IRDP) ప్రారంభించబడింది. దీని తర్వాత కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం 1960 లో సూక్ష్మ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంగా, 1964 లో స్థూల ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమం అనే ప్యాకేజీ ప్రోగ్రాములుగా కొనసాగింది.
పారిశ్రామికీకరణపై అధిక దృష్టి కారణంగా వ్యవసాయాభివృద్ధి రేటు రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 0.01 శాతానికి పడిపోయింది. దీనివలన మూడవ పంచవర్ష ప్రణాళికలో IADP ద్వారా ఆహార ఉత్పత్తులలో స్వయం పోషకాల పెరుగుదల, ప్రత్యేక ప్రాంత పద్ధతి, నీటి పారుదలలో నూతన మెళకువలు, ధరల విన్యాసం, ఆహార విన్యాసాలు మొదలైన విషయాలకు ప్రాధాన్యత యివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోని ఆహార ఉత్పత్తులలో వేగవంతమైన మార్పులు తీసుకురావడమే కాకుండా నూతన పద్ధతులు, మెళకువల ద్వారా మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది.

### 14.4.3 మూడవ పంచవర్ష ప్రణాళిక :

రెండవ పంచవర్ష ప్రణాళికలోని ధ్యేయాలు, సంవత్సర ప్రణాళికా లక్ష్యాలే చాలా వరకు మూడవ పంచవర్ష ప్రణాళికలో కొనసాగించబడ్డాయి. హరిత విప్లవం ద్వారా ఉత్పత్తులలో స్వయం సమృద్ధిని సాధించే అవకాశం ఏర్పడింది. కాని, ఇది దేశ ఆర్థికవ్యవస్థలో ఉన్న అసమానతలు, అస్థిరత, బలహీనతలను పెంచి, ప్రోత్సహించి పేదరైతులను పేదవారిగానే, ఉన్నవారిని ఉన్నవారిగానే చేసింది.

### 14.4.4 నాల్గవ పంచవర్ష ప్రణాళిక:

మూడవ పంచవర్ష ప్రణాళిక ద్వారా నేర్చుకున్న అనుభవాలను ఉంచుకుని, ఈ ప్రణాళికా కాలంలో న్యాయపరమైన అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి విధానాలను దెబ్బతీయకుండా ప్రణాళికను రూపొందించారు. సన్న, చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, మొక్కలు నాటే విస్తృత కార్యక్రమం అనే కొత్త పద్ధతుల కార్యక్రమాల ప్రవేశం ద్వారా, మూడవ పంచవర్ష ప్రణాళికలో పోషించబడ్డ అసమానతలు, అస్థిరతలు, బలహీనతలు కొంతలో కొంత రూపుమాపబడ్డాయి.

### 14.4.5 ఐదవ పంచవర్ష ప్రణాళిక :

ఈ ప్రణాళికలో మొట్టమొదటిసారిగా 'పేదరిక నిర్మూలనకు' పీఠం వేసారు. అభివృద్ధి విధానాలలో భాగంగా, ఎప్పుడైతే ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచగలమో, అప్పుడే పేదరిక నిర్మూలన అనేది సాధ్యమని ఈ ప్రణాళికా కాలంలోనే గుర్తించడం జరిగింది. తదనుగుణంగా, ఇదే సమయంలో పేదరిక నిర్మూలన కొరకు కొన్ని ప్రత్యేక విభాగాలలో కనీస ఆదాయాన్ని పెంచే నిమిత్తమై కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. దీనితో పాటుగా "కనీసావసరాల కల్పన" కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. దీనిలో భాగంగా ప్రాథమిక విద్య, గ్రామీణ ప్రజా ఆరోగ్యం, మంచినీటి సరఫరా, గ్రామీణ రహదారులు, విద్యుచ్ఛక్తి మొదలైన వాటిని తీసుకున్నారు.

కాని ప్రణాళికా సంఘం గ్రామీణ పేదలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే "హరిత విప్లవాన్ని" ప్రోత్సహించింది. దీని ఫలితంగా వచ్చే పంచవర్ష ప్రణాళికలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (IRDP), గ్రామీణ కార్మిక ఉపాధి హామీ పథకం (RLEGP), జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమాలు (NREP) ప్రవేశపెట్టారు.

### 14.4.6 ఆరవ పంచవర్ష ప్రణాళిక :

"కనీస అవసరాల భావనను, దాని పాత్రను ఈ క్రింది పదాలతో విశదీకరించారు. కనీస అవసరాల కార్యక్రమం ప్రధానంగా మానవ వనరుల అభివృద్ధిలో ఒక పెట్టుబడి. సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ఆరవ ప్రణాళిక (1978-83) ముసాయిదాలో ప్రస్తావించారు. ఇది తాలూకా స్థాయిలో వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ ప్రత్యేక లబ్దిదారుల ప్రయోజనాలకు ఉద్దేశిస్తూ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని ఇందులో చేర్చారు. ఇప్పుడు ఇది పూర్తిగా పేదరిక నిర్మూలనా కార్యక్రమం అయింది.

దేశం మొత్తంలో ఈ ప్రణాళికా సమయానికి 15 మిలియన్ కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని ఈ పథకం ద్వారా. తెలిసింది. ఈ కుటుంబాలు ఎక్కువగా సన్న చిన్నకారు రైతులు, భూమిలేని కూలీలు, చేతి వృత్తులపై

ఆధారపడేవారు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందినవారు ఎక్కువగా వున్నారు.

1977-78లో IRDP ని మొదటగా 16 జిల్లాలలో ప్రారంభించారు. తర్వాత సంవత్సరంలో ఇది 200 మండలాలకు వ్యాపించింది. అక్టోబర్ 1989 వరకు దేశం మొత్తంలో 5011 మండలాలలో ఈ కార్యక్రమము విస్తరించింది. ప్రతి సంవత్సరము ప్రతి మండలంలో 600 కుటుంబాలు ఈ కార్యక్రమం క్రింద చేర్చబడ్డాయి. ప్రతి మండలానికి ఈ పథకానికి రూ.35 లక్షలు మంజూరుకాగా, ఈ పథకము నిర్విరామంగా నడవడానికి ప్రతి జిల్లాకు ఒక DRDA ఏర్పాటు చేశారు.

ఈ ప్రణాళికలో IRDP లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకము (NREP) ప్రవేశపెట్టారు. 1980లో ఇది పనికి ఆహార పథకంగా మార్చబడింది. దీని ద్వారా సన్న, చిన్నకారు రైతులకు, కూలీలకు, వ్యవసాయ కూలీలకు, భూమి ఉన్న కూలీలకు ఉద్యోగ అవకాశాలను కల్పించే రీతిలో ప్రణాళిక రూపొందించబడింది.

## NREP ధ్యేయాలు :

ఎ) గ్రామీణ పేదలకు ప్రయోజనకరమైన ఉపాధి అవకాశాలు పెంచటం.

బి) సామాజిక సంపదను పెంపొందించటం.

సి) జీవన ప్రమాణాలను పెంపొందించడం.

## 14.4.7 ఏడవ పంచవర్ష ప్రణాళికలు :

ఈ ప్రణాళికా కాలంలో స్పెషల్ రైస్ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ (SRPP), జాతీయ ఇంధనాభివృద్ధి కార్యక్రమము (NODP) మొదలైన కార్యక్రమాలను అదనంగా చేర్చారు. 1985-86 లో NODP ని ప్రవేశపెట్టగా, నూనెగింజల ఉత్పత్తుల ప్రాధాన్యత కార్యక్రమము (STDP), ప్రత్యేక జనపనార అభివృద్ధి కార్యక్రమాలను (STDP) 1987-88 లో ప్రారంభించారు. ఇవే కాకుండా ఇంకా జాతీయ తృణ ధాన్యాల అభివృద్ధి కార్యక్రమం కూడా ప్రారంభించారు.

గతంలో పేదరిక నిర్మూలన కొరకు రూపొందించిన పథకాలను ఏడవ పంచవర్ష ప్రణాళిక పూర్తిగా మార్చివేసింది. దీనిలో భాగంగానే ప్రాంతీయాభివృద్ధి, భూసంస్కరణలు, మరియు ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు అనే కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదరికంపై ప్రత్యక్షంగా పోరాటానికి దిగింది.

## 14.4.8 ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక :

ఈ ప్రణాళికలో ముఖ్యంగా భూసంస్కరణలు, ప్రణాళిక వికేంద్రీకరణ, ప్రజల భాగస్వామ్యం, రుణ సదుపాయం ముఖ్యంగా ఈ ప్రణాళికా కాలంలో నాలుగు భారీ పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పరిచారు. అవి :

1) సాంప్రదాయ, గ్రామీణ పరిశ్రమలైన ఖాదీ, లెదర్, వడ్రంగి పనులు, కుటీర పరిశ్రమలు, చేతివృత్తులు, కొబ్బరి పీచు మొదలైనవి. ఈ విభాగాలు తమ నైపుణ్యం ద్వారా ఆధునిక, మరియు సాంకేతికపరమైన మార్పులు చేసుకుని అభివృద్ధిని సాధిస్తాయి.

2) భారీ పరిశ్రమల్లో ఎరువులు, రసాయనాలు, స్టీల్ ప్లాంట్లు, ఇంజనీరింగ్ పరిశ్రమలు, మొదలైనవి.

3) మధ్యతరహా పరిశ్రములలో సిమెంట్, చిన్నతరహా పేపర్ ప్లాంట్స్ మొదలైనవి.

4) చిన్న తరహా పరిశ్రమల్లో పశువుల దాణా, భవన నిర్మాణం, వ్యవసాయ పనిముట్లు, మొదలైనవి.

## 14.4.9 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక :

ఈ ప్రణాళికలో కూడా ప్రత్యక్ష పేదరిక నిర్మూలనా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి క్రమములో ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంచి, ఆర్థిక విధానంలో పేదలకు అవకాశం కల్పించింది. దేశంలోని గ్రామాలలో నివసిస్తున్న దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు స్వయం ఉపాధిని కల్పించే లక్ష్యంతో సంపూర్ణ గ్రామాభివృద్ధి కార్యక్రమము (IRDP) ఈ ప్రణాళికలో కూడా భాగం చోటు చేసుకుంది. ఇదే కాకుండా ఈ ప్రణాళికలో సమగ్ర గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా, గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమం, గ్రామీణ వృత్తుల వారికి పనిముట్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాలలో మహిళ, శిశు అభివృద్ధి, గంగా కళ్యాణ్ యోజన మొదలైన కార్యక్రమాలు ప్రధానంగా చేర్చారు.

వ్యక్తిగత ప్రయోజనాలకు బదులుగా సమూహ ప్రయోజనాలను చేకూర్చే విధంగా ఈ కార్యక్రమాలను అభివృద్ధి పరిచారు.

### గ్రామీణాభివృద్ధి – పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలు :

### మొదటి పంచవర్ష ప్రణాళిక (1951 – 1956) :

**ఎ) లక్ష్యాలు :**

ప్రజల జీవన స్థితిగతులు, దేశ ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చడం, ఉత్పత్తులను పెంచడం.

ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చడం.

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

సమాజంలోని మానవ, యాంత్రిక వనరుల పెంపు.

సమాజంలో సామాజిక, ఆర్థిక జీవనంలో మార్పు.

వ్యవసాయ ఉత్పత్తులు.

వ్యవసాయం, చిన్నతరహా కుటీర పరిశ్రమల ద్వారా నిరుద్యోగ నిర్మూలన.

### రెండవ పంచవర్ష ప్రణాళిక (1956 – 1961) :

**ఎ) లక్ష్యాలు :**

జాతీయ ఆదాయాన్ని పెంపొందించడం

ఉద్యోగ అవకాశాల విస్తరణ

విస్తృత పారిశ్రామికీకరణ

సామ్యవాద తరహా సమాజం స్థాపించటం

ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపు

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

వ్యవసాయాభివృద్ధి

క్రింది విషయాలలో అభివృద్ధి

i) సహకార సంఘాల అభివృద్ధి

ii) గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి

iii) పంచాయితీరాజ్ అభివృద్ధి

iv) భూకమతాలను సమీకరించడం.

**మూడవ పంచవర్ష ప్రణాళిక (1961 – 1966) :**

**ఎ) లక్ష్యాలు :**

జాతీయాదాయ అభివృద్ధి

వ్యవసాయాభివృద్ధి – ఆహార ఉత్పత్తులలో స్వయం సమృద్ధి

పరిశ్రమల విస్తరణ

ఉద్యోగ అవకాశాల విస్తరణ

సమాన అవకాశాలు, అసమానతలు తగ్గించటం

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం, IAAP

**నాల్గవ పంచవర్ష ప్రణాళిక (1969 – 1974) :**

**ఎ) లక్ష్యాలు :**

సామాజిక న్యాయంతో అభివృద్ధి

ఆహార ఉత్పత్తుల పెంపకం

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

వ్యవసాయ ఉత్పత్తుల విస్తరణ

కులాలు – సామాజిక ఆర్థికపరమైన సమూహాల మధ్యన ఉన్న అసమానతల నిర్మూలన

**ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974 – 1979) :**

**ఎ) లక్ష్యాలు :**

పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన సాధించడం

సామాజిక వినియోగాన్ని పెంచడం

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

వ్యవసాయ ఉత్పత్తుల విస్తరణ

కులాలు – సామాజిక ఆర్థికపరమైన సమూహాల మధ్యన ఉన్న అసమానతల తొలగింపు

**ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980 – 1985) :**

**ఎ) లక్ష్యాలు :**

పేదరిక నిర్మూలన

**ప్రత్యేక లక్ష్యాలు :**

అభివృద్ధి ప్రక్రియలో వికేంద్రీకృత ప్రణాళికల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెంచటం

ఆహార ఉత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించటం

ఇంధనశక్తిని పెంచటం, సాంప్రదాయేతర ఇంధన వనరులు పెంచటం

అభివృద్ధి ప్రణాళికలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం.

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు సామాజిక, ఆర్థిక వనరులను బలోపే చేయడం

మతపరమైన అసమానతలు తొలగించడం, గ్రామీణ పేదరిక నిర్మూలన

**గ్రామీణాభివృద్ధికి వేగవంతమైన ప్రణాళికలు :**

వ్యవసాయ మరియు సంబంధిత శాఖల ఉత్పత్తులలో పెంపుదల

అదనపు ఉద్యోగావకాశాల కల్పనలో భాగంగా నైపుణ్యతలను కల్పించడం, మెరుగుపర్చడం

బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికై వనరుల అభివృద్ధి

కనీస అవసరాల కల్పన

ఋణ సదుపాయం కల్పించడం

మార్కెట్ సదుపాయాలకై ప్రోత్సాహం

**గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో విభాగాలు :**

| | | |
|---|---|---|
| ఆర్థికాభివృద్ధి, వనరుల కార్యక్రమము | : | IRDP, TRYSEM, SFDA, ITDP |
| ప్రత్యేక ప్రాంత అభివృద్ధి కార్యక్రమము | : | DPAP, DDP, HAD |
| ఉద్యోగ కార్యక్రమాలు | : | NREP, DDP, HAD |
| సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమము | : | IRDP |

**ఏడవ పంచవర్ష ప్రణాళిక (1985 – 1990) :**

**ఎ) లక్ష్యాలు :**

ఉత్పత్తి, సామర్థ్యాలు మెరుగుపర్చడం

నిరుద్యోగం, పేదరిక నిర్మూలన

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

పేదరిక నిర్మూలన

**ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1991 – 1996) :**

**ఎ) లక్ష్యాలు :**

మానవాభివృద్ధి

**ప్రత్యేక లక్ష్యాలు**

ఉద్యోగ అవకాశాల కల్పన

జనాభా పెరుగుదలను అరికట్టుట

కనీస విద్యావ్యాప్తి

మౌలిక సదుపాయాల కల్పన

తాగునీటి వసతి, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాల పెంపుదల

వ్యవసాయాభివృద్ధి, మార్పులు

**తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997 – 2002) :**

**ఎ) లక్ష్యాలు :**

మానవాభివృద్ధి

**ప్రత్యేక లక్ష్యాలు**

ఎనిమిదవ ప్రణాళిక మాదిరిగానే

**బి) గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు :**

పేదరిక నిర్మూలన

## 14.5 సారాంశం :

పంచవర్ష ప్రణాళికల ప్రారంభం నుండే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలుస్తున్నది. ఆ సమయంలో దీనిలో కొన్ని కార్యక్రమాలు విజయవంతమైనను, మరికొన్ని ఆశించినంత విజయాన్ని పొందలేదు.

## 14.6 ముఖ్య పదకోశం :

**కమ్యునిటి డెవలప్మెంట్ :**

వ్యక్తిగత మరియు సామజిక శ్రేయస్సు పట్ల నిబద్ధతను కలిగి ఉండి పౌరులు తమ సొంత మరియు సమాజ అవసరాలను నిర్ణయించడానికి కలసి పనిచేయం.

**పేదరికం :**

కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు.

**ప్రణాళిక :**

అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అవసరమైన కార్యకలాపాలను గురించి ఆలోచించే ప్రక్రియ.

**భూ సంస్కరణలు :**

వ్యక్తిగత యజమాన్యం నుండి భూమిని బదిలి చేయడం.

**కనీస అవసరాలు :**

మనిషి జీవించడానికి అవసరమైన ఆహారం, నీరు, గాలి, మరియు గృహ వసతి వంటి వాటిని కనీస అవసరాలు అంటారు.

## 14.7 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. పంచవర్ష ప్రణాళికలో భాగంగా, రూపొందించబడిన గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను క్లుప్తంగా వివరించండి.

2. సమయానుకూలంగా మారుతున్న కొన్ని ప్రత్యేక గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల స్వభావం, సిద్ధాంతాల గూర్చి చర్చించండి.

## 14.8 ఉపయుక్త గ్రంథాలు :

1. కతార్ సింగ్, "రూరల్ డెవలప్మెంట్, ప్రిన్సిపుల్స్, పాలిసీస్, అండ్ మేనేజ్మెంట్", సేజ్, న్యూఢిల్లీ, 1999.

2. డి.కె.దేశాయ్, "మేనేజ్మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్", ఆక్స్ఫర్డ్, న్యూఢిల్లీ, 1980.

# పాఠం – 15
# గ్రామీణాభివృద్ధి పథకాలు

**ఉద్దేశాలు :**

- ➢ గ్రామీణాభివృద్ధి పథకాలును వివరించుట,
- ➢ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించుట.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

15.1 పరిచయం

15.2 బంజరు భూముల వ్యవసాయ అభివృద్ధి పథకం

15.3 సాంద్రవ్యవసాయ జిల్లా కార్యక్రమం (IADP)

15.4 సాంద్రవ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (1964-65) (IADP)

15.5 అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం 1964 (HYV)

15.6 ప్రత్యేక సమూహాలు, ప్రాంతాల గుర్తింపు కార్యక్రమం

15.7 సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (SFDA)

15.8 క్షామపీడిత ప్రాంతాల కార్యక్రమం (DPAP)

15.9 ఎడారి అభివృద్ధి కార్యక్రమము (DDP)

15.10 గ్రామీణ ఉపాధి మరియు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు

15.11 సారాంశం

15.12 ముఖ్య పదకోశం

15.13 స్వీయ మదింపు ప్రశ్నలు

15.14 ఉపయుక్త గ్రంథాలు

## 15.1 పరిచయం :

భారత స్వాంతంత్ర్యానంతరం సమాఖ్య రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. ఈ రాజ్యాంగం గ్రామీణ ప్రజల అభివృద్ధి కోసం కార్యక్రమాలు రూపొందించాలని స్పష్టంగా సూచించింది. ఫలితంగా 1950వ దశకంలో సమాజ వికాస అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో సముదాయ అభివృద్ధి కార్యక్రమం సూత్ర ప్రాయంగా చేర్చబడింది. ఫోర్డ్ ఫౌండేషన్ తో భారత ప్రభుత్వం ఒక ఒప్పందం కుదుర్చుకుని ఈ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఆ తర్వాత సంవత్సరంలోనే గ్రామీణ ప్రాంత ప్రజలుఅవసరాలు తీర్చేందుకు అవసరమైన వ్యవస్థలను రూపొందించేందుకు జాతీయ సేవా విస్తరణ పథకాన్ని ప్రవేశ పెట్టింది.

1950వ దశకంలో ఆహర ఉత్పత్తుల దిగుమతులపై ఆధారపడటం వల్ల పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులు పెంచేందుకు అవసరమైన వ్యవసాయక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు అవసరమైన కొన్ని పథకాలు రూపొందించబడ్డాయి. వీటిలో సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం, అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం, జాతీయ ప్రదర్శన కార్యక్రమం, రైతులకు శిక్షణ, బహుళ వ్యవసాయ పద్ధతులు మరియు వాణిజ్య పంటల పై అవగాహన, గింజల అభివృద్ధి కార్యక్రమం, పండ్ల తోటల పెంపకానికి ప్రత్యేక పథకం ఉన్నాయి.

## 5.2 బంజరు భూముల వ్యవసాయ అభివృద్ధి పథకం :

కరువు ప్రజల ప్రాంత కార్యక్రమం మరియు కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం మొదలైన వ్యవసాయరంగ అభివృద్ధి కార్యక్రమంతో పాటు పశువులు, జంతువులు అభివృద్ధి కార్యక్రమం, సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ, మధ్యతరహా రైతులు మరియు వ్యవసాయ కార్మికుల అభివృద్ధి ఏజెన్సీ, కొండప్రాంత అభివృద్ధి పథకం, గిరిజన అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర గిరిజన అభివృద్ధి కార్యక్రమం, శీఘ్ర గ్రామీణ ఉపాధిపథకం, పౌష్టిక ఆహార కార్యక్రమం. సమస్త గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం, కనీస అవసరాల కార్యక్రమం, సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం మొదలైన ప్రారంభించబడ్డాయి. భారతదేశంలో గ్రామీణ అభివృద్ధి పథకాలలో ప్రభావితం చేసిన కొన్ని పథకాలను గూర్చి ఈ దిగువ క్లుప్తంగా చర్చించబడింది.

## 15.3 సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (IADP) :

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమము ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన అతి పెద్ద కార్యక్రమము. మూడవ పంచవర్ష ప్రణాళిక మధ్య కాలంలో వ్యవసాయాభివృద్ధి సంతృప్తికరముగా జరగడం లేదనే షయాన్ని గుర్తించడం జరిగింది. ఫోర్డు పౌండేషన్ సిఫార్సుల ప్రకారం దేశంలో 1960లో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఈ పథకాన్ని దేశంలో వ్యవసాయ ఉత్పత్తి జాతీయ సగటుకంటే తక్కువగా ఉన్న, వనరులు సంవృద్ధిగా కలిగిన, నీటి సరఫరా కలిగిన 15 ఎంపిక చేసిన జిల్లాలలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకంలో నూతన పద్ధతులు, ఉత్పత్తికి కావలసిన ఉత్పాదకాలను అందించడం, రైతులకు శిక్షణను అందించడం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ మొదలైన విషయాలను చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమము రెండు అంశాలకు సంబంధించినది – ఒకటి వ్యవసాయ ఉత్పత్తిని సత్వరం పెంపొందించుట, రెండు ఇతర ప్రాంతాలలో జయవంతమైన నూతన అన్వేషణలు, పద్ధతులను సూచించుట. ఈ కార్యక్రమాన్ని సమాజాభివృద్ధి బ్లాకులద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను మెరుగు పరచబడిన విత్తనాలు, సక్రమమైన నేల లేదా నీటి యాజమాన్యం, ఎరువులు, పురుగు మందుల వాడకం మొదలగు వాటిపై ఆధారపడి ఉపయోగకరమైన, ఆచరణ యోగ్యమైన కార్యక్రమంగా

భావించడం జరిగింది. ఈ కారణం వలన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని 'సాంద్రవ్యవసాయ ప్రాంతాల కార్యక్రమము' పేరిట ఇతర జిల్లాలకు వ్యాపింపచేసింది.

## 15.4 సాంద్రవ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (1964 - 65) (IADP) :

సాంద్రవ్యవసాయ జిల్లా కార్యక్రమములో కొన్ని మార్పులను ప్రవేశ పెట్టి 'సాంద్రవ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం' గా రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లాను ప్రాతిపదికగా కాకుండా మొత్తం ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధిని అధికం చేయుటకు ఒకే పంటను పండించుటకు దృష్టిని చూపింది. పెద్ద మొత్తంతో వ్యవసాయ ప్రాంతాన్ని ఈ కార్యక్రమ పరిధిలోకి తీసుకొని రావడం జరిగింది. ఫోర్టు ఫౌండేషన్ కమిటీ నిపుణులు ఈ కార్యక్రమాన్ని మొత్తం వ్యవసాయాభివృద్ధికి మార్గం అన్వేషించబడి, వేగిరపరచే కార్యక్రమంగా అభివర్ణించారు. ఇది వ్యవసాయాభివృద్ధికి మూడంచెల వ్యవస్థగా కమిటీ అభిప్రాయపడింది. ఈ మూడంచెలలో సాంద్రత వ్యవసాయా జిల్లా కార్యక్రమంపై అంచలాగా, సాంద్రత వ్యవసాయ జిల్లా కార్యక్రమం మధ్యన అంచె, సాధారణ అభివృద్ధి కార్యక్రమాలు క్రింది అంచగా భావించడం జరిగింది. ఈ కార్యక్రమం 'అధిక ఉత్పత్తి వంగడాల' కార్యక్రమంను ప్రారంభించుటకు మార్గాన్ని సులభతరం చేసింది.

## 15.5 అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం 1964 (HYV) :

అధిక ఉత్పత్తి నిచ్చే వంగడాల కార్యక్రమం ప్రారంభంతో 1964 – 65లో ఆహార ఉత్పత్తిలో మంచి ప్రగతిని సాధించడం జరిగింది. ఈ కార్యక్రమం వల్ల వ్యవసాయ ఉత్పత్తి అధికంగా పెరుగుటకు దోహదం చేసింది. అభివృద్ధి పరచబడిన విత్తనాలను, ఎరువులు, పురుగుమందులు, సరిపడు నీటి సరఫరా సంకరజాతి వంగడాలు, వ్యవసాయ పనుల యాంత్రికీకరణ ఇతర పనిముట్లు మొదలైన వాటిని ఉపయోగించడం వలన ఉత్పత్తి అధికమైంది. ఈ కార్యక్రమం సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులలో ఆధునికీకరణ ప్రవేశ పెట్టడం సహజ వనరులు కలిగి, మంచి అనుకూల పరిస్థితులు కలిగిన ప్రాంతాలపై ఈ కార్యక్రమం కేంద్రీకరించబడింది.

## 15.6 ప్రత్యేక సమూహాలు, ప్రాంతాల గుర్తింపు కార్యక్రమం :

